


www.navabhoomi.in | epaper.navabhoomi.in

RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 14 శుక్రవారం | మార్చి 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 178

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

# సభ నుంచి జగదీష్ సస్పెన్షన్

- స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు
- జగదీష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ సభ్యుల డిమాండ్
- స్పీకర్‌ను అవమానించిన జగదీష్‌పై వేటు వేయాలని సభ్యుల డిమాండ్
- జగదీష్‌ను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు సభలో తీర్మాణం
- సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీష్‌ను సస్పెండ్ చేస్తూ స్పీకర్ ప్రకటన

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ అసెంబ్లీలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. బుధవారం గవర్నర్ ప్రసం గానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వ్యాఖ్యలతో ఒక్క సారిగా సభలో దుమారం చెలరేగింది. స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఆయన పైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేసారు. సభ వాయిదా వేయటంతో మంత్రులు సీఎం రేవంత్‌తో చర్చించారు. తిరిగి సభ ప్రారంభమైన తరువాత స్పీకర్‌ను అవమానిం చేలా మాట్లాడిన జగదీష్ రెడ్డి పైన వేటు వేయాలని సభ్యులు కోరారు. దీంతో, ఈ సమావేశాల వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం ప్రకటించారు. జగదీష్ రెడ్డి కామెంట్స్‌తో.. తెలంగాణ అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు గందరగోళానికి దారి తీసాయి. ఆయన వాఖ్యల పైన కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసారు. దీనికి కౌంటర్‌గా బీఆర్ఎస్ సభ్యులు వాదన చేసారు. దీంతో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను వాయిదా వేశారు.

# ఒప్పందాలపై వెనక్కి వెళ్లం

- అసెంబ్లీ వేదికగా ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం..!!
- జగన్ హయంలో సెకీతో చేసుకున్న ఒప్పందాలపై సీఎం క్లారిటీ
- ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిన్న సీఎం
- సెకీతో ఒప్పందంపై పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు కీలక అంశాలను వెల్లడించారు. జగన్ హయాంలో సెకీతో చేసుకున్న ఒప్పందాల పైన పెద్ద ఎత్తున వివాదం నడిచింది. ఏపీ ప్రభుత్వం ఈ ఒప్పందాలను రద్దు చేసుకోవాలనే డిమాండ్లు తెర మీదకు వచ్చాయి. దీంతో, ఒప్పందాలపైన అధ్యయనం తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు భావించారు. కాగా, అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. సెకీతో ఒప్పందం విషయంలో వెనక్కు వెళ్లలేమని తేల్చి చెప్పారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ సంస్కరణల గురించి వివరించారు. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్ లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామని గుర్తు చేసారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పుకొచ్చారు. తమ హయాంలోనే ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామ న్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. రూ 9 వేల కోట్లు నష్టం విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని గత ప్రభుత్వం లోటు పరిస్థితికి తీసుకెళ్లిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. ఏపీలో

# 15 నుండి ఒంటిపూట బడులు

- వచ్చే విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ఖరారు
- పాఠశాల నిర్వహణ సమయాలను ఖరారు
- తెలంగాణలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో
- ఒంటిపూట బడులు నడపాలని విద్యాశాఖ నిర్ణయం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణలో పాఠశాలలకు ఒంటి పూట బడులు ప్రకటించారు. ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తం గా అన్ని పాఠశాలలకు ఒంటి పూట బడులు అమలు కానున్నాయి. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగు తోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత లు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే విద్యా శాఖ అధికారులు వచ్చే విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ఖరారు చేసారు. ఈ మేరకు పాఠశాల నిర్వహణ సమయాలను ఖరారు చేసారు. దీంతో, వేసవి

# పాత రేషన్ కార్డు హెూల్డర్లకూ స్మార్ట్ కార్డులు

- ఎన్నికలకోడ్ లేని చోట కార్డుల పంపిణీ ప్రక్రియ షురూ
- స్మార్ట్ కార్డుల రూపంలో కొత్త కార్డుల పంపిణీ
- ప్రతీ కార్డుకు ఓ క్యూఆర్ కోడ్ ఇవ్వాలని నిర్ణయం

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డులపై కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఈ మేరకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేసింది. కొత్తగా జారీ చేసే కార్డులు స్మార్ట్ కార్డుల రూపంలో ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దమైంది. ప్రతీ కార్డుకు ఓ క్యూఆర్ కోడ్ ఇవ్వాలని నిర్ణయించింది. డిజైన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇదే సమయంలో ప్రస్తుతం అమల్లో ఉన్న రేషన్ కార్డుల కొనసాగింపు.. మార్పుల పైన పౌర సరఫరాల శాఖ తాజాగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. కొత్త కార్డుల జారీ తెలంగాణలో కొత్త కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పైన కసరత్తు కొనసాగుతోంది. కొత్తగా రేషన్ కార్డులను స్మార్ట్ కార్డుల రూపంలో ఇచ్చేందుకు

# 5 ఎమ్మెల్సీలు ఏకగ్రీవం



2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్య ఎన్నికయ్యారు. అయితే, ఈ ఐదుగురు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. కాగా, నామినేషన్ల గడువు గురువారం

# అమెరికాలో విశ్వరత్న అంబేద్కర్‌కు అరుదైన గౌరవం

- కోలారాడోలో వారంపాటు విద్యా సామాజిక వారోత్సవాలు
- 7 నుండి ఏప్రిల్ 14 వరకు విద్యా, సామాజిక వారోత్సవాలు
- కొలరాడో స్టేట్ ఆఫ్ అమెరికా గవర్నర్ ఆదేశం



2

అస శ్రీరాములు/ కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం 2025 ఏప్రిల్ 7 నుండి ఏప్రిల్ 14 వరకు విద్యా మరియు సామాజిక వారోత్సవాలను జరుపుకోవాలని కొలరాడో స్టేట్ ఆఫ్ అమెరికా గవర్నర్ ఆదేశించారు.. యావత్ భారతదేశానికి గర్వకారణం..! తాను జన్మించిన సొంత భారత దేశంలో కుల వివక్షతో కొట్టుమిట్టాడుతూ విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంకా కులం కోణంతో చూడడం దౌర్భాగ్యం. ప్రపంచ దేశాలు ఎక్కడలేని విధంగా తమకు తాముగా అంబేద్కర్ పేరు మీద రకరకాల కార్యక్రమాలు చేపట్టి ఆడ ఆలోచన విధానాలు , సామాజిక ఆర్థిక నేపథ్యాన్ని ముందుకు తీసుకెళుతున్నాయి . మొదటిగా అమెరికా అధ్యక్షుడుగా ఉన్న మాజీ అధ్యక్షులు భారత్ ఒబామా కొలంబియా యూనివర్సిటీలో సింబల్ ఆఫ్ నాలెడ్జ్ పేరు మీద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు . మరోవైపు ఐక్యరాజ్యసమితి విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125వ జయం తిని పురస్కరించుకుని ఏప్రిల్ 14 న నాలెడ్జ్ డేగా ప్రకటించిన

# అర్హత ఉన్నవారికే పదవులు

- గాంధీ కుటుంబంతో సన్నిహితంగా ఉన్నామని ఫోటోలు పెట్టుకొని రావొద్దు
- అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు పొందని వారికి హామీ ఇచ్చాం..వారికే ప్రాధాన్యత
- అర్హులైన వారందరికీ పదవులిస్తాం..కష్టపడి పనిచేసిన వారికే అందలం
- తెలంగాణ అంశాలు పట్టించుకోని కిషన్ రెడ్డి రాష్ట్రానికి చేసిన మేలేమీ లేదు..
- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విలేకరులతో చిట్‌చాట్

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు తరువాత ఇతర పదవులు.. మంత్రివర్గ విస్తరణ పైన ప్రస్తుతం పార్టీలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇదే సమయంలో సీఎం రేవంత్ ఢిల్లీలో పార్టీ నాయకత్వంతో సమావేశం కానున్నారు. అసెంబ్లీ సమావేశాల వేళ రేవంత్ ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారుతోంది. ఈ సమయంలో రేవంత్ పార్టీ హైకమాండ్‌తో తనకు ఉన్న అనుబంధం.. పార్టీలో భవిష్యత్ పదవుల ఖరారుపైన స్పష్టత ఇచ్చారు. వారికి పదవులు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యా యం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పు డు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టం చేసారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకే సారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని గుర్తు చేసారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ కుటుంబంతో తనకు అనుబంధం అంతకు మించి ఉందని..ఫోటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదని రేవంత్ తేల్చి చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో తమ వైఖరి పైన రేవంత్ మరో సారి క్లారిటీ ఇచ్చారు. కిషన్ రెడ్డిపై విమర్శలు కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్

# రూపాయి సింబల్‌కు తమిళనాడు చెక్

- తమిళనాట తెరపైకి మరో వివాదం
- రూపాయి సింబల్ విషయంలో మరో షాకింగ్ నిర్ణయం
- రూపాయి సింబల్‌ను తొలగించిన సర్కార్
- ఆ స్థానంలో "రూ" అనే అర్థం వచ్చేలా తమిళ అక్షరం



2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

జాతీయ విద్యా విధానంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే.
దక్షిణాది రాష్ట్రాలపై హిందీ భాషను బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు ఇటీవల పార్లమెంటును తాకిన సంగతి తెలిసిందే. జాతీయ విద్యా విధానాన్ని (ఎన్.ఈ.పీ) అమలు చేయడానికి తమిళనాడు ప్రభుత్వం నిరాకరిస్తోందనే విషయం పార్లమెం టును కుదిపేసింది. ఈ సమయంలో రూపాయి సింబల్ విషయంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. అవును... జాతీయ విద్యా విధానంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఈ వివాదం మరో మలుపు తిరిగింది. ఇందులో భాగంగా... తాజాగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో రూపాయి సింబల్ ను తొలగించారు. ఆ స్థానంలో "రూ" అనే అర్థం వచ్చేలా తమిళ అక్షరాన్ని చేర్చారు. దీంతో... ఈ నిర్ణయాన్ని తమిళ సంఘాలు స్వాగతించాయి. స్టాలిన్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని.. మాతృభాషను కాపాడుకునేందుకు తీసుకొన్న చర్యగా అభివర్ణించాయి. అయితే... జాతీయ చిహ్నాన్ని తక్కువ చేసి చూపించారంటూ మరికొంతమంది మాత్రం తాజా నిర్ణయంపై మండిపడుతున్నారు. ప్రధానంగా... తమిళనాడులో హిందీ భాషను సబ్జెక్ట్ గా

# స్పీకర్‌పై అవిశ్వాసం?

- బీఆర్ఎస్ కొత్త వ్యూహం..!?
- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే
- సభ నుంచి సస్పెండ్ చేసిన స్పీకర్
- తాము స్పీకర్‌ను అనుమానించలేదన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- ప్రజాస్వామ్య బద్ధంగా పని చేయకపోతే అవిశ్వాస తీర్మానం పెడతామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

2




న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వేడెక్కాయి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానం పై చర్చ లో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో సభలో గందరగోళం మొదలైంది. స్పీకర్ ను అవమానించేలా జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు చేసారని..కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేసారు. జగదీష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని పట్టు బట్టారు. దీనికి బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. తాము స్పీకర్ ను అవమానించలేదని స్పష్టం చేసింది. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయక పోతే అవిశ్వాసం పెడతామని చెప్పుకొచ్చింది. సభలో గందరగోళం తెలంగాణ అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు గందరగోళానికి దారి తీసాయి. ఆయన వాఖ్యల పైన కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం

# వైసీపీలోకి కాంగ్రెస్ మాజీ ఎంపీ?

- మాజీ ఎంపీ హర్షకుమార్ వైసీపీలో చేరేందుకు సిద్ధం
- రెండుసార్లు ఎంపీగా ఉన్న హర్షకుమార్ వీహెచ్‌కు సన్నిహితులు
- రాష్ట్ర విభజన తర్వాత టీడీపీలోకి..అక్కడా పార్టీకి దూరం
- ఇటీవల కాంగ్రెస్ సీనియర్లు వైసీపీలో చేరడంతో హర్షకుమార్ కూడా ఆ పార్టీలో చేరాలని నిర్ణయం

2




అమలాపురం-నవభూమిబ్యూరో

హర్షకుమార్ కూడా వైసీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఆయన వైసీపీని వెనకేసు కుని రావడం అందుకోసమే అంటున్నారు. వైసీపీలోకి ఒక మాజీ కాంగ్రెస్ ఎంపీ రావాలనుకుంటున్నారా. ఆయనకు ఫ్యాన్ పార్టీ మీద మమకారం పెరిగిందా అంటే ఏమో అన్న మాట అయితే వినిపిస్తోంది. ఇంతకీ ఆయన ఎవరో కాదు 2004, 2009లో వరుసగా అమలాపురం నుంచి రెండు సార్లు కాంగ్రెస్ నుంచి గెలిచిన జీవీ హర్షకుమార్. ఆయన కాంగ్రెస్‌లో ఫైర్ బ్రాండ్ ఎంపీగా ఉంటూ వచ్చారు. ఒక విధంగా చెప్పాలీ అంటే వైఎస్సార్ వ్యతిరేక శిబిరంలో ఉండేవారు అంటారు. ఆయనకు తెలంగాణా కాంగ్రెస్ సీనియర్ వీ హనుమంత రావుతో మంచి రిలేషన్స్ ఉన్నాయి. అలా వైఎస్ యాంటీ బ్యాచ్ గానే గుర్తింపు పొందారు. ఉమ్మడి ఏపీ రెండుగా చీలిన తరువాత ఏపీలో కాంగ్రెస్ పార్టీ చతికిలపడిన నేపథ్యంలో కూడా హర్షకుమార్ కూడా రాజకీయ నిర్ణయం తీసుకున్నారు. ఆయన టీడీపీలోకి వెళ్ళారు తప్ప వైసీపీ వైపు చూడలేదు. ఆ తర్వాత ఆయన టీడీపీ నుంచి బయటకు వచ్చినా కూడా వైసీపీ ఊసు తలవలేదు. అటువంటిది ఇపుడు హర్షకుమార్ వైసీపీ వైపు వస్తారని ఒక్కటే ప్రచారం మోతగా సాగుతోంది. హర్షకుమార్ కూడా దీనికి తగినట్లుగా వైసీపీ అనుకూల వాదం వినిపిస్తున్నారు. ఆయన ఇటీవల సోషల్ మీడియా వేదికగా విడుదల చేస్తున వీడియో బైట్స్‌లో వైసీపీని వెనకేసుకుని వస్తున్నట్లే కనిపిస్తోంది. కూటమి నేతలు ఎంతసేపూ వైసీపీని విమర్శించడమేంటని ఆయన కస్సుమంటున్నారు. మీకంటే వారు బాగానే సంక్షేమ పథకాలు ఇచ్చారు కదా సాకులు చెప్పలేదు కదా అని మాట్లాడుతు న్నారు. పాలన చేయండని ఎంతసేపూ గత ప్రభుత్వం అని విరుచుకుపడకండి అని ఆయన హితవు పలికారు. ఇక ఇటీవలే పీసీసీ మాజీ చీఫ్ సాకే శైలజానాథ్ వైసీపీలో చేరాక మాజీ కాంగ్రెస్ నేతలు చాలా మంది వైసీపీ వైపు వస్తారని ప్రచారం సాగింది. అందులో భాగంగా ఎక్కువగా హర్షకుమార్ పేరు వినిపిస్తోంది. అయితే హర్షకుమార్ కూడా వైసీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రచారం

# యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను త్వరలోనే అరెస్టు చేస్తాం: సూర్యాపేట డీఎస్పీ



హైదరాబాద్-నవభూమి: బెట్టింగ్ యాప్స్ వలన ప్రస్తుతం ఉన్న యువత డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా అప్పుల పాలయ్యి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అయితే ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసేవారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగానే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న బయ్యా సన్నీ యాదవ్ అనే యూట్యూబర్‌పై కేసు నమోదు చేయమని సజ్జనార్ ఆదేశించగా.. అతడిపై సూర్యాపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. సన్నీ యాదవ్‌ను త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.సన్నీ యాదవ్ అలియాస్ సందీప్ అనే యూట్యూబర్‌పై బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నందుకు కేసు నమోదు చేశాం. ఇతడు సూర్యాపేట జిల్లా నుతనకల్లు మండలంకి చెందిన వ్యక్తి. ఇతడు తన సోషల్ మీడియా వేదికగా ద్వారా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నాడు. దీని వలన యువత తప్పుదారి పట్టే అవకాశం ఉంది. అందువలన అతడిపై నుతనకల్లు స్టేషన్‌లో కేసు నమోదు చేశాం. ప్రస్తుతం పరారీలో ఉన్న ఇతడిని త్వరలోనే పట్టుకుంటాం అంటూ డీఎస్పీ వెల్లడించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న యూట్యూబర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఇటీవల వైజాగ్‌కు చెందిన లోకల్ బాయ్ నాని అనే యూట్యూబర్‌ని కూడా పోలీసులు బెట్టింగ్ కేసులో అరెస్ట్ చేశారు.



## తెలంగాణ ప్రజలకు అలర్ట్.. ఈ జిల్లాల్లో మాడు పగిలే ఎండలు



హైదరాబాద్-నవభూమి: తెలంగాణలో గత కొన్ని రోజులుగా విచిత్ర వాతావరణం నెలకొని ఉంటుంది. పగలు ఎండలు దంచి కొడుతుండగా.. రాత్రి, ఉదయం వేళల్లో మాత్రం టెంపరేచర్లు తగ్గుతున్నాయి. చల్లని గాలులు, ఉదయాన్నే మంచుదుప్పట్లు విభిన్న వాతావరణం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంది. పగలు మాత్రం ఎండలు దంచికొడుతున్నాయి. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జనవరి చివరి వారం నుంచి తెలంగాణ వ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా వచ్చే ఐదు రోజులు ఎండలు దంచికొడతాయని హెచ్చరిస్తున్నారు. మార్చి 13 నుంచి 18 వరకు అధిక వేడితో కూడిన వడ గాలులు వీస్తాయని అంటున్నారు. కొన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. పెద్దపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్, ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, ములుగు, ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, నారాయణపేట, మంచిర్యాల, వనపర్తి, గద్వాల్ జిల్లాలో 41 నుంచి 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.ఎండల తీవ్రత పెరుగుతన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకపోవటమే మంచిదని చెబుతున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల మధ్య నిప్పుల కొలిమిలా ఉంటుందని.. ఆ సమయంలో అత్యవసరం అయితే తప్ప ఇంటికే పరిమితం కావాలని అంటున్నారు. ఇక ఉపాధి, వివిధ పనుల నిమిత్తం ఎండలో తిరిగేవారు.. వేడిని తట్టుకునేందుకు ఉపశమన చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు. తరుచుగా నీటిని తాగాలని.. కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలను తీసుకోవడం మంచిదని అంటున్నారు. తెలుపు కాటన్ దుస్తులు ధరించాలని ఎండలో వెళితే గొడుగు లేదా చేతి రుమాల్ తలపై కట్టుకోవాలని సూచిస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు బైక్‌లపై కాకుండా.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును ఉపయోగించుకుంటే మంచిదని చెబుతున్నారు.

## బర్డ్ ఫ్లూ దెబ్బకు కొండెక్కిన మటన్, చేపల రేట్లు.. పరిస్థితి ఎలా ఉందంటే..



హైదరాబాద్-నవభూమి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ వణికిస్తోంది. కోళ్ల ఫారాల్లో వేల కోళ్లు మృతిచెందుతుండడంతో వ్యాపారాలు గగ్గోలు పెడుతున్నారు. రోగాలు వస్తాయన్న భయంతో ప్రజలెవ్వరూ చికెన్ షాపుల వైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో చికెన్ రేట్లు అమాంతం పడిపోయాయి. అయితే వ్యాపారులు మాత్రం బర్డ్ ఫ్లూపై అపోహలు పోగొట్టేందుకు వివిధ ప్రాంతాల్లో చికెన్ పకోడి, బిర్యానీ వంటి వంటకాలు చేస్తూ ప్రజలకు ఉచితంగా పంచి పెడుతున్నారు. అయినా చికెన్ వద్దు.. మటన్, చేపలే ముద్దంటూ వినియోగదారులు వాటిని కొనుగోలు చేస్తున్నారు.అయితే అందరూ మటన్, చేపలు కొనుగోలు చేసేందుకు ఎగబడడంతో ఒక్కసారిగా రేట్లు అమాంతం పెరిగిపోయాయి. నెల రోజుల వ్యవధిలోనే వీటికి డిమాండ్ 40 నుంచి 50 శాతం మేర పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. డిమాండ్, సప్లై సూత్రం ప్రకారం.. డిమాండ్ పెరగడంతో సప్లై తగ్గి రేట్లు పెరిగినట్లు భావిస్తున్నారు. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లోనూ చికెన్?కు డిమాండ్ తగ్గి మటన్, చేపలకు ఒక్కసారిగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే ధరలు 30 శాతం మేర పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు మార్కెట్లకు చేపల సరఫరాలో సంక్షోభం కారణంగా ధరలు పెరుగుతున్నాయని అంటున్నారు. మ్నెన్నటి వరకూ ఒక్క మటన్ ధరే పెరగడంతో ఎక్కువ మంది చేపలవైపు మ్నొగ్గు చూపారు. తాజాగా వీటి ధరలకూ రెక్కలు రావడంతో కొనుగోలు దారుల్లో ఆందోళన మ్నొదలైంది.

చేపలు.. గత, ప్రస్తుత రేట్లు (కిలోకు)..

రొయ్యలు - రూ.380, రూ.450
బంగుడు- రూ.200, రూ.250
ఏంజెల్- రూ. 650,రూ.850
సీజన్- రూ. 200, రూ.300
పీతలు- రూ.180, రూ.300
శంకర చేప- రూ.250, రూ.320
రాక్ చేప- రూ.350, రూ.400

ధరల పెరుగుదలకు కారణాలు ఏంటి?

ఈ ఏడాది తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగా చేపల ఉత్పత్తి తగ్గి సరఫరాలో కొరత ఏర్పడిందని వ్యాపారులు చెబుతున్నారు.

ప్రజలంతా ఒక్కసారిగా చేపలను ఎక్కువ మ్నొత్తంలో కొనుగోలు చేస్తున్నందున డిమాండ్ పెరిగి సప్లై తగ్గిందని అంటున్నారు.

రవాణా, నిల్వ, ఇంధన ఖర్చుల పెరుగుదల కారణంగానూ చేపల ధరలకు రెక్కలొచ్చినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

ఈ ధరల పెరుగుదలతో తాత్కాలికంగా మటన్, చేపల వ్యాపారులు లబ్ధి పొందినా దీర్ఘకాలం ఇలాగే కొనసాగితే సదరు వ్యాపారులు నష్టపోయే ప్రమాదం ఉందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఒకవేళ కృత్రిమ కొరత సృష్టించి రేట్లు పెంచితే ప్రజలు తమ ఆహారపు అలవాట్లు మార్చుకునే అవకాశం ఉందని అంటున్నారు. భారీగా వెచ్చించి మాంసాన్ని కొనుగోలు చేయటం ఇష్టం లేక వారంతా శాఖాహారం వైపు మళ్లొచ్చని చెబుతున్నారు. అలా జరిగితే వ్యాపారులకు భారీ నష్టం వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు. మరోవైపు ప్రభుత్వాలు జోక్యం చేసుకుని మటన్, చేపల రేట్లు తగ్గించాలని పలువురు కోరుతున్నారు.

## ఒంటిపూట బడులు ఎప్పటినుంచంటే..

హైదరాబాద్-నవభూమి:స్కూల్ విద్యార్థులు ఎగిరి గంతేసే వార్త చెప్పింది తెలంగాణ సర్కార్. ఎండలు దంచుతున్న వేళ.. కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 15వ తేదీ నుంచి ఒక్కపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు గురువారం నాడు పాఠశాల విద్యాశాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని.. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లను సర్కార్ ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు స్కూళ్లను నిర్వహించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పదో తరగతి పరీక్షలు జరిగే స్కూళ్లలో మధ్యాహ్నం 1:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఇక ఏప్రిల్ 24వ తేదీ నుంచి వేసవి సెలవులు ఇవ్వనున్నారు.

# 15 నుంచి ప్రభుత్వ స్కూళ్లలో ఏఐకోర్సు



నాగర్‌కర్నూల్ -నవభూమి: నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు అర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ కోర్సును బోధించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ 10 మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి కోర్సు బోధనను ప్రారంభిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పఠనా సామర్థ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.ఈ ప్రయోగాత్మక నిర్ణయం ద్వారా విద్యార్థుల బుద్ధి వికాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే అవకాశాలు లభిస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లాలోని 10 మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ ద్వారా 13 స్కూళ్లలో కోర్సును ప్రారంభించనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఇప్పటికే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీచేశారు.ఈ ఏఐ విద్యా ప్రణాళికను ప్రయోగాత్మకంగా మొదట నాగర్ కర్నూల్ జిల్లాలోని 10 మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్నారు. బిజినపల్లి మండలంలోని వట్టెం ప్రాథమిక పాఠశాల, చారగొండ మండలంలోని జూపల్లి ప్రాథమిక పాఠశాల, కోడేరు మండలంలోని కొండ్రావుపల్లి ప్రాథమిక పాఠశాల, కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు ప్రాథమిక పాఠశాల, ఎన్మనబెట్ల ప్రాథమిక పాఠశాల, పెద్దకొత్తపల్లి మండలంలోని గండ్రావుపల్లి ప్రాథమిక పాఠశాల, చంద్రకల్ ప్రాథమిక పాఠశాల, పెంట్లవెల్లి మండలంలోని కొండూరు ప్రాథమిక పాఠశాల, తాడూరు మండలంలోని ఐతోల్ ప్రాథమిక పాఠశాల, తెలకపల్లి మండలంలోని ఆలేరు ప్రాథమిక పాఠశాల, తిమ్మాజిపేట మండలంలోని మారేపల్లి ప్రాథమిక పాఠశాల, చేగుంట ప్రాథమిక పాఠశాల, వంగూరు మండలంలోని వంగూర్ ప్రాథమిక పాఠశాలను అధికారులు ఎంపిక చేశారు.ఈ 13 ప్రాథమిక పాఠశాలల్లో 1183 మంది విద్యార్థులు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యనందించేకు ఎంపిక చేసి ఒక్కో పాఠశాలలో 5 నుంచి 10 కంప్యూటర్లను సిద్ధం చేశారు. మొత్తం 13 పాఠశాలల్లో 75 కంప్యూటర్లను, హెడ్ ఫోన్స్, ఇంటర్నెట్ సదుపాయంతోపాటు ఇతర అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఏర్పాట్లు చేశారు. ఆయా స్కూళ్లలో ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎడ్యుటెక్ ఆధారిత శిక్షణ అందించనున్నారు.

AI ఆధారిత లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు టీచర్లు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఇది విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస శైలిని మెరుగుపరచడంలో సహాయపడనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుంది. ఏఐ టెక్నాలజీ సహాయంతో వారి నేర్చుకునే విధానాన్ని విశ్లేషించి, వారికి తగిన మార్గదర్శకత ఇవ్వనున్నారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులతో పోటీచేసే స్థాయికి చేరుకుంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే జిల్లావ్యాప్తంగా మరిన్ని స్కూళ్లలో దీన్ని విస్తరించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

**విద్యార్థుల స్థాయిని బట్టి బోధన**

ప్రత్యేక సాఫ్టువేర్‌తో చిన్నారులను ఆకట్టుకునేలా ఏఐ ద్వారా బోధన అందించి, ఎంపిక చేసిన 3, 4, 5 తరగతుల వారిని అయిదుగురికి ఒక బ్యాచ్ గా ఏర్పాటు చేసి, ఒక్కో బ్యాచ్‌కు తెలుగు వాచకం, గణిత అభ్యాసాలపై 20 నిమిషాల వ్యవధిలో ఏఐ పాఠాలను బోధించనున్నామని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ చెప్పారు. విద్యార్థి అర్థం చేసుకుంటున్నాడా లేదా అని ఏఐ గుర్తించి అర్థం కాకపోతే సరళమైన మార్గంలో.. అర్థం అయ్యిందంటే మరికొంత మెరుగైన పద్ధతిలో బోధన అందిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాల ప్రమాణాలను మదింపు చేయడంతో పాటు, మునుపటితో పోలిస్తే పురోగతి ఎలా ఉందో పరిశీలించి వారి నివేదికను రూపొందిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యమని అన్నారు.3వ, 4వ, 5వ తరగతుల్లో ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో ఆశించిన స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు ఉండటంలేదని, చతుర్విధ ప్రక్రియల్లో వెనుకబాటుకు గురవుతున్నారని చెప్పారు. ఇప్పటికే పలు రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నా ఫలితాలు మెరుగుపడటం లేదన్నారు. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధ సాయంతో 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన సామర్థ్యాల కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 13 పాఠశాలలను ఎంపిక చేయగా, ఆయా తరగతుల్లో వెనుకబడిన సీ గ్రేడ్ విద్యార్థులను గుర్తించి, ఆ విద్యార్థులకు ఈకే-స్టెప్ అనే కంపెనీ సహకారంతో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా ఏఐ బోధన అందిస్తామన్నారు. ఇందుకోసం ఆ పాఠశాలల్లో లేదా పక్కన ఉన్న ఉన్నత పాఠశాలల్లోని కంప్యూటర్లను ఉపయోగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందిస్తున్నామని చెప్పారు.

# స్పీకర్‌పై అవిశ్వాసం?

**(1వపేజీ తరువాయి)** చేసారు. దీనికి కౌంటర్ గా బీఆర్ఎస్ సభ్యులు వాదన చేసారు. దీంతో శాసనసభ స్పీకర్‌గడ్డం ప్రసాద్‌కుమార్‌సభను వాయిదా వేశారు. జగదీశ్ రెడ్డి తన ప్రసంగంలో..' ఈ సభ అందరిది, అందరికీ సమాన హక్కులు ఉంటాయని జగదీశ్?రెడ్డి అన్నారు. మా అందరి తరఫున పెద్దమనిషిగా స్పీకర్?గా మీరు కూర్చొన్నారు. అంతేగానీ ఈ సభ మీ సొంతం కాదని..' వ్యాఖ్యానించారు చేశారు. దీంతో స్పీకర్ స్పందించారు. సభా సంప్రదా యాలకు విరుద్ధంగా మాట్లాడారని పేర్కొన్నారు. జగదీశ్ రెడ్డి పై ఆగ్రహం ఈ సమయంలో మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకున్నారు. జగదీశ్ రెడ్డి తన వ్యాఖ్యలను విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేసారు. అహంకారంతో మాట్లాడుతున్నారని.. క్షమాపణ చెప్పాలని సూచించారు. స్పీకర్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు సరి కాదని.. ఆయనతో పాటుగా బీఆర్ఎస్ సైతం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. దీనికి సమాధానం ఇచ్చేందుకు ప్రయత్నించిన జగదీశ్ రెడ్డి తాను స్పీకర్ అధికారం గురించి మాట్లాడాలని అనుకున్నట్లు చెప్పుకొచ్చారు. కాంగ్రెస్?ఎమ్మెల్యే అద్దూరి లక్ష్మణ్ ఫైర్‌అయ్యారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్?ను అవమానించారని ఆగ్రహించారు. జగదీశ్‌రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందేనని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు స్పీకర్‌ను గౌరవించాల్సిన బాధ్యత లేదానని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అవిశ్వాస ఆలోచన సభలో గందరగోళంతో స్పీకర్ సమావేశం వాయిదా వేసారు. ఆ తరువాత సభలో జరిగిన పరిణామాలను మంత్రి శ్రీధర్ బాబు ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ కు వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సైతం స్పందించారు. స్పీకర్ ను తాము అవమానించేలా మాట్లాడలేదని చెప్పుకొచ్చే ప్రయత్నం చేసారు. పార్టీ సీనియర్ నేత హరీష్ తమ సభ్యులు స్పీకర్‌ను ఏ విధంగానూ అవమానించేలా మాట్లాడలేదని చెప్పారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయక పోతే అవిశ్వాసం పెడతామని వెల్లడించారు.

# సభ నుంచి జగదీష్ సస్పెన్షన్

**(1వపేజీ తరువాయి)**జగదీశ్ రెడ్డి తన ప్రసంగంలో..' ఈ సభ అందరిది, అందరికీ సమాన హక్కులు ఉంటాయని జగదీశ్‌రెడ్డి అన్నారు. మా అందరి తరఫున పెద్దమనిషిగా స్పీకర్‌గా మీరు కూర్చొన్నారు. అంతేగానీ ఈ సభ మీ సొంతం కాదని..' వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు స్పీకర్‌ను అవమానించటమేనంటూ కాంగ్రెస్ సభ్యులు మండిపడ్డారు. స్పీకర్‌పై వ్యాఖ్యలతో ఈ వివాదం పై మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకున్నారు.

జగదీశ్ రెడ్డి తన వ్యాఖ్యలను విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేసారు. అహంకారంతో మాట్లాడుతున్నారని.. క్షమాపణ చెప్పాలని సూ చించారు. స్పీకర్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు సరి కాదని.. ఆయనతో పాటుగా బీఆర్ఎస్ సైతం క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ వివాదం తో స్పీకర్ సభను వాయిదా వేసారు. మంత్రులు ఢిల్లీలో ఉన్న రేవంత్‌కు పరిస్థితిని వివరించారు. సభలో జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల వీడియోల ను పరిశీలించారు. జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసారని నిర్ధారణకు వచ్చారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలు స్పందించారు. తమ సభ్యుడి తప్పు లేకపోయినా.. క్షమాపణ చెప్పమని తమ అధినేత కేసీఆర్ ఆదేశించారని చెప్పుకొచ్చారు. సభ నుంచి సస్పెండ్ తిరిగి సభ ప్రారంభమైన తరువాత కాంగ్రెస్ సభ్యులు మాట్లాడారు. జగదీష్ రెడ్డి స్పీకర్ పైన అను చిత వ్యాఖ్యలు చేసారని.. ఆయన పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సభలో జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ భట్టి మరోసారి ప్రస్తావించారు. గతంలో బీఆర్ఎస్ హయాం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులను తప్పు లేకపోయినా బహిష్కరించిన ఘటనను గుర్తు చేసారు. అయితే, తాము ప్రజాస్వామ్య విధానాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డిని ఈ సమావేశాల వరకు సస్పెండ్ చేయాలని ప్రభుత్వం నుంచి మంత్రి శ్రీధర్ బాబు తీర్మానం ప్రవేశ పెట్టారు. వెంటనే ఈ సమావేశాల వరకు జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేస్తూ నిర్ణయం వెల్లడించారు. ఆ తరువాత బీఆర్ఎస్ సభ్యులు సైతం సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

## పాత రేషన్ కార్డు హోల్డర్లకూ

**(1వపేజీ తరువాయి)**పౌరసరఫరాల శాఖ సిద్ధమవుతోంది. ప్రతి స్మార్ట్ రేషన్ కార్డుకు ఓ క్యూఆర్ కోడ్ పెట్టాలని నిర్ణయించింది. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల కుటుంబాలకు రేషన్‌కార్డులున్నాయి. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు లక్షల సంఖ్యలో ఉండటంతో... వారిలో అర్హులైన వారికి రేషన్‌కార్డులు మంజూరు చేయనున్నారు. ఆయా జిల్లాల పరిశీలన ప్రక్రియ కూడా పూర్తయింది. నిజానికి ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మార్చి 1 నుంచి మిగతా జిల్లాల్లో మార్చి 8వ తేదీ తర్వాత కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. పాత కార్డులు సైతం ఇప్పటికే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్దేశిత సమయం కంటే ఆలస్యం అయింది. స్మార్ట్ కార్డు రూపంలో రేషన్‌కార్డులు ఇవ్వనున్న నేపథ్యంలో జారీ ప్రక్రియ ఆలస్యం అవుతున్నట్లు అధికారు లు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల విషయంలోనూ ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. కొత్త వారితో పాటు ఇప్పటికే రేషన్ కార్డు ఉన్నవారికి సైతం స్మార్ట్ రేషన్‌కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ టెండర్లు పిలిచింది. బిడ్ల దాఖలకు మార్చి 25న తేదీ వరకు గడువు ఇచ్చింది. ప్రీబిడ్ సమావేశాన్ని మార్చి 17న నిర్వహిస్తామని తెలిపింది. కుటుంబ యజమానిగా మహిళల పేరుతోనే రేషన్‌కార్డులు ఉన్నాయి.

## అర్హత ఉన్నవారికే పదవులు

**(1వపేజీ తరువాయి)**గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారని రేవంత్ చెప్పుకొచ్చా రు. తెలంగాణ అంశాల్లో మాత్రం కిషన్ రెడ్డి పట్టించు కోవటం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమ తిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేం దుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగా ణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నట్లు రేవంత్ వెల్లడించారు. డీ లిమిటేషన్ పైన ఈ సమావేశ నిర్వహణ కోసం కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలని.. అందుకే విదేశాంగ శాఖ మంత్రిని కలుస్తున్నట్లు తెలిపారు. డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు. దానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్‌లో తమ వైఖరి చెబుతామని వెల్లడించా రు. బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు.

## ఒప్పందాలపై వెనక్కి వెళ్లం

**(1వపేజీ తరువాయి)** తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందని గుర్తు చేసారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందని చెప్పుకొచ్చారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజానా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. సెకీతో ఒప్పందం పై పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ అప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకా లు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమని చంద్రబాబు స్పష్టం చేసారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు.

## అమెరికాలో విశ్వరత్న..

**(1వపేజీ తరువాయి)** ప్రకటించారు. అంతేకాక ఐక్యరాజ్యసమితిలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కెనడా ప్రభుత్వం కూడా విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను కీర్తిస్తూ వారి పార్లమెంట్లో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు . ఇప్పటికే ప్రపంచ దేశాలు అన్నిట్లలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసి కీర్తిస్తున్నాయి . అమెరికాలోని కోలా రాడో స్టేట్లో ఏప్రిల్ 7 నుండి ఏప్రిల్ 14, 2025 మధ్య కాలాన్ని "విద్య మరియు సామాజిక న్యాయ వారం"గా ప్రకటించాలని యునైటెడ్ స్టేట్స్ రాష్ట్రం కోలా రాడో గవర్నర్ జారెడ్ పోలిస్ అదే ప్రకటన చేశారు. విద్య మరియు సామాజిక సమానత్వం కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడటం నాకు గర్వంగా ఉంది. ఈ ప్రకటన భారతీయులకే కాదు యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకం. బాబాసాహెబ్ ఆలోచనలు యావత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయి, ఇది రుజువు చేస్తుంది.

## వైసీపీలోకి కాంగ్రెస్ మాజీ ఎంపీ?

**(1వపేజీ తరువాయి)** సాగుతోంది. ఆయన వైసీపీని వెనకేసుకుని రావడం అందుకోసమే అంటున్నారు. దళిత వర్గాల్లో మంచి పేరున్న నోరున్న నేతగా హర్షకుమార్ కి గుర్తింపు ఉంది. ఆయన కనుక వైసీపీలో చేరితే ఆ పార్టీకి బలమైన గొంతుకగా ఉంటారు. అంతే కాదు ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని తెగనాడడానికి ఆయన సరైన ఆయుధంగా మారుతారు అని అంటున్నారు. అయితే హర్షకుమార్ వైసీపీలో చేరడానికి సుముఖమే కానీ అదంతా తన కుమారుడి కోసమే అని అంటున్నారు. తన కుమారుడికి 2029 ఎన్నికల్లో అమలాపురం ఎంపీ టికెట్ ఇస్తే కనుక తాను తన కుమారుడూ వైసీపీ కండువా కప్పుకోవడానికి రెడీ అని ఆయన ఒక సందేశం పంపించారు అని అంటున్నారు. తన రాజకీయ వారసుడిని చట్టసభలలో చూసుకోవాలని హర్షకుమార్ బలంగా కోరుకుంటున్నారు. ఇటీవల జరిగిన గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన కుమారుడుని పోటీకి పెట్టారు కూడా. దాంతో వైసీపీ నాయకత్వం ఇపుడు ఆలోచనలో పడింది అని అంటున్నారు. హర్షకుమార్ అయితే బలమైన నేతగా ఉంటారని ఆశిస్తోంది. మరి ఆయన కుమారుడికి టికెట్ అంటే వైసీపీ పెద్దలు ఆలోచిస్తారని అంటున్నారు. ఏది ఏమైనా గోదావరి జిల్లాలలో వైసీపీ సామాజిక బలం తగ్గిపోతోంది. అక్కడ రాజకీయంగా సామాజికపరంగా టీడీపీ జనసేన పైచేయి సాధించి ఉన్నాయి. అంతమాత్రం చేత గ్రౌండ్ ఖాళీగా లేకపోలేదు. ఆ బలమైన సామాజిక వర్గానికి ప్రతిగా ఉన్న మిగిలిన వర్గాలను కలుపుకుంటే వైసీపీ రాజకీయం సాఫీగా సాగవచ్చు. దాని కోసం హర్షకుమార్ లాంటి నేతల అవసరం ఎంతో ఉంది. సో ఆ విధంగా చూస్తే కనుక హర్షకుమార్ చేరికను ఆ పార్టీ స్వాగతిస్తుంది అని అంటున్నారు. ఆయనను పార్టీలో కీలక బాధ్యతలు అప్పించి ముందున పెట్టవచ్చు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరగనుందో.

## రూపాయి సింబల్‌కు

**(1వపేజీ తరువాయి)**చేర్చడాన్ని డీఎంకే తీవ్రంగా వ్యతిరేకిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో తాజాగా ఈ వ్యవహారం స్టాలిన్ స్పందించారు. తమిళనాడులో మూడో భాషను విద్యార్థులు నేర్చుకునేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారంటూ కొంతమంది తమను అడుగుతున్నారని అన్నారు. అయితే... దక్షిణాదిలో మూడో భాషగా హిందీని ప్రవేశపెడుతున్నవారు.. ఉత్తరాదిలో మూడో భాష కింద ఏ భాషను నేర్పుతున్నారో చెప్పడం లేదని.. అక్కడ రెండు భాషలను మాత్రమే బోధిస్తున్నట్లయితే ఇక్కడ మాత్రం మూడు భాషలను నేర్చుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎన్.ఈ.పీని అమలు చేస్తే కేంద్రం రూ.2 వేల కోట్లు ఇస్తామంటోందని.. రూ.10వేల కోట్లు ఇచ్చినా అది రాష్ట్రంలో అమలు జరగదని స్టాలిన్ తెగేసి చెప్పారు. కాగా... విద్యార్థులు మూడు భాషలను నేర్చుకోవాలని ఎన్.ఈ.పీ-2020 సిఫార్సు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కచ్చితంగా రెండు భారతీయ భాషలుండాలి. ఇది అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు విద్యా సంస్థలన్నింటికీ వర్తిస్తుంది. అయితే తమ విద్యార్థులకు నేర్పాల్సిన భాషలేమిటనేది నిర్ణయించుకునే అధికారం రాష్ట్రాలకే ఉంటుంది.

## 15 నుండి ఒంటిపూట బడులు

**(1వపేజీ తరువాయి)**సెలవుల వరకు ఒంటి పూట బడులు నిర్వహించను న్నారు. తెలంగాణలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అన్ని పాఠశాలలకు రోజురోజుకూ ఒంటిపూట బడులు నడపాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు మాత్రమే నిర్వహిస్తారు. ఉదయం 8 గంట లకు ప్రారంభమై.. మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సెంటర్లలో మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రంజాన్ మాసం కావటంతో ఉర్దూ పాఠశాలలకు ఇప్పటికే ఒంటి పూట బడులు అమల్లోకి వచ్చాయి. ఇక, ప్రస్తుత విద్యా సంవత్సరంలో చివరి వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగ న్నాయి. అటు ఏపీలోనూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలకు మార్చి 15 నుంచి ఒంటి పూట బడుల నిర్వహణ పైన నిర్ణయం తీసుకున్నారు. ఈ సారి ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావర ణ శాఖ కూడా హెచ్చరిస్తోంది. ఎండల తీవ్రతను గుర్తించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అవస రమైన నిర్ణయాలు తీసుకోవాలని ఇప్పటికే విద్యా శాఖ కు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏప్రిల్ 24 నుంచి జూన్ 12 వరకు వేసవి సెలవులుగా ఖరారు చేసారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్ | శుక్రవారం | 14 । మార్చి । 2025



# యూట్యూబ్ చూసి స్మగ్లింగ్ .. సూర్య సినిమాను దింపేసింది..



**న్యూఢిల్లీ-నవభూమి:** కన్నడ హీరోయిన్ రన్యారావు బంగారం స్మగ్లింగ్ కేసులో రోజుకో కొత్త కోణం వెలుగు చూస్తోంది. ప్రస్తుతం ఆమె డీఆర్ఐ కస్టడీలో ఉంది. విచారణ సందర్భంగా రన్యా విస్తు పోయే విషయాలను బయటపెట్టింది. తాను దుబాయ్ నుంచి మొదటి సారి బంగారాన్ని స్మగ్లింగ్ చేశానని చెప్పుకొచ్చింది. ఇంతకు ముందు ఎప్పుడూ తాను దుబాయ్ నుంచి బెంగళూరుకు బంగారం స్మగ్లింగ్ చేయలేదని తెలిపింది. యూట్యూబ్ చూసి బంగారం ఎలా స్మగ్లింగ్ చేయాలో నేర్చుకున్నానని అంది. ఫారెన్ నెంబర్ నుంచి ఫోన్లు..డీఆర్ఐ విచారణలో రన్యారావు మాట్లాడుతూ.. 'మార్చి 1వ తేదీన నాకు గుర్తు తెలియని ఫారెన్ నెంబర్ నుంచి కాల్ వచ్చింది. అంతకు రెండు వారాల ముందు నుంచి నాకు గుర్తు తెలియని ఫారెన్ నెంబర్ల నుంచి కాల్స్ వస్తూ ఉన్నాయి. నన్ను దుబాయ్ ఎయిర్ పోర్టులోని టెర్మినల్ 3 వద్ద ఉన్న గేట్ దగ్గరకు వెళ్లమని చెప్పారు. అక్కడ బంగారాన్ని తీసుకుని దుబాయ్ నుంచి బెంగళూరులో డెలివరీ ఇవ్వమని అన్నారు. ఆ బంగారం మొత్తం ప్లాస్టిక్ పాకెట్స్ లో ఉంది. వాటిని నేను నా శరీరానికి అతికించుకున్నాను. దుస్తులు, బూట్లలోనూ కొంత బంగారాన్ని దాచాను' అని చెప్పింది.

## వరదలు.. ఆ వెంటనే కరువు!



**న్యూఢిల్లీ-నవభూమి::** ప్రపంచంలో అధిక జనసాంద్రత కలిగిన కొన్ని నగరాల్లో వాతావరణం అస్థిరంగా ఉంటున్నదని, కరువుల నుంచి వరదలకు, ఆ వెంటనే మళ్లీ ఉష్ణోగ్రతలు పెరిగి కరువులకు మారుతోందని 'వాటర్ ఎయిడ్' అనే స్వచ్ఛంద సంస్థ వెల్లడించింది. దీంతో ప్రపంచ నీటి చక్రం (వాటర్ సైకిల్) ధ్వంసమవుతోందని బుధవారం విడుదల చేసిన అధ్యయన నివేదికలో పేర్కొంది. నిరంతరం మారుతున్న అస్థిర వాతావరణ పరిస్థితులతో లక్నో, ముంబై లాంటి భారతీయ నగరాలు సతమతమవుతున్నట్టు స్పష్టం చేసింది. దక్షిణాసియా, ఆగ్నేయ ఆసి యా ప్రాంతాలు తీవ్రమైన తేమ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, మధ్యప్రాచ్యంతోపాటు యూరప్, ఉత్తర ఆఫ్రికా ప్రాంతాలు నిరంతరం పొడిగా మారుతున్నాయని పరిశోధకులు తేల్చారు. ప్రపంచంలో అధిక జనాభా ఉన్న వందకుపైగా నగరాల నుంచి 42 ఏండ్ల వాతావరణ సమాచారాన్ని సేకరించి వారు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు.

వాతావరణ మార్పులతో కొన్ని ప్రాంతాలకు లాభం, మరికొన్ని ప్రాంతాలకు నష్టం వాటిల్లుతోందని కార్డిఫ్ యూనివర్సిటీలోని వాటర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన మైఖేల్ సింగర్ పేర్కొంటూ.. ఈ పరిస్థితిని 'ప్రపంచ వింత'గా అభివర్ణించారు. అస్థిర వాతావరణ పరిస్థితుల వల్ల అధికంగా సతమతమవుతున్న ప్రాంతాల జాబితాలో చైనా తూర్పు నగరమైన హాంగ్ ఝౌ, ఇండోనేషియా రాజధాని జకార్తా అగ్రస్థానంలో ఉన్నట్టు ఈ అధ్యయనంలో తేలింది. సర్వే నిర్వహించిన ప్రాంతాల్లో 15% నగరాలు ఈ 2 రకాల అధ్వాన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, ఒకేసారి వరదలు, కరువు బారినపడుతున్నాయని వెల్లడైంది. ఇలాంటి నగరాల జాబితాలో అమెరికాలోని డాలస్, షాంఘై, బాగ్దాద్ ముందు వరసలో ఉన్నట్టు 'వాటర్ ఎయిడ్' స్పష్టం చేసింది.

## బెంగళూరు 'చార్ జామ్ యాత్ర'

## ట్రాఫిక్ జామ్‌లపై ఇన్ఫోసిస్ డైరెక్టర్ సెటైర్



**చెన్నై- నవభూమి:** ఎడతెగని ట్రాఫిక్ జామ్‌లతో నిత్యం సతమతమయ్యే బెంగళూరు మరోసారి హెడ్‌లైన్లలో నిలిచింది. అయితే ఎప్పటిలా ఇక్కడ ఇన్ని గంటలు.. అక్కడ అన్ని గంటలు ట్రాఫిక్ జామ్ లాంటి రొటీన్ విషయాలతో కాదు. ఇన్ఫోసిస్ డైరెక్టర్ మోహన్ దాస్ పాయ్ బెంగళూరు నగర ట్రాఫిక్ జామ్‌పై సామాజిక మాధ్యమంలో సెటైర్ వేశారు. 'బెంగళూరు టూరిజం శాఖ 4 పగళ్లు, 3 రాత్రుళ్లు ఈ కింది ప్రదేశాలకు ట్రిప్ నిర్వహిస్తున్నది. అవి ఔటర్ రింగ్ రోడ్డు, సిల్క్ రోడ్ జంక్షన్, మరాఠాహళ్లి, హెచ్‌ఎస్‌ఆర్ లే అవుట్‌లు. ఇవన్నీ తప్పక సందర్శించాల్సిన స్థలాలు. దీనిని చార్ జామ్ యాత్ర అంటారు' అని పేర్కొన్నారు. 'బెంగళూరుపై ఒక విచారకరమైన జోక్. మనల్ని, మన బాధలను గురించి పట్టించుకోని ప్రభుత్వం గురించి మనకు హాస్య చతురత ఉంది' అని పోస్ట్ చేశారు. ఓ నెటిజన్ స్పందిస్తూ, 'ట్రాఫిక్ జామ్‌ల కారణంగా యాత్రను నిర్వహించలేక పోతున్నాం' అని వ్యాఖ్యానించారు.

## దేశంలో 3 రెట్లు పెరిగిన డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాలు.. 1,935 కోట్లు దోపిడీ: కేంద్రం



**న్యూఢిల్లీ-నవభూమి:** మనదేశంలో 2022-24 మధ్యకాలంలో డిజిటల్ అరెస్టు స్కామ్‌లు, సంబంధిత సైబర్ నేరాల సంఖ్య మూడు రెట్లు పెరిగిందని కేంద్రం తెలిపింది. గత ఏడాది సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్ము 21 రెట్లు పెరిగి.. రూ.1,935 కోట్లకు చేరుకుందని కేంద్రం తాజాగా గణాంకాలు విడుదల చేసింది. బుధవారం రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా కేంద్రం ఈ వివరాలు వెల్లడించింది. నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ప్రకారం, ఒక్క 2022 ఏడాదిలో 39,925 కేసులు నమోదుకాగా, రూ.91. 14 కోట్లు సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. 2024నాటికి కేసుల సంఖ్య 1,23,672కు చేరుకుంది.

## ఆత్మగౌరవమే మా ప్రాణం.. హక్కులను హరిస్తే ఊరుకోం

**చెన్నై- నవభూమి:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ విద్యావిధానం ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచేది కాదని, అది పూర్తిగా కాషాయ విద్యావిధానమని, అందుకే దానిని రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్(%జష్ట్రఅవట వీఱఅఅరవతీ వీఖ క్ఖుశ్రీఱఅ%) మరోమారు సుస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం పేరుతో త్రిభాషా విద్యావిధానాన్ని, నిర్బంధ హిందీ అమలు చేయడానికి, పునర్విభజన సాకుగా లోక్‌సభ స్థానాలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ రాష్ట్రమంతటా బుధవారం నిరసన సభలు జరిగాయి. తిరువళ్లూరు జిల్లా తిరుపాచ్చూరు కేపీఎస్ క్రికెట్ అకాడమీ మైదానంలో జరిగిన నిరసన సభలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయినుండే నిరుపేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా, కులవృత్తులను ప్రోత్సహించేలా, దేశమంతటా హిందీ భాషకు పట్టం కట్టేలా ఉండటం వల్లే జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ కాషాయ విద్యావిధానాన్ని అమలు చేయకపోతే నిధులివ్వమంటూ కేంద్రంలోని బీజేపీ పాలకులు బెదరిస్తున్నారని, విద్యా శాఖ మంత్రి తమిళ ఎంపీలను, తమిళులను అనాగరికులంటూ విమర్శించి తన స్థాయిని దిగజార్చుకున్నారని, డీఎంకే ఎంపీల తీవ్ర నిరసనల కారణంగా అప్పటికప్పుడు ఆ మంత్రి తన మాటను ఉపసంహరించుకున్నారని చెప్పారు. తమిళులు ఎన్నో దశాబ్దాలుగా నాగరికులుగానే వ్యవహరిస్తున్నారని, వారికి ఆత్మగౌరవం ఎక్కువని, కేంద్రానికి ఎప్పుడూ బానిసలు వ్యవహరించరన్నారు. మదురై ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేసి ఏడేళ్లయినా ఓ ఇటుక కూడా వేయకుండా ఉండటమే నాగరికమా? రాష్ట్రంలో తుఫాను, వర్షబాధితులను ఆదుకోవటానికి రెండేళ్లుగా నిధులివ్వకపోవడం నాగరికమా? హిందీభాషను నిర్బంధం చేయకపోతే నిధులిచ్చే ప్రసక్తేలేదంటూ రాష్ట్రాన్ని బెదరించడం నాగరికమా? పదేళ్లుగా తమ అడుగులకు మడుగులొత్తని రాష్ట్రాలపై కక్షసాధింపు చర్యలు పాల్పడటమే నాగరికమా? అంటూ స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పిచికారీ రూ. లక్ష, కిలో స్వీట్ రూ.50 వేలు.. హోలీ వేళ వ్యాపారుల వినూత్న ఆలోచన



**చెన్నై- నవభూమి:** దేశవ్యాప్తంగా ఇప్పుడు హోలీ సందడి నెలకొంది. చిన్నా పెద్దా తేడా లేకుండా హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు సిద్ధం అయ్యారు. అయితే హోలీ పండగ సందర్భంగా వ్యాపారులు కూడా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్న పిల్లలు రంగులు చల్లుకునేందుకు వాటర్‌గన్‌లు, పిచికారీలు, రంగులు, స్వీట్లు విక్రయించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ క్రమంలోనే ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో నగరంలోని వ్యాపారులు వినూత్న ఆలోచన చేశారు. హోలీ పండగ సందర్భంగా ఉపయోగించే వస్తువులను సరికొత్తగా తయారు చేసి విక్రయిస్తున్నారు. అయితే పిచికారీని రూ.1 లక్షకు.. స్వీట్లు కిలోకు రూ. 50 వేలు అమ్ముతున్నారు. లక్నోకు చెందిన ఆదేశ్ కుమార్ అనే ఆభరణాల వ్యాపారి వెండితో పిచికారీ(వాటర్‌గన్) తయారు చేశాడు. అంతేకాకుండా దానికి రెండు చిన్న బకెట్లను కూడా అమ్మకానికి పెట్టాడు. అయితే హోలీ పండగ సందర్భంగా ఇలా వెండి వాటర్‌గన్‌లను గిఫ్ట్‌లుగా ఇవ్వడం ఇదేం కొత్త కాదని.. అది పాత సంప్రదాయమేనని ఆదేశ్ కుమార్ వెల్లడించారు. కొత్తగా పెళ్లి అయిన కొన్ని కుటుంబాల్లో హోలీ సందర్భంగా వెండి బకెట్, పిచికారీ ఇస్తారని తెలిపారు. వధువు కుటుంబం వారు వరుడి కుటుంబ సభ్యులకు బహుమతిగా ఇలాంటి వెండి పిచికారీని ఇస్తారని పేర్కొన్నారు.

అయితే ఈ గిఫ్ట్‌లను మరింత ప్రత్యేకంగా ఉంచేందుకు తాము ఖరీదైన వస్తువులను రూపొందించినట్లు వెల్లడించారు. ఇక ఈ వాటర్‌గన్ ధర రూ. 8 వేల నుంచి రూ.1 లక్ష వరకు ఉంటుందని ఆదేశ్ కుమార్ వివరించారు. అయితే ఇంత ఖరీదు అయినప్పటికీ.. వాటిని కొనేవారు కూడా ఎక్కువే ఉన్నారని తెలిపారు. లక్నో నగరంలో ఇప్పటివరకు వెయ్యి వాటర్‌గన్‌లను విక్రయించినట్లు పేర్కొన్నారు. చాలామంది రిటైల్ వ్యాపారులు, కస్టమర్లు కూడా వెండి పిచికారీ కావాలని అడుగుతున్నారని ఆదేశ్ కుమార్ చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వెండి పిచికారీలకు మరింత గిరాకీ ఉంటుందనే నమ్మకం తమకు ఉందని తెలిపారు.

మరోవైపు.. ఉత్తర్‌ప్రదేశ్‌లోనే గోండాలోని ఓ స్వీట్ షాప్ యజమాని గోల్డెన్ గుజియా అనే కొత్త రకం కజ్జికాయను తయారు చేశారు. ఇక హోలీ పండుగ సందర్భంగా స్వీట్ల ధరలు భారీగా పెరగుతున్నాయి. అయితే సాధారణ స్వీట్లు కాకుండా ప్రత్యేకమైన స్వీట్లు తయారు చేశారని నిర్ణయించుకున్నట్లు స్వీట్ షాప్ యజమాని శివకాంత్ చతుర్వేది చెప్పారు. అయితే దీని ధర కిలో రూ.50 వేలు ఉంటుందని తెలిపారు. ఈ గోల్డెన్ గుజియాలోని ఒక్కో ముక్క ఖరీదు రూ.1300 ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఈ గోల్డెన్ గుజియా ధర అంత ఉండటానికి ప్రధాన కారణం దాన్ని ప్రత్యేకమైన డ్రై ఫ్రూట్లను లోపల ఉంచి.. 24 క్యారెట్ల బంగారం లేయర్‌తో తయారు చేసినట్లు వెల్లడించారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం.. కలిసేందుకు ఇండియా వచ్చిన బ్రిటీష్ మహిళ.. దిమ్మతిరిగే షాకిచ్చిన యువకుడు?



**చెన్నై- నవభూమి:** ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆ అమ్మాయికి.. ఓ అబ్బాయితో పరిచయం ఏర్పడింది. చాలా రోజులు ఫోన్‌లో మాట్లాడుకున్న వీళ్లు కలుసుకోవాలనుకున్నారు. ఈక్రమంలోనే సదరు మహిళ.. స్నేహితుడి కోసం దేశం దాటి వచ్చింది. ముఖ్యంగా బ్రిటీష్ నుంచి భారత దేశం చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో దిగి ఓ హోటల్‌లో బస చేస్తోంది. అదే విషయం స్నేహితుడికి చెప్పగా వెంటనే వచ్చాడు. కానీ ఆమె ఊహించినట్లు పువ్వుల్లో పెట్టుకుని చూసుకోవడానికి బదులుగా నీచంగా ప్రవర్తించాడు. స్నేహితురాలుపైనే అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ పూర్తి వివరాలు మీకోసం. బ్రిటన్‌కు చెందిన ఓ మహిళకు.. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే భారత దేశానికి చెందిన ఓ యువకుడితో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. అతడికి ప్రస్తుతం 25 ఏళ్లు కాగా.. ఇంటర్ పూర్తి చేశాడు. అయినా వచ్చీ రాని ఇంగ్లీషుతోనే మహిళతో మాట్లాడేవాడు. ఎక్కువగా గూగల్ ట్రాన్స్‌లేషన్ వాడుకుంటూ మెసేజీలు కూడా చేసేవాడు. ఇలా వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. ఈక్రమంలోనే వీరిద్దరూ కలుసుకో వాలని అనుకున్నారు. అయితే యువకుడు బ్రిటన్ వెళ్లడం కష్టం కాగా.. ఆమె ఇక్కడకు వచ్చి స్నేహితుడిని చూడాలనుకుంది.

మార్చి 7వ తేదీన బ్రిటన్ నుంచి భారత దేశానికి వచ్చింది. ముందుగా గోవా వెళ్లిన ఆమె అక్కడే నాలుగు రోజులు ఎంజాయ్ చేసింది. 11వ తేదీ రోజు దేశ రాజధాని ఢిల్లీకి చేరుకుంది. మహిపాల్‌పూర్‌లోని ఓ హోటల్లో గది తీసుకుని ఉంటోంది. అయితే తాను ఢిల్లీకి వచ్చిన విషయం గురించి స్నేహితుడికి చెప్పగా.. వెంటనే ఆ యువకుడు ఆ హోటల్‌కు చేరుకున్నాడు. ఆమె ఉండే గదికి వెళ్లి మాట్లాడబోయాడు. కానీ ఆమెను చూడగానే అతడిలో కామ వాంఛ మొదలైంది. దీంతో అతడు సదరు మహిళతో అసభ్యంగా ప్రవర్తించడం ప్రారంభించాడు. ఆమె వద్దని వారిస్తూనే మరింత గొడవ చేసింది. కానీ అతడు మాత్రం పట్టు వదలకుండా ఆమెపై అత్యాచారం చేశాడు. ఈక్రమంలోనే ఆమె అదును చూసుకుని అతడి నుంచి తప్పించుకుని బయటకు వచ్చింది. అదే సమయంలో బయట హౌస్ కీపింగ్ చేస్తున్న మరో యువకుడు సైతం సదరు మహిళపై కన్నేశాడు. అక్కడ ఎవరూ లేకపోవడం చూసి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో మరింత భయపడిపోయిన ఆమె వెంటనే పరుగులు పెడుతూ బయటకు వచ్చేసిం ది. వారిద్దరి నుంచి తప్పించుకుని నేరుగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. జరిగిన విషయం వివరించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.


## రూపాయి చిహ్నం మార్చేసిన తమిళనాడు సర్కార్



**చెన్నై- నవభూమి:** తమిళనాడు సర్కారు, కేంద్ర ప్రభుత్వం మధ్య త్రిభాషా విద్యా విధానంపై చాలా రోజులుగా గొడవ జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీసుకున్న ఓ నిర్ణయం చూస్తుంటే ఈ వివాదం మరింత ముదిరినట్లుగా అర్థం అవుతుంది. ముఖ్యంగా ఈరోజు తమిళనాడు ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టగా.. లోగోలో భారీ మార్పులు చేపట్టింది ముఖ్యంగా బడ్జెట్ లోగోలో ఉండే హిందీ రూపాయి గుర్తులో.. తమిళ అక్షరాన్ని పెట్టింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అందరూ హిందీ, ఇంగ్లీషుతో పాటు ఓ స్థానిక భాషను కూడా నేర్చుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం త్రిభాషా విద్యా విధానాన్ని తీసుకు వచ్చింది. అయితే ఈ సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని చెప్పగా.. తమిళనాడు ప్రభుత్వం మాత్రం ససేమిరా అంటోంది. తాము ఈ త్రిభాషా విధానాన్ని అస్సలే అమలు చేయమంటూనే.. హిందీ నేర్చుకోమని బలంవంతం చేయొద్దని కోరుతోంది. మరోవైపు బీజేపీ సర్కారు పిల్లలు అన్ని భాషలు నేర్చుకుంటే మంచిదని.. కాబట్టి కచ్చితంగా హిందీ నేర్చుకోవాలని వివరిస్తోంది. కానీ తమిళనాడు ప్రభుత్వం ఒప్పుకోకపోవ దంతో.. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు సమగ్ర శిక్షా అభియాన్ కింద అందించాల్సి రూ.573 కోట్లను నిలిపేవింది. ఎన్ఈపీ మార్గదర్శకాలు అమలు చేస్తేనే ఆ డబ్బులు అందిస్తామని చెబుతోంది. ఇదంతా ఇలా ఉండగా... తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా ఈరోజు ప్రవేశ పెట్టిన తమిళనాడు బడ్జెట్‌లో రూపాయి సింబల్‌ను తొలగించారు. ముఖ్యంగా హిందీ భాషలో ఉండే.. (?)ను తొలగించి దాని స్థానంలో తమిళ అక్షరాన్ని పెట్టారు.

## సీజ్‌ఫైర్‌కు ఒప్పుకోవాల్సిందే..

# పుతిన్‌కు ట్రంప్ వార్నింగ్



**వాషింగ్టన్-నవభూమి:** ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణకు అంగీకరించాల్సిందేనని, లేకుంటే కఠినమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఉక్రెయిన్, అమెరికా ప్రతినిధుల మధ్య మంగళవారం జరిగిన చర్చల్లో 30 రోజుల కాల్పుల విరమణకు కీవ్ అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శాంతి ఒప్పందంపై రష్యా ఎలా స్పందిస్తుందనేది ఇప్పుడు ఉత్కంఠంగా మారింది. వచ్చేవారం అమెరికా ప్రత్యేక రాయబారి స్టేవ్ విట్కాఫ్.. మాస్కోకు చేరుకుని, జెడ్డా చర్చల వివరాలను తెలియజేయనున్నారని వైట్‌హౌస్ ప్రకటన చేసింది. దీంతో ట్రంప్ పై విధంగా స్పందించారు. వైట్‌హౌస్‌లో ఐర్లాండ్ ప్రదాన మంత్రి మిచెల్ మార్టిన్‌తో సమావేశం అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ అంశంపై చర్చించేందుకు అమెరికా ప్రతినిధులు రష్యాకు ఇప్పుడే వెళు తున్నారని అన్నారు. "మనం రష్యాను ఏదైనా చేయగలం.. ఇది మాస్కోకు మంచిదికాదు.. కానీ మనం అలా చేయాలనుకోవడం లేదు ఎందుకంటే శాంతిని నెలకొల్పే ప్రయత్నం చేస్తున్నాం.. ఈ ప్రయత్నంలో మనం చాలా దగ్గరగా ఉన్నాం.. ఫలించవచ్చు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'ప్రతినిధులు ఇప్పుడే రష్యాకు బయలుదేరుతున్నారు.. కాల్పుల విరమణకు రష్యా అంగీకరిస్తుందని భావిస్తున్నాం.. ఈ భయంకర రక్తపాతాన్ని నివారించడానికి అదే 80 శాతం మార్గమని నేను భావిస్తున్నాను' అని ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపుపై ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, రెండు వారాల కిందట వైట్‌హౌస్ వద్ద ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్‌స్కీ, ట్రంప్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ సంఘటన అనంతరం ఉక్రెయిన్‌కు సైనిక, నిఘా సాయం అమెరికా నిలిపివేసింది. అయితే, కాల్పుల విరమణకు అంగీకరించడంతో మళ్లీ వాటిని పునరుద్ధరించింది.

ఇదిలా ఉండగా, రష్యాను కాల్పుల విరమణకు ఒప్పించాల్సిన బాధ్యత అమెరికాదేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు అన్నారు. 'శాంతి ప్రతిపాదనలను ఉక్రెయిన్ స్వాగతిస్తోంది.. దీనిని సానుకూలంగా భావిస్తున్నాం.. ఈ విషయంలో ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉన్నాం.. కానీ, రష్యాను అమెరికాయే ఒప్పించాలి.. మేము అంగీకరించాం కాబట్టి రష్యా కూడా ఒకే అంటే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుంది' అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అయితే, యుద్ధం ఆగుతుందనే విశ్వాసం మాకు లేదని, రష్యాను నమ్మలేమని, గతంలో తాను చాలాసార్లు చెప్పానని పేర్కొన్నారు.

## మధ్యప్రదేశ్‌లో ఆవులకు రెట్టింపు భత్యం.. అసలు వాస్తవం ఏమిటంటే?



**భోపాల్-నవభూమి:** మధ్యప్రదేశ లోని బీజేపీ ప్రభుత్వం ఆవులకు ఇచ్చే భత్యాన్ని రెట్టింపు చేసింది. ఆ రాష్ట్ర బడ్జెట్‌లో ఈ మేరకు ప్రకటించింది. గోశాలల్లో ఉన్న ఆవులకు రోజు వారీ గ్రాంట్‌ను రూ.20 నుంచి రూ. 40కు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి జగదీష్ దేవ్డా తెలిపారు. గో సంరక్షణ పథకానికి రూ.505 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మరింత స్వయం సమృద్ధిగల గోశాలలను ఏర్పాటు చేస్తామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కాగా, మధ్యప్రదేశ్‌లోని సుమారు 2,400కు పైగా గోశాలలున్నాయి. ప్రభుత్వం నిర్మించిన 1,800 గోశాలల్లో సుమారు 2.8 లక్షల ఆవులు, ప్రైవేటుగా నిర్వహించే 618 గోశాలల్లో సుమారు 1.5 లక్షల ఆవులకు ఆశ్రయం కల్పించారు. ఆవుల కోసం ప్రత్యేకంగా గో క్యాబినెట్, గో సంవర్ధన్ బోర్డు కూడా ఉన్నాయి. మరోవైపు వాస్తవ పరిస్థితులు మరోలా ఉన్నాయి. ఒక్కో ఆవుకు పశుగ్రాసం కోసం సుమారు వంద వరకు ఖర్చు చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, ఇతర వ్యయాలు అదనం. ఈ నేపథ్యంలో ఆవులకు ఇచ్చే రోజువారీ భత్యాన్ని రూ.20 నుంచి రూ.40కు ప్రభుత్వం రెట్టింపు చేసినప్పటికీ ఏ మాత్రం సరిపోదని గోశాల నిర్వాహకులు వాపోతున్నారు. అలాగే ఆవు భత్యం గ్రాంట్లు ఐదారు నెలలు ఆలస్యంగా ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు ఆరోపించారు. దీంతో ఆవుల పెంపకం భారమంతా తమపైనే పడుతున్నదని గోశాల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పిల్లల్ని కనండి



**చెన్నై- నవభూమి:** కొత్తగా పెళ్ళిచేసుకునే దంపతులు వెంటేనే పిల్లల్ని కనండి, కానీ ఎక్కవ మందిని కనొద్దని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి పిలుపునిచ్చారు. ఏళ్లతరబడి కుటుంబ నియంత్రణ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, జనాభా నియంత్రణ చేసిన రాష్ట్రాన్ని అన్ని విధాలా శిక్షిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. డీఎంకే చెన్నై తూర్పు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి స్టాలిన్ జన్మదిన వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం కలైవానర్ అరంగంలో దేవాదాయ శాఖ మంత్రి శేఖర్‌బాబు పర్యవేక్షణలో 72 జంటలకు సామూహిక వివాహాలు జరిగాయి. ఈ వేడుకలకు ఉదయనిధి హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి 72 రకాలైన సారెవస్తువులను కానుకగా అందించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సమక్షంలో ఈ వివాహం చేసుకున్న జంటల్లో మతాంతర వివాహాలు చేసుకున్నవారు, ప్రేమవివాహాలు చేసుకున్నవారు అధికంగా ఉండటం తనకెంతో సంతోషం కలిగిస్తోందని చెప్పారు. తనది కూడా ప్రేమ వివాహమని, తన కుటుంబంలోనూ ప్రేమ వివాహాలు చేసుకున్నవారే అధికమని, తన తాత కరుణానిధి ప్రేమ వివాహాలను, ఆదర్శ వివాహాలను ఎక్కువగా ప్రోత్సహించేవారని చెప్పారు. మహిళాభ్యుదయం కోసం పాటుపడుతూ మహిళల ఆదరాభిమానాలను అధికంగా పొందుతుండటం చూసి ఓర్వలేకే కేంద్రంలోని బీజేపీ పాలకులు, రాష్ట్రంలో బీజేపీ నాయకులు పసలేని విమర్శలు చేస్తున్నారని ఉదయనిధి ఆరోపించారు. ప్రస్తుతం కేంద్రంలోని ప్రజావ్యతిరేక ప్రభుత్వం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పేరుతో రాష్ట్రాన్ని దండించడానికి సిద్ధపడుతోందని, ఒక వేళ దేశవ్యాప్తంగా లోక్‌సభ సభ్యులను 800లకు పైగా పెంచినా జనాభా నిష్పత్తి ప్రకారం 22 లోక్‌సభ స్థానాలకు బదులుగా 10 స్థానాలనే పెంచాలని కుట్ర పన్నుతున్నారని, ఇలా నియోజకవర్గాల సంఖ్యను తగ్గించినా, పెంచినా రాష్ట్రమే నష్టపోవడం ఖాయమన్నారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకునే తాను నూతన వధూవరులను వెంటనే పిలల్ని కనమని చెబుతున్నానన్నారు. పుట్టబోయే బిడ్డలకు అందమైన తమిళంలో పేర్లు పెట్టాలని ఉదయనిధి విజ్ఞప్తి చేశారు.

## ప్రాణం తీసిన పార్కింగ్ గొడవ..ఏం జరిగిందంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఓ యువ శాస్త్రవేత్తకు తన బైక్ పార్కింగ్ విషయంలో మరో వ్యక్తితో వివాదం మొదలైంది. అది కాస్తా క్రమంగా దుర్భాషలాడుకునే వరకు వెళ్లింది. ఆ తర్వాత గొడవ మరింత తీవ్రం కావడంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఆ క్రమంలోనే ఓ వ్యక్తి మరణించాడు. పంజాబ్ మొహాలీలో ఇటీవల చోటుచేసుకున్న ఈ ఘటనలో, అసలు ఏం జరిగిందనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి సమయంలో..ఇది వరకు విదేశాల్లో ఉన్న యువ శాస్త్రవేత్త డాక్టర్ అభిషేక్(39) ఇటీవల భారత్ తిరిగి వచ్చి, మొహాలిలోని ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ (%××ూజు=%)లో చేరాడు. ఆ క్రమంలోనే ఓరోజు శాస్త్రవేత్త తన బైక్ పార్కింగ్ విషయంలో సెక్టార్ 66లో మంగళవారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో తన ఇంటి పొరుగువాడైన మాంటీతో గొడవ పడ్డాడు. దీంతో ఇద్దరి మధ్య వాదన పెరగడంతో, మాంటీ అభిషేక్‌పై తీవ్రంగా దాడి చేశాడు. ఆస్పత్రికి తరలింపు..ఆ క్రమంలో ఆతని కుటుంబ సభ్యులు గొడవను ఆపేందుకు ప్రయత్నించారు. కానీ మాంటీ మాత్రం ఆపలేదు. దాడిలో భాగంగా మాంటీ అభిషేక్ కడుపు, ఛాతీపై బలంగా కొట్టాడు. దీంతో అతను నేలపై పడిపోయాడు. వెంటనే అతన్ని ఓ ఆసుపత్రికి తరలించారు. కానీ వైద్యులు పరీక్ష చేసిన తర్వాత అతను చనిపోయినట్లు ప్రకటించారు. దీనికి మందు సర్జరీ..మరణించిన శాస్త్రవేత్తను జార?ండ్‌కు చెందిన 39 ఏళ్ల అభిషేక్ స్వర్ంకర్‌గా గుర్తించారు. ఆ శాస్త్రవేత్తకు ఇటీవల కిడ్నీ సర్జరీ జరిగిందని, అతని సోదరి కిడ్నీ ఇచ్చిందని తన కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు డయాలసిస్ జరుగుతోందని, ఆ క్రమంలోనే కడుపులో గుద్దడం వల్ల అతను మరణించాడన్నారు. దీంతో ఈ విషయంపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు మాంటీని అరెస్ట్ చేశారు. ఈ దాడికి సంబంధించిన వీడియో సీసీ టీవీ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ప్రపంచ టాప్-50 జాబితాలో 9 భారతీయ విద్యా సంస్థలు

**న్యూఢిల్లీ-నవభూమి::** భారత్‌లోని 9 యూనివర్సిటీలు, విద్యా సంస్థలు 'క్యూఎస్' ప్రపంచ టాప్-50 జాబితాలో చోటు సంపాదించుకున్నాయి. సబ్జెక్టుల వారీగా ఇచ్చిన ఈ ర్యాంకుల్లో మినరల్, మైనింగ్ ఇంజనీరింగ్‌లో ధన్‌బాద్ ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ (ఐఎసఎం) 20వ ర్యాంకుతో దేశంలోనే అత్యుత్తమ విద్యా సంస్థగా నిలిచింది. ఇదే సబ్జెక్టులో ముంబై, ఖరగ్‌పూర్ ఐఐటీలు వరుసగా 28, 45 స్థానాలు దక్కించుకున్నాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో ఢిల్లీ, ముంబై ఐఐటీలు టాప్-50లో చోటు సంపాదించాయి. ఐఐటీ మద్రాస్ (పెట్రోలియం ఇంజనీరింగ్), జేఎన్‌యూ (డెవలప్‌మెంట్ స్టడీస్) టాప్-50లో నిలిచాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్
శుక్రవారం
14 । మార్చి । 2025



## గుండెపోటుకు చైనా వ్యాక్సిన్!

**న్యూఢిల్లీ-నవభూమి:**గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్‌ను నివారించడానికి చైనా వ్యాక్సిన్‌ను రూపొందించింది. రక్తనాళాలు గట్టిపడడం, రక్తవాహికల్లో రక్త ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడడానికి కారణమయ్యే 'ప్లేక్స్' ఏర్పడడాన్ని ఈ నానో వ్యాక్సిన్ నిరోధిస్తుంది. నాన్జింగ్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, చైనా యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా 'కాక్‌టైల్' రూపంలో ఈ నానో



వ్యాక్సిన్‌ను రూపొందించాయి.
రక్తనాళాలు పెళుసుబారకుండా, వాహికల్లో కొవ్వు పొరలు (ప్లేక్స్) ఏర్పడకుండా అనేక ప్రొటీన్లు పనిచేస్తున్నాయన్న పూర్వ పరిశోధనా ఫలితాలు తాజా రూపకల్పనకు స్ఫూర్తి. అలా పనిచేసే వాటిలో పీ210 కారకం ఒకటి. దీనిని ఐరన్ ఆక్సైడ్ నానోపార్టికల్స్‌కు జత చేశారు. ఇలా తయారుచేసిన వ్యాక్సిన్ రోగనిరోధక శక్తిని మరింత పెంచడానికి ఒక ఉత్ప్రేరకాన్ని వాడారు. దీనిని తొలిదశలో ఎలుకలపై ప్రయోగించినప్పుడు చక్కటి ఫలితాలు వచ్చాయి.



## విస్తరిస్తున్న ధూళి కాలుష్యం

మనం పర్వతాలను కొలుస్తాం. నదులను పూజిస్తాం. అడవులను ఆరాధిస్తాం. వాయువును దేవుడిగా భావిస్తాం. భూమిని తల్లిగా పిలుస్తాం. అదంతా మన సంస్కృతిలో భాగమేనని గొప్పగా చాటుకుంటాం. కానీ, కాలుష్యంలో మనం ప్రపంచంలోని ఐదు దుర్భర దేశాల్లో ఒకటిగా నిలవడం మన ఆచరణలోని డొల్లతనాన్ని ఎత్తి చూపుతున్నది. మన నిర్లక్ష్యానికి, ప్రకృతి విధ్వంసానికి నిలువెత్తు సాక్ష్యం లాంటి ఈ కఠోర సత్యాన్ని ప్రపంచ గాలి నాణ్యత నివేదిక (2024) బయటపెట్టింది. మన మాటలకు ఆచరణకు మధ్య ఏ మాత్రం సం బంధం లేదని ఇది తెలియజేస్తున్నది. మనకు గల ఎన్నో భ్రమలను ఈ నివేదిక పటాపంచలు చేసింది. 2024లో మన గాలిలో ధూళికణాల స్థాయి ఘనపు మీటరుకు 50.6 మైక్రో గ్రాములుగా నమోదైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసిన స్థాయి కంటే ఇది పదింతలు పైగా ఉండటం గమనార్హం. స్విట్జర్లాండ్ వాయు నాణ్యతా సాంకేతిక సంస్థ ఐక్యూ ఎయిర్ మార్చి 11న విడుదల చేసిన ఈ నివేదికలో ఇంకా దిగ్భ్రాంతికరమైన అంశాలు ఎన్నో ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో చాద్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, కాంగో తర్వాత ఐదో స్థానంలో భారత్ ఉండటం ఏ రకంగానూ సమర్థనీయం కాదు. ప్రపంచంలోని 100 కాలుష్య భరిత నగరాల్లో 70 భారత్‌కు చెందినవే కావడం అందులో ఒకటి. పైగా అగ్రస్థానంలో ఉన్న నాలుగు నగరాల్లోనూ మనవి నాలుగు నగరాలున్నాయి. ఈశాన్యంలో ఇంకా కాలుష్యం జడలు విప్పుకోలేదని ఇంతవరకు మనం అనుకుంటున్నాం.

మేఘాలయలోని ఓ సరస్సు అడుగు భాగం స్పష్టంగా కనిపించే స్ఫటిక సదృశంగా ఉంటుదని కథలు కథలుగా చెప్పుకొంటారు. కానీ పై నివేదిక ప్రకారం మేఘాలయలోని బిర్నిహాట్ ప్రపంచంలోని అత్యంత కాలుష్యపూరిత నగరాల్లో మొదటిస్థానంలో నిలవడం విస్మయం కలిగిస్తున్నది. అక్కడ వాయుధూళి కణాల స్థాయి 128.2గా నమోదైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన పరిమితి కన్నా 25 రెట్లు అధికమన్న మాట. ఆ తర్వాతి స్థానంలో దేశ రాజధాని ఢిల్లీ నిలిచింది. ఇక్కడ ఆసక్తికరమైన అంశం ఏమంటే భారత్ ధూళి కాలుష్యం విషయంలో సొంత ప్రమాణాలు కలిగి ఉండటం. డబ్ల్యూహెచ్‌వో సిఫారసు చేసిన దానికంటే అది నాలుగింతలుగా ఉండటం ఏమిటి? కాలుష్యంపై ఖాతరులేని తనాన్ని ఇది సూచించడం లేదా? డాటా సేకరణలో ముందంజ సాధించినప్పటికీ ఆచరణలో వెనుకబడిపోవడం జరుగుతున్నదనేది వాస్తవం. జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం వంటి చర్యలు ప్రభుత్వం చేపడుతున్నప్పటికీ వాటి అమల్లో అవకతవకలు, మౌలిక యంత్రాంగం లోటుపాట్ల కారణంగా సవాళ్లు ఎదురవుతున్నాయని నివేదిక పేర్కొనడమే ఇందుకు నిదర్శనం. గ్యాస్ సిలిండర్ విషయమే తీసుకుంటే కట్టెల పొయ్యిలను తగ్గించడానికి ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేపట్టా రు. మొదటిది ఉచితమే కానీ, తదుపరి సిలిండర్లు కొనే స్థోమత లేక చాలామంది గృహిణు లు మళ్లీ కట్టెల పొయ్యి వైపే మొగ్గడం తెలిసిం దే. అలాగని ప్రపంచ దేశాల పరిస్థితి ఏమంత ఆశావహంగా లేదు. 2024లో 17 శాతం నగరాలు మాత్రమే ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితికి లోబడి ధూళికణాలు కలిగి ఉన్నాయి.పసిఫిక్ సముద్రంలో భాగమైన ఆస్ట్రేలియా, బహామాస్, బార్బడోస్, స్తోనియా, గ్రెనాడా, ఐస్‌ల్యాండ్ న్యూజీల్యాండ్ అనే ఏడు ఏషియానియా దేశాలు మాత్రమే ధూళి కణాల విషయంలో ఆరోగ్యకరమైన స్థాయిని కాపాడుకుంటున్నాయని నివేదిక తెలిపింది. కన్ను పసిగట్టలేనంత సూక్ష్మమైన ఈ ధూళికణాలు అత్యంత ప్రమాదకరమైనవి. నిర్మాణ, పారిశ్రామిక కార్యకలాపాలు, శిలాజ ఇంధనాల దహనం వల్ల ఇవి వాతావరణంలోకి విడుదల అవుతాయి. వీటివల్ల మనుషుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుంది. ముఖ్యంగా శ్వాసకోశ సంబంధ వ్యాధులకు ఇవి కారణమవుతాయనేది తెలిసిందే. ఒక అంచనా ప్రకారం 2021లో 81 లక్షల మంది వాయు కాలుష్యం వల్ల ప్రాణాలు కోల్పోయారు. అందులో 58 శాతం మరణాలకు ధూళికణాలే కారణం. దీన్ని కేవలం ప్రాణనష్టం పరంగా మాత్రమే చూడలేం. ఆరోగ్య సంరక్షణ రంగంపై, తద్వారా ఆర్థిక రంగంపై వేసే ప్రభావం అపారమని గుర్తించాలి. ఇప్పుడే కాలుష్యం ఇంతగా ఉంటే రేపటి రోజున పరిస్థితి ఏమిటనేది ఆందోళన కలిగించక మానదు. పై నివేదిక భారత్‌తో సహా ప్రపంచ దేశాలకు ఓ మేలుకొలుపు కావాలి. కాలుష్యం అంతానికి ప్రపంచ దేశాలు దృఢదీక్షతో, చేయీ చేయీ కలిపి సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భావితరాల కోసమైనా ఆ పని చేయకతప్పదు.


మన దేశంలోని నగరాలు కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. పెరుగుతున్న పట్టణీకరణ, పారిశ్రామికీకరణ దేశంలోని చిన్న నగరాలను సైతం కాలుష్య కోరల్లోకి నెట్టేస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఆందోళనకర స్థాయికి చేరింది. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ యంత్రాంగాలు చర్యలు చేపడుతున్నప్పటికీ, దేశంలో పలు నగరాల్లో గాలి నాణ్యత పడిపోవడం ఆందోళనకరంగా మారింది.. మంగళవారం విడుదలైన 2024 ప్రపంచ వాయు నాణ్యత నివేదిక ప్రకారం.. ప్రపంచంలోని టాప్ 20 అత్యంత కాలుష్య నగరాల్లో పదమూడు భారతదేశంలోనే ఉండటం ఆందోళన కలిగిస్తోంది..స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్–2024 నివేదిక సంచలనం సృష్టిస్తోంది. ఈ నివేదిక ప్రకారం అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తర్వాతి స్థానాల్లో ఢిల్లీ, పంజాబ్‌లోని ముల్లన్‌పూర్, ఫరీదాబాద్, లోనీ, న్యూఢిల్లీ, గురుగ్రామ్, గంగానగర్, గ్రేటర్ నోయిడా, భివాడి, ముజఫర్‌నగర్, హనుమాన్‌గఢ్, నోయిడా ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా ఢిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు నివేదిక తెలిపింది. 2023లో ఈ సంస్థ విడుదల చేసిన జాబితాలో ప్రపంచంలోని మూడో అత్యంత కలుషిత వాతావరణ దేశంగా భారత్ నిలవగా.. ప్రస్తుతం విడుదలైన జాబితాలో ఐదో స్థానంలో ఉంది.ఈ కాలుష్యం వల్ల ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు నివేదికలు అంచనా వేశాయి. కాగా.. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతియేటా కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు గతేడాది విడుదలైన లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది.ఈ నివేదికలపై WHO మాజీ ప్రధాన శాస్త్రవేత్త, ఆరోగ్య మంత్రిత్వశాఖ సలహాదారు సౌమ్య స్వామినాథన్ రియాక్ట్ అయ్యారు. కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొన్నిరకాల వాహనాలపై జరిమానాలు విధించడం.. పరిశ్రమలు, నిర్మాణసంస్థలు తగిన నిబంధనలు పాటించడం లాంటి చర్యలతో కాలుష్యాన్ని అరికట్టవచ్చని సౌమ్య స్వామినాథన్ వివరించారు.

# జనసేన పార్టీ మహా ప్రస్థానం



**నేడు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

రాక్షస సైన్యం పై ధర్మ యుద్ధం ప్రకటించి నేటికి దశాబ్దం దాటింది. 2014లో మొదలైన జనసేన ప్రస్థానం, పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుని పుష్కరంలోకి నేడు అడుగుపెడుతుంది. ఒక్కడితో మొదలై వేల, లక్షల కార్యకర్తలను సంపాదించుకుంది. అధికారంలో లేకుండా పది సంవత్సరాలు ఆవిర్భావ సభలు జరిగాయి. ఈసారి, జనసేన అధికారంలోకి వచ్చాక ఇదే మొదటి ఆవిర్భావ దినోత్సవం అవడంతో పిఠాపురంలో అత్యంత వైభవంగా జరపడానికి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. అది ఏ విధంగా జరగబోతుందని ఇటు జనసేన అభిమానులతో పాటు అటు వ్యతిరేక పార్టీలు కూడా ఆతృతగా ఎదురు చూస్తున్నాయి. కమ్యూనిస్టు భావాలతో పెరిగిన కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజలలోకి వెళ్లాలని తాపత్రయ పడుతున్న రోజుల్లో తన అన్నయ్య చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యంతో ఆ కోరిక నెర వేరుతుందని అనుకున్నాడు. కానీ, పరిస్థితుల ప్రభావం వల్ల ప్రజారాజ్యం నిలబడలేక పోయింది. అది కాస్త కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యింది. మూడు సంవత్సరాల తర్వాత మార్చి 14, 2014న పవన్ కళ్యాణ్ తన లక్షలాది అభిమానుల మధ్య జనసేన పార్టీని ప్రకటించాడు. ఒంటరిగా స్థాపించి ఒంటరి గానే పార్టీని నడిపాడు. అడగానికే ప్రతిపక్ష పార్టీ భయపడుతున్న రోజుల్లో, ప్రశ్నించడం కోసం పార్టీ పెట్టాడు. పదండి ముందుకు పదండి తోసుకు పదండి పోదాం పైపై కి అని శ్రీశ్రీ అన్నట్టు




ఎవరు అడ్డగించినా, ఎంత మంది ఆపాలని ప్రయత్నించినా తన అభిమానులను కలుపుకుని పదేళ్ళ సుదీర్ఘ ప్రయాణం చేశాడు. సముద్రం ఒకడి కాళ్ళ దగ్గర కూర్చుని మొరగదు, తుఫాను గొంతు చిత్తం అనదు, పర్వతం ఎవడికీ వొంగి సలాం చేయదు, నేనంతా ఒక పిడికెడు మట్టే కావచ్చు, కానీ కలమెత్తితే ఒక దేశపు జెండాకున్నంత పొగరు ఉంది అని గుంటూరు శేషేంద్ర శర్మ రాసిన పదాలు పవన్ కళ్యాణ్ ను బాగా ప్రభావితం చేశాయి. తన వ్యక్తిత్వంలోనూ, నడవడికలోనూ, ధైర్యంలోనూ ఆ పదాల ప్రభావం కనపడుతుంది. కులాలకి, మతాలకి అతీతంగా, భాషలను గౌరవిస్తూ, సంస్కృతులను కాపాడుకుంటూ, జాతీయవాదంతో, అవినీతిపై రాజీ లేకుండా పోరాటం చేస్తుంది జనసేన. తప్పు చేసిన వాళ్ళని కాపాడటం గాని, సమర్ధించటం గాని చేయదు. అధికారం కోసం ఒకరిని ప్రాధేయపడదు. ఎక్కడికైనా స్వతహాగా ఉంటూ ప్రశ్నిస్తూ, పోరాటం చేస్తుంది. లక్షలాది మందికి ఇష్టం అయిన తమ అభిమాన నటుడుని పార్టీ పెట్టిన తరువాత జనసేనాని అని అభిమానులు ప్రేమగా పిలిచారు. ఆయన కోసం స్వతహాగా వచ్చి కష్ట పడుతున్నారు. మందు కోసమో విందు కోసమో వచ్చే వాళ్ళు జనసేన లో ఉండరు. అలాంటి వారికి స్థానం ఉండదు. అంతటి పారదర్శకత లేకపోతే ఇతర పార్టీలకి జనసేనకి తేడా ఉండదు. ఎంత దూరం అయినా, ఎంత కష్టంగా ఉన్నా అభిమానులు, కార్యకర్తలు ఎండా వానా తేడా లేకుండా ఆయన వెంట తిరిగారు. జనసేనాని చేసిన నైతిక సమరంలో అభిమానులు ఆయుధాలు అయ్యారు. జనసేనాని ఉద్యమ సింహంలా ముందుకు పోతుంటే, అభిమానులు వెనకాలే తోడుగా నడిచారు. జనసేనాని రచించుకున్న విప్లవ గీతాల్లో అభిమానులు అక్షరాలు అయ్యారు, విప్లవ దారుల్లో వెలిగే జ్యోతులు అయ్యారు. వొంటరిగా ఉన్నామనే ఆలోచనే రాకుండా వెన్నంటే ఉన్న అభిమానులను చూసి జనసేనాని చాలా సందర్భాలలో వాళ్ళ గురించి గొప్పగా చెప్పాడు. ఎంత గొప్ప మహత్కార్యం చేసుంటే ఇంతటి గొప్ప అభిమానులు దొరుకుతారు. ఇపుడు వాళ్ళు అభిమానులు మాత్రమే కాదు, సైనికులు కూడా.

రెండు సార్లు ఓడిపోయినా పార్టీ నడవడం ఆగలేదు. తన వెనక ఉన్న అభిమానులు ఒక్కరు కూడా వదిలి పోలేదు. పార్టీ తన సిద్దాంతాలను మార్చుకోలేదు. ఎవరి సహాయం లేకుండా ఎటు నుంచి డబ్బు రాకుండా పార్టీని నడపటం అంటే మామూలు విషయం కాదు. పైగా స్వంత డబ్బుని సహాయం ఉన్న వాళ్ళకి ఇస్తూ పోయింది. అధికారంలో ఉన్నపుడు ప్రభుత్వం సొమ్ము ఖర్చు పెట్టడం పెద్ద విశేషం ఏమి కాదు. అధికారంలో లేకపోయినా తాను సంపాదించిన డబ్బుని పంచి పెట్టడం ఖచ్చితంగా గొప్ప విషయమే. పవన కళ్యాణ్ ఆ విషయంలో మహానుభావుడు, కలియుగ కర్ణుడు. ఆయన చేసిన సహాయాలు అన్ని ఇన్నీ కాదు. తెలిసినవి కొన్నే, తెలియనివి చాలా ఉన్నాయి. కురుక్షేత్రాన్ని ఏ విధంగా అయితే శ్రీ కృష్ణుడు ముందు ఉండి ముగించాడో, అదే యుక్తితో, ధర్మంతో పదేళ్లుగా పాతుకు పోయిన ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ కూకటి వేళ్ళతో సహ పెకిలించి కూల దోశాడు. ఓడిపోయాడు అనే వాళ్ళ నోటితోనే పవన్ కళ్యాణ్ వల్లే ఓడిపోయాం అనిపించే స్థాయికి ఎదిగాడు. ఒంటరిగా ఏమి చేయలేడు అనే వాళ్ళ నోటితోనే పవన్ కళ్యాణ్ వల్లే గెలిచాము అనిపించే స్థాయికి ఎదిగారు. ఇదే కదా విజయం అంటే. ఇదే కదా గెలుపు అంటే. భారతదేశంతో పాటు విదేశాల్లో కూడా పవన్ కళ్యాణ్ పేరు మారు మ్రోగి పోయింది. 2024 ఎన్నికల్లో అతని పాత్ర అలాంటిది. ఎవరూ ఊహించలేదు జనసేన పార్టీ గెలుస్తుందని. వందకు వంద శాతం స్థానాలు గెలిచి చరిత్రలో ఎపుడూ జరగని విధంగా విజయాన్ని సొంతం చేసుకుంది. తాను గెలవడంతో పాటు ఇతరులను కూడా గెలిపించాడు. అదే అసలైన నాయకుడి లక్షణం, నాయకత్వ లక్షణం. ఇది అందరూ ఒప్పుకున్న సత్యం.

**రామ్ సంకుల – రీసెర్చ్ అనలిస్ట్**
**అశ్వారావుపేట, సెల్: 9603939033**

# నిన్నటి నుంచి నేర్చుకో, ఈరోజు జీవించు, రేపటిని ఆశించు





**నేడు ' పై ', ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జన్మ దినోత్సవం సందర్భంగా...**

వృత్తాకారంలో ఉన్న చక్రం కనుగొన్న తరువాత మానవ పురోగతిలో మార్పులు చాలా వేగంగా చేసుకున్నాయి. ఐతే ఈ వృత్తానికి సంబంధించిన ఒక విలువను ఇప్పటికీ కనుగొన లేకపోతున్నాం. అదే ' పై ' అనే సంఖ్య. వృత్తం చుట్టకొలతను వృత్త పరిధి అంటారు. వృత్త పరిధి, వ్యాసాల నిష్పత్తిని ' పై ' అని పిలుస్తారు. ఈ విలువ స్థిరంగా ఉంటూ అంతమూ కాదు, అలాగని ఆవర్తనం కాదు. గణితంలో ఇటువంటి సంఖ్యలను ' కరణీయ సంఖ్యలు ' అని అంటారు. కంప్యూటర్ల సహాయంతో దీని విలువను ట్రిలియన్ దశాంశ స్థానాలకు లెక్కించారు. కానీ ఇది అంతమూ లేదా ఆవర్తనం కాలేదు. గణితంలో సౌలభ్యం కోసం ' పై ' విలువను సుమారుగా 3.14 గా తీసుకుంటారు. అందుకే ' మార్చ్ పద్నాలుగు ' ను ' పై ' దినంగా తీసుకుంటారు. ప్రతి సంవత్సరం మార్చి 14న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడే ఒక అంతర్జాతీయ కార్యక్రమం. ' పై ' అనేది గణిత ఔత్సాహికుల అనంతమైన అంకెలను పఠించడానికి ఒక వార్షిక అవకాశం. ఇది వినోదం, విద్యను మిళితం చేసే రోజు. 3,1,4 ' పై ' మొదటి మూడు ముఖ్యమైన అంకెలు కాబట్టి మార్చి 14 ను ' పై ' దినంగా తీసుకుంటారు. ఈ సంఖ్య గణిత సూత్రాలలో, జ్యామితి, భౌతిక శాస్త్రం, ఖగోళ శాస్త్రం, ఇంజనీరింగ్లో దాదాపు ప్రతి గణనలో పై ప్రాథమిక పాత్రను పోషిస్తూ వివిధ అనువర్తనాలను కలిగి ఉంది.

**' పై ' దినం చరిత్ర:**

అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త లారీ షా 1988లో శాన్ ఫ్రాన్సిస్కో ఎక్స్‌ప్లోరేటోరియంలో మొదటి దినోత్సవాన్ని నిర్వహించారు. 2009లో యుఎస్ ప్రతినిధుల సభ మార్చి 14ని నేషనల్ పై డేగా గుర్తించడానికి తీర్మానాన్ని ఆమోదించింది. ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 2019 నవంబర్‌లో జరిగిన 40వ సర్వసభ్య సమావేశంలో పై దినోత్సవాన్ని (మార్చి 14) అంతర్జాతీయ గణిత






దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది.

**ప్రసిద్ధ శాస్త్రవేత్త జన్మదినం:**

కాకతాళీయంగా ఈ రోజు ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త జన్మ దినం. ' తెలివితేటలకు నిజమైన సంకేతం జ్ఞానం కాదు! ఊహ! నిన్నటి నుంచి నేర్చుకో, ఈరోజు జీవించు, రేపటిని ఆశించు. అంతే తప్ప ప్రశ్నించడం మాత్రం ఆపకండి. జీవితం సైకిల్ తొక్కడం లాంటిది, బ్యాలెన్సుగా ఉండడానికి కదులుతూ ఉండాలి.' అని ఆయన తెలిపారు. ఈయన చిన్నప్పుడు మాట్లాడటం నేర్చుకోవడంలో కూడా చాలా ఇబ్బందిపడి తల్లిదండ్రులుకి ఆందోళన కలిగించి, యువకునిగా ఉన్నప్పుడు భౌతికశాస్త్రంలో శతాబ్దాల నాటి నుండి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సాధించి, అప్పటి శాస్త్రవేత్తలకు కూడా తన సిద్ధాంతాలతో ఆశ్చర్యపరిచిన ఓ ప్రపంచ మేధావి, భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. ఆయనే ' ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ' ఇంత వరకూ అంతటి తెలివైన వ్యక్తి పుట్టలేదు. ఐన్‌స్టీన్ 1879 మార్చి 14న జర్మనీలోని ఉల్మ్‌లో జన్మించారు. 1895లో స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. పదిహేడు ఏళ్ల వయస్సులో స్విస్ ఫెడరల్ పాలిటెక్నిక్ స్కూల్‌లో గణితం, భౌతిక శాస్త్రంలో డిప్లమాలో చేరి 1901లో పూర్తి చేసి స్విస్ పౌరసత్వం పొందారు. అక్కడ చాలా నెలలగా నిరుద్యోగిగా ఉన్నారు. చాలా కష్టమైన ఆర్థిక పరిస్థితిని అనుభవించారు. 1902లో బెర్న్ పేటెంట్ కార్యాలయంలో ఉద్యోగం పొందాదరు. అక్కడ చదవడానికి తగినంత ఖాళీ సమయం దొరికింది. ఆయన జీవితంలో 1905 సంవత్సరం ముఖ్యమైనది. ఎందుకంటే ఈ సంవత్సరంలోనే అతను భౌతిక శాస్త్రంలో నాలుగు విప్లవాత్మక పత్రాలను సమర్పించారు. అవి 'ఫోటోఎలెక్ట్రిక్ ప్రభావం, బ్రౌనియన్ చలనం, ద్రవ్యరాశి శక్తి సమానత్వం, ప్రత్యేక సాపేక్షత సిద్ధాంతాలు.' జ్యూరిచ్ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డిని పొందారు. 1916 నుండి 1918 వరకు జర్మన్ ఫిజికల్ సొసైటీకి అధ్యక్షుడిగా పనిచేశారు. 1922లో సైద్ధాంతిక భౌతికశాస్త్రంలో ఫోటోఎలెక్ట్రిక్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని కనుగొన్నందుకు గానూ 1921లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. అంతకంటే ఆయనకు ప్రపంచంలోనే ఒక ప్రసిద్ధ వ్యక్తిగా నిలబెట్టింది ' సాపేక్ష సిద్ధాంతం '. ప్రత్యేక సాపేక్షత, సాధారణ సాపేక్షత సిద్ధాంతాలతో ఐన్‌స్టీన్ మునుపటి భౌతిక సిద్ధాంతాలకు అంతర్లీనంగా ఉన్న అనేక ఊహలను పొందుపరిచారు. ఇంకా క్వాంటం మెకానిక్స్‌తో పాటు ఆధునిక భౌతిక శాస్త్రంలో దీని ఉపయోగాలు ఉన్నాయి. ప్రత్యేకించి సాపేక్షత విశ్వ ప్రక్రియలను, విశ్వ జ్యామితిని అర్థం చేసుకోవడానికి ఆధారాన్ని అందించింది. ఇప్పటికీ దీనిని అర్థం చేసుకోలేక పోతున్నారు అంటే ఇది ప్రత్యేకమైనదో ! 1933లో హిట్లర్ జర్మనీలో అధికారంలోకి వచ్చాక అమెరికా వెళ్ళారు. అతను జ్యూయిష్ జాతికి చెందినందున తిరిగి జర్మనీ వెళ్ళలేదు. అమెరికాలో బెర్లిన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్లో ఆచార్యునిగా పనిచేశారు. 1940లో అమెరికన్ పౌరసత్వం లభించడంతో అక్కడే స్థిరపడిపోయారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా అత్యంత శక్తివంతమైన బాంబులపై పరిశోధన జరుగుతోందనీ, ఇది అణుబాంబు తయారీకి దారితీస్తుందని వివరిస్తూ అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి. రూసెవెల్ట్ కు ఉత్తరం రాశారు. కొత్తగా కనుగొన్న అణుబాంబు ప్రయోగానికి తాను పూర్తి వ్యతిరేకమనీ స్పష్టంచేశారు. అణు ఆయుధాలను ఉపయోగించకూడదంటూ బ్రిటన్ కు చెందిన తత్త్వవేత్త బెర్ట్రాండ్ రుసెల్ తో కలసి రుసెల్–ఐన్‌స్టీన్ మానిఫెస్టోపై సంతకం చేశారు.

**ఇతర సిద్ధాంతాలు:**

అవగాడ్రో సంఖ్యపై ఐన్‌స్టీన్ చేసిన పని ఆవర్తన పట్టికలోని ప్రతి మూలకానికి పరమాణు, మోలార్ ద్రవ్యరాశిని నిర్ణయించడానికి పునాది వేసింది. బ్రౌనియన్ చలనం ఐన్‌స్టీన్ యొక్క మరో ముఖ్యమైన సిద్ధాంతం. ఇది ద్రవం లేదా వాయువులోని కణాల యాదృచ్ఛిక కదలికను వివరిస్తుంది. ఈ సిద్ధాంతం అణువులు, పరమాణువుల ఉనికిని నిరూపించడంలో కీలకపాత్ర పోషించింది. 1905లో ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన ఫోటోఎలెక్ట్రిక్ ప్రభావం అనేది విద్యుదయస్కాంత వికిరణాలను గ్రహించినప్పుడు పదార్థం విద్యుత్ చార్జ్ చేయబడిన కణాలను విడుదల చేసే ఒక దృగ్విషయం. లోహపు పలకపై కాంతి పడినప్పుడు వాటి నుండి వెలువడే ఎలక్ట్రాన్‌లను ఫోటోఎలక్ట్రాన్‌లు అంటారు.

ఐన్‌స్టీన్ 300కు పైగా శాస్త్రీయ పత్రికలు, 150 శాస్త్రీయేతర పత్రికలు ప్రచురించారు. డిసెంబరు 2014న విశ్వవిద్యాలయాల్లోని ఐన్‌స్టీన్ కు చెందిన 30,000 శాస్త్రీయ పత్రాలను విడుదల చేసారు. చాలా రంగాల్లో అతను చేసిన కృషికి తెలివితేటలకు అతను పేరు మారుపేరుగా మారింది.1955 ఏప్రిల్ 17 న ఐన్‌స్టీన్ ఉదర బృహద్ధమని సంబంధ చీలిక వలన అంతర్గత రక్తస్రావం సంభవించింది. ఆయన ఐన్‌స్టీన్ శస్త్రచికిత్సను తిరస్కరించారు, " నేను కోరుకున్నప్పుడు నేను వెళ్లాలనుకుంటున్నాను. జీవితాన్ని కృత్రిమంగా పొడిగించడం నాకు ఇష్టం లేదు. నేను నా వాటాను చేసాను, వెళ్ళడానికి సమయం ఆసన్నమైంది." అని చెప్పిన మరుసటి రోజు ఉదయం 76 సంవత్సరాల వయస్సులో ప్రిన్స్టన్ ఆసుపత్రిలో మరణించారు. చనిపోయేంతవరకూ న్యూజెర్సీలోని ప్రిన్స్ టన్ ఇన్స్టిట్యూట్ ఫర్ అడ్వాన్సెడ్ స్టడీ సంస్థలో పనిచేశారు.

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**

## హెూలీ పండుగ రోజున మీనరాశిలోకి సూర్యుడు.. ఈ మూడు రాశుల వారికి జాక్‌పాట్..!

భక్తి



ప్రత్యక్షదైవం సూర్య భగవానుడు ప్రతి మాసం ఒక్కో రాశిలోకి ప్రవేశిస్తుంటాడు. తప్పనిసరిగా ఏడాదిలో 12 రాశుల్లోకి వెళ్లి వస్తుంటాడు. అందుకే జ్యోతిషశాస్త్రంలో సూర్యుడికి విశేష స్థానమే ఉన్నది. జ్యోతిషశాస్త్రం ప్రకారం.. సూర్యగ్రహం గౌరవం, ఆనందం, శ్రేయస్సుకు సూచికగా భావిస్తుంటారు. ఈ క్రమంలో ఈ గ్రహం ఒక రాశి నుంచి మరొక రాశిలోకి ప్రవేశించే సమయంలో.. కొన్ని రాశులపై ప్రభావం పడుతుంటుంది. ఈ నెల 15న సూర్యుడు మీనరాశిలోకి ప్రవేశించనున్నాడు. దాని కారణంగా మూడురాశుల వారికి శుభ ఫలితాలను ఇవ్వనున్నాడని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. ఇంతకీ ఆ రాశులేంటో ఓసారి తెలుసుకుందాం రండి..!

మీన రాశి : సూర్యుడి సంచారం వల్ల మీనరాశి వారికి అనుకూల ఫలితాలు ఉండనున్నాయి. ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు శుభవార్తలు వినే అవకాశాలున్నాయి. పెళ్లికాని వారికి అనుకూలమైన సమయం. పెళ్లికి ప్రతిపాదనలు వచ్చే సూచనలున్నాయి. కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లివిరియనున్నారు. మీనరాశిలో జన్మించిన వారంతా ఈ సమయంలో కష్టపడితే అద్భుతమైన ఫలితాలను పొందుతారు. ముఖ్యంగా భాగస్వామ్య వ్యాపారాలు చేస్తున్న వారికి ఈ సమయం ఎంతో అనుకూలంగా ఉండనున్నది. వీరికి సమాజంలో ప్రశంసలు పొందుతారు.

ధనస్సు రాశి : సూర్యుడి సంచారంతో ధనస్సు రాశి వారికి సైతం శుభ ఫలితాలున్నాయి. ఆకస్మిక ఆర్థిక లాభాలను పొందుతారు. కొత్త ఇంటితో పాటు వాహనాలను కొనుగోలు చేసేందుకు అవకాశాలున్నాయి. పూర్వీకుల నుంచి ఆస్తుల విషయంలో శుభవార్తలు వింటారు. ధనస్సు రాశిలో పుట్టిన వారికి.. మీనరాశిలోకి సూర్యుడి ప్రవేశం కారణంగా అత్తామామల మధ్య సంబంధాలు మరింత బలపడుతాయి. ఫలితంగా కొద్దికాలంగా ఇబ్బందిపెడుతున్న చిన్న చిన్న సమస్యలు తొలగిపోతాయి. విద్యార్థులకు అనుకూలమైన సమయం. ఇప్పుడు పోటీ పరీక్షలకు హాజరవుతే అద్భుతమైన ఫలితాలు కలుగుతాయి.

మిథున రాశి : ఈ రాశి వారికి కూడా సూర్యుడి సంచారంతో అద్భుతమైన ప్రయోజనాలున్నాయి. నిరుద్యోగులు ఎట్టకేలకు శుభవార్త వింటారు. ఎన్నోరోజులుగా ఎదురుచూస్తున్న ఉద్యోగం కల నెరవేరుతుంది. ఇక విదేశాలకు వెళ్లాలని కోరుకుంటున్న వారి.. కల సైతం సాకారముతుంది. వ్యాపారాల్లో జాగ్రత్తగా ఆలోచించి పెట్టుబడులు పెడితే.. మంచి లాభాలను పొందగలుగుతారు.

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 | హైదరాబాద్ శుక్రవారం 14, మార్చి,


ఎరుపు అన్ని వర్ణాల కన్నా ఎక్కువగా ఉత్తేజాన్నిస్తుంది. ఉత్సాహభరితమైనది ఏదైనా ఎరుపు రంగులో ఉంటుంది. ఎరుపు ప్రేమకు చిహ్నం.

నీలం రంగు అన్నిటినీ తనలో కలుపుకొనే తత్త్వం గలది. మన అవగాహనకు మించినది ఏదైనా, సాధారణంగా నీలం రంగులో ఉంటుంది. అది సముద్రం అయినా, ఆకాశం అయినా సరే.

ఆధ్యాత్మిక మార్గంలో నడిచే వ్యక్తులు నారింజ రంగును ఎంచుకుంటారు. యోగసాధనలో ఆజ్ఞా చక్రం కదులుతున్నప్పుడు, అది నారింజ రంగులో



ఉంటుంది. ఈ వర్ణం త్యాగాన్ని సూచిస్తుంది.

శరీరంలో అత్యంత ప్రాథమిక చక్రమైన మూలాధారం వర్ణం పసుపు.

పసుపు-నీలం నుంచి జనించేది ఆకుపచ్చ. హరిత వర్ణం ప్రశాంతమైన మనసుతో స్పష్టతను అందిస్తుంది. పచ్చ.. వృద్ధి, పునరుద్ధరణ, శాంతిని తెలియజేస్తుంది.

తెలుపు నుంచే అన్ని రంగులూ ఉద్భవిస్తాయి. వాన వెలిశాక ఆకాశంలో ఏర్పడే హరివిల్లు పుట్టేది సూర్యుడి తెల్లని కిరణం నుంచే! తెలుపు పవిత్రతను, శాంతిని, స్వచ్ఛతను తెలుపుతుంది.

# హోలీ సంబరాలు





హోలీ పండుగ ముందు రోజు కాముని దహనం చేస్తారు. ఈ విధానం హోలీ ముందురోజు చలిమంటలు వేయడానికి కూడా పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. ఈ పండుగ యొక్క ప్రధాన ఘట్టం మండుచున్న హోలీ మంటలు లేదా హోలీక. అంతేకాక కొందరి ఉద్దేశ్యం ప్రకారం రాక్షసి హోలిక, హోలక మరియు రాక్షసుల దహనం లేదా మదన్‌ను దహనం అని సంప్రదాయ హోలీ మంటల మూలాన్ని తెలుపుతాయి. హిందూ పురాణాల ప్రకారం భక్త ప్రహ్లాదున్ని చంపడానికి ప్రయత్నం చేసిన హిరణ్యకశ్యపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి దహనానికి సంకేతంగా సంప్రదాయ భోగి మంటలను నిర్వహిస్తారు. ఎలాగంటే విజయదశమి రోజున రావణుడిని ప్రతిమను దహనం చేసినట్లుగా ఈ పండుగ రోజు కూడా ప్రతిమను దహనం చేస్తారు, ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో రాక్షసుల పరాక్రమం హోలిక దహనంతో అంతమయిందని దీని అర్థం, బ్రజ ప్రాంతాలలో, కర్రలను కుప్పగా పోగు చేసి ప్రజలు ఎక్కువగా తిరిగే కూడళ్ళలో లేదా వీధి చివరలో ప్రతిమలను దహనం చేస్తారు. సంప్రదాయమైన పూజలు అయిన తరువాత ప్రజలు మంటలకు ప్రదక్షిణ లు చేస్తారు. తరువాత రోజు ఈ విజయాన్ని దుల్‌హెండి రోజుగా ఘనంగా జరపుకొంటారు.

హోలీ విశ్వవ్యాప్తంగా ప్రకాశించే రంగుల పండుగ. ఈ పండుగ రోజున, తేజం యొక్క వివిధ తరంగాలు విశ్వవ్యాప్తంగా ప్రకాశిస్తాయి. అక్కడ వివిధ రకాల రంగుల ఉత్పత్తి అయ్యి వృద్ధిపొంది , వాతావరణంలో ధాతువు పూర్తి సంపూర్ణ ధర్మాన్ని కలిగి ఉంటాయి. ఇదే ఈ పండుగ విశేషం. పురాణ కథలతో పాటుగా హోలీ పండుగ వెనుక మరో పరమార్థం ఉంది. హోలీ పాడుగాను వసంత ఋతువు ఆగమనంగా పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఇది చలికాలం తొలగిపొఇ ఎండాకాలం ఆరంభానికి నాంది ప్రస్థావన వంటిది. హోలీ పండుగను సాధారణంగా "ఫాల్గుణి పూర్ణిమ" నాడు జరుపుకుంటారు. ఇలా ఒక ఋతువు వెళ్ళి మరో ఋతువు వచ్చే సమయంలో ముఖ్యంగా శీతాకాలం 'చలి' వెళ్ళిపోయి ఎండాకాలం 'వేడి' వచ్చే సమయంలో ఉష్ణోగ్రతల తేడావల్ల చర్మం చిట్లుతుంది. రంగులు ఆ చిట్లటం వల్ల కలిగే చికాకును తగ్గిస్తాయి.

వైష్ణవములో, రాక్షసులకు రాజైన హిరణ్యకశ్యపుడు, చాలా కాలం తపస్సు చేసి, తనను చంపడం ఇతరులకు దాదాపుగా అసాధ్యమయ్యేలా బ్రహ్మచే వరం పొందాడు. ఇతడిని "పగలు లేదా రాత్రి సమయంలో, ఇంటి లోపల లేదా బయట, భూమిపైన లేదా ఆకాశంలో, మనుషుల వలన, జంతువుల వలన, అస్త్రములు, శస్త్రములచే చావు లేకుండా వరాన్ని పొందాడు. దానితో అతడికి దురహంకారం పెరిగి, స్వర్గం మరియు భూమిపై దాడి చేశాడు. ప్రజలు దేవుళ్ళని ఆరాధించడం మాని, తనను మాత్రమే పూజించాలని ఆజ్ఞాపించాడు. దీనికి విరుద్ధంగా, హిరణ్యకశ్యపుడి సొంత పుత్రుడైన ప్రహ్లాదుడు, భగవంతుడైన విష్ణువుకు భక్తుడు. హిరణ్యకశ్యపుడు పలు మార్లు బెదిరించినప్పటికి, ప్రహ్లాదుడు భగవంతుడైన విష్ణువుని ప్రార్థించేవాడు. ఇతడి నోటిలో విషం పోస్తే, అది అమృతంగా మారింది. ఏనుగులచే తొక్కించమని ఆదేశించినా అతనికి ఎటువంటి హాని జరగలేదు. ఆకలితో ఉన్న విష సర్పాలున్న గదిలో ఉంచినప్పటికీ జీవించ గలిగాడు. హిరణ్యకశ్యపుడు తన కొడుకును చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరిగా, ప్రహ్లాదుడిని హిరణ్యకశ్యపుడి యొక్క సోదరి అయిన హోలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు, ఎందుకంటే మంటల నుండి రక్షించే శాలువాను ఆమె ధరించడం వలన ఆమెకి ఎలాంటి హాని జరగదు. ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి, తనను రక్షించమని విష్ణువును వేడుకుంటాడు. మంటలు మొదలైనప్పుడు అందరూ చూస్తుండగానే హోలిక శాలువా ఎగిరి పోవడం వలన ఆమె దహనం అవుతుంది ఆ శాలువా ప్రహ్లాదుడిని కప్పడం వలన అతడికి ఎటువంటి హాని జరగదు. హోలిక మంటల్లో కాలిపోవటం వల్ల మనం హోలీను జరుపుకుంటున్నాము. భగవంతుడైన విష్ణువు నరసింహ అవతారంలో (సగం మనిషి మరియు సగం సింహం) వచ్చి హిరణ్యకశ్యపుడిని సంధ్యా సమయంలో (పగలు లేదా రాత్రి కాని) అతని ఇంటి గడప మెట్లపై (లోపల లేదా ఇంటి బయట కాదు) తన ఒడిలో కూర్చోబెట్టుకొని (ఆకాశంలో లేదా భూమి పైన కాదు) తన యొక్క పంజాతో చీల్చి చెండాడినాడు (అస్త్రాలు లేదా శస్త్రాలచే కాకుండా).

రాధ మరియు గోపికల హోలీ :

ఈ పండుగను భగవంతుడైన కృష్ణుడి పెరిగిన ప్రాంతాలైన మథుర బృందావనంలలో 16 రోజులపాటు ఘనంగా జరుపుకొంటారు (ప్రతి సంవత్సరం రంగపంచమి రోజున భగవంతుడైన కృష్ణుడికి రాధపై ఉన్న ప్రేమను కొనియాడతారు). భగవంతుడైన కృష్ణుడు గోపికలతో తన చేష్టల ద్వారా ఈ పండుగ ప్రసిద్ధికెక్కేలా చేశాడని నమ్ముతారు. కృష్ణుడు తన తల్లితో అతని యొక్క నల్లని శరీర రంగు మరియు రాధ యొక్క శరీర రంగు మధ్య వ్యత్యాసం గురించి ఫిర్యాదు చేశాడని నమ్ముతారు. కృష్ణుడి తల్లి రాధ ముఖానికి రంగు పూయాలని నిర్ణయించుకుంది. అధికారికంగా ఈ ఉత్సవాలు వసంతఋతువులో అంటే ప్రేమ వికసించే మాసంలో జరుపుకుంటారు.

హోలీ పుట్టుక వివరాల గురించి వేరొక కథ ఉంది. ఈ కథ ప్రేమ దేవుడైన కామదేవుడు గురించి తెలుపుతుంది. పార్వతి శివుణ్ణి పెళ్లి చేసుకోవడానికి సహాయంగా శివుని తపస్సును భంగపరచడానికి అతనిపై పూల బాణం వదిలిన కామదేవుని శరీరాన్ని శివుడు నాశనం చేసాడు. తరువాత శివుడు, తన త్రినేత్రాన్ని తెరిచి, కామదేవుని శరీరాన్ని బూడిద చేశాడు. కామదేవుని భార్య రతి కోరికమేరకు శివుడు కామదేవుడిని మళ్ళీ బ్రతికిస్తాడు కానీ భౌతిక కామం కంటే నిజమైన ఉద్రేక పూరిత ప్రేమ ఆధ్యాత్మికతను తెలియజేసే మానసిక ప్రతిరూపంగా మాత్రమే బ్రతికిస్తాడు. ఈ సంఘటన వలన హోలీ రోజున భోగి మంటలు వేసి ఘనంగా జరుపుకొంటారు.



దేశంలో వివిధ ప్రాంతా ల్లో హోలీ వేడుకలు...

**ఒరిస్సా :**

ఒరిస్సాలోని జగన్నాథ, పూరీ ఆలయాలలో కృష్ణుడు, రాధ విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు జరిపించి ఆ తరువాత వేడుకలు ప్రారంభిస్తారు.

**గుజరాత్ :**

గుజరాత్ లో ఈ పండగను అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా మంటలు వేసి దాని చుట్టూ చేరి నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ ఆనందిస్తారు. అందరూ పెద్ద మైదానం లాంటి ప్రదేశం వద్ద గుమికూడి సామూహికంగా కూడా మంటలు వేస్తారు. ఈ మంటల్లో ఇంట్లో ఉన్న పాత చెక్కసామానులన్నీ తీసుకొచ్చి వేస్తారు.

మహారాష్ట్ర :

మహారాష్ట్రలో హోలీక దిష్టిబొమ్మను దహనం చేస్తారు. హోలీ వేడుకకు ఒక వారం ముందు యవకులు ఇంటింటికి తిరిగి పాత చెక్క సామానులు సేకరిస్తారు. ఉదయం వేసిన

మంటలు సాయంత్రం దాకా మండుతూనే ఉంటాయి. అంత పెద్ద ఎత్తున మంటలు వేస్తారు. ఈ మంటలకు ప్రత్యేకంగా చేసిన స్వీట్లను నైవేద్యంగా సమర్పిస్తారు.

**మణిపూర్ :**

మణిపూర్ లో ఓ ఆచారం ఉంది. మగపిల్లలు ఆడపిల్లలకు డబ్బులు ఇస్తేనే ఆడపిల్లలు వారి మీద రంగులు చల్లుతారు. రాత్రి సమయంలో చిన్నాపెద్దా అందరూ కలిసి ఒక చోట చేరి మంటల చుట్టూ తిరుగుతూ నృత్యం చేస్తారు. ఇక్కడ వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. చివరిరోజు కృష్ణుడి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారు.

**కాశ్మీర్ :**

సైనికుల పహారాలో, తుపాకుల చప్పళ్ళతో ఉద్రిక్తంగా ఉండే అందాల కాశ్మీర్ లో సైనికులతో సహా అందరూ హోలీ ఉత్సవాలలో పాల్గొంటారు. ఆటపాటలతో రంగు నీటిని ఒకరిమీద మరొకరు చల్లుకుంటారు. ఉత్తర ప్రదేశ్ :

**లఠ్ మార్ హోలీ**

ఉత్తర ప్రదేశ్ లోని మధురకు దగ్గరగా ఉన్న బర్సన అనే ఊళ్ళో హోలీని వెరైటీగా జరుపుకుంటారు. అక్కడ హోలీ సందర్భంగా మహిళలు మగవారిని లాఠీలతో పిచ్చ కొట్టుడు కొడతారన్న మాట. దీన్నే వారు లఠ్ మార్ హోలీ అని ముద్దుగా పిలుచుకుంటారు. లఠ్ అంటే లాఠీ అని అర్థమట. దీనికి ఓ ప్రత్యేక కారణముంది. పురాణ కాలములో చిలిపి క్రిష్ణుడు, తనకెంతో ఇష్టమైన రాధ గ్రామానికి వచ్చి, అక్కడ ఆమెను, ఆమె స్నేహితురాళ్ళను ఆటపట్టించాడట. దీనిని తప్పుగా భావించిన ఆ గ్రామం మహిళలు, కర్రలతో క్రిష్ణయ్యను వెంట తరిమారట. అప్పటినుండి, ఈ పండగ ఇలా జరుపుకోవాడం జరుగుతోంది. పక్కనే ఉన్న క్రిష్ణుడి గ్రామం, నంద్‌గావ్ నుండి మగవారు హోలీ ఆడడానికి ఈ గ్రామం రావడం, హుషారుగా హోలీ పాటలు పాడడం, ఆడవారిని రెచ్చగొట్టడం వారిచేతిలో లాఠీ దెబ్బలు తినడం ఆనవాయితీ అన్న మాట. కాకపోతే, ఆడ వారు కొట్టే దెబ్బలను వారు ఢాలు వంటి దానిని ఉపయోగించి తప్పించుకోవచ్చు. ఆడ వారు కూడా వారిని ఢాలు మీదనే ఎక్కువగా కొడ˘తారు. ఈ హోలీకి అక్కడ ఒక నెల రోజుల ముందు నుండే ప్రిపరేషన్ జరుగుతుంది. అత్తలు తమ కోడళ్ళకు ఆ నెల రోజు మంచి పౌష్టిక ఆహారం పెడతారట, బాగా కొట్టడానికి. ఇక్కడ కొట్టడం అనేది వారిని గాయపరచడానికి కాదు, వారి పట్ల తమ ప్రేమను చెప్పడానికి మాత్రమే అని చెబుతారు గ్రామస్తులు. ఇలాంటిదే మరో హోలీ హర్యానాలో జరుగుతుంది. దాని పేరు "కరోర్ మార్" హోలీ. ఇక్కడ వదినలు (మరదళ్ళూ కూడానేమో) మరిదిని (బావను కూడా అని నా అనుకోలు) పిచ్చ కొట్టుడు కొట్టడం స్పెషాలిటీ. సంవత్సరమంతా వారు తమ మీద వేసిన జోకులకూ సెటైర్లకూ, టీజింగులకు ఆరోజు కసి తీర్చుకుంటారన్న మాట. ఇది కేవలం కుటుంబమంతా తమ విభేదాలను మర్చిపోయి, కలిసి మెలసి జీవించడనికి చేసుకునే పండగ అని, ఇది అనాదిగా వస్తున్న సాంప్రదాయమనీ చెబుతున్నారు. విశేషమేమిటంటే, లాఠ్ మార్ హోలీ లా ఇక్కడ మగవారు ఢాలు లాంటివి తెచ్చుకోరు, ఆదవారు కూడా కేవలం దెబ్బలు తగలకుండ కొట్టడం అనే కాన్సెప్టును ఫాలో అవ్వరు. ఏది దొరికితే అది అడ్డుపెట్టుకొని తప్పించుకోవాలి, లేదా తన్నులు తినాలి.


## నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..






**న్యూఢిల్లీ-నవభూమి:**దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 74వేల పాయింట్లకు పడిపోయింది. ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలన్నీ ప్రారంభంలోనే లాభాలను కోల్పోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 74,392.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401.11 గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 73,770.59 పాయింట్లకు చేరింది. చివరకు 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 తగ్గి.. 22,397.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. %దాదాపు 1,463 షేర్లు పెరగ్గా.. 2,348 షేర్లు పతనమైంది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందాల్కో ఇండస్ట్రీస్ నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా, ఎన్‌టీపీసీ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, ఐటీ, మెటల్, మీడియా, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.

## హోలీ రోజు బ్యాంకులకు సెలవు ఉందా.. ఈ వారం 4 రోజులు బ్యాంకులు బంద్..




**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో ఈరోజు, రేపు (మార్చి 14న) హోలీ పండుగ సందర్భంగా పలు చోట్ల బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. అయితే ఈరోజు ఏ ప్రాంతాల్లో హాలుడే ఉంది. ఎక్కడ పనిచేస్తాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో సెలవులు ఉండగా, మరికొన్ని చోట్ల మాత్రం బ్యాంకులు పనిచేస్తాయి.

మార్చి 13: హోలిక దహన్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన సెలవుల షెడ్యూల్ ప్రకారం మార్చి 13న గురువారం హోలిక దహన్ పండుగ నేపథ్యంలో పలు ప్రాంతాల్లో బ్యాంకులకు హాలిడే ఉంది. ఈ పండుగ కారణంగా ప్రధానంగా డెహ్రాడూన్, కాన్పూర్, లక్నో, రాంచీ, తిరువనంతపురం ప్రాంతాల్లో మాత్రమే బ్యాంకులకు సెలవు ఉంటుంది.

**మార్చి 14: హోలీ పండుగ**

మార్చి 14న శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా అనేక రాష్ట్రాలలో బ్యాంకులు బంద్ ఉంటాయి. ఈ క్రమంలో అరుణాచల్ ప్రదేశ్, అసోం, బీహార్, జార?ండ్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ), జమ్మూ, మహారాష్ట్ర, మేఘాలయ, న్యూఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, సిక్కిం, శ్రీనగర్, పశ్చిమ బెంగాల్ వంటి ప్రాంతాల్లో బ్యాంకులకు సెలవు. కానీ ఇదే సమయంలో చెన్నై, అగర్తలా,బెంగళూరు, భువనేశ్వర్, ఇంఫాల్, కొచ్చి, కోహిమా, తిరువనంతపురం వంటి ప్రాంతాల్లో మాత్రం నో హాలుడే.

**మార్చి 15, 16 యావోషాంగ్ పండుగ**

మార్చి 15న ముఖ్యంగా మణిపూర్ సహా పలు రాష్ట్రాల్లో జరుపుకునే పండుగ అయిన యావోషాంగ్ కారణంగా ఈ ప్రాంతాలలో బ్యాంకులు మూసివేయబడతాయి. ఈ పండుగ హిందూ, మైటేయి సంప్రదాయాలతో కలిపి జరుపుకుంటారు. దీంతో అగర్తలా, భువనేశ్వర్, ఇంఫాల్, పానాజీ, రాంచీ ప్రాంతాల్లో బ్యాంకులకు సెలవు. ఇక మార్చి 16 ఆదివారం అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా బ్యాంకులకు వారాంతపు సెలవు.

**సురక్షితంగా బ్యాంకింగ్ సేవలు**

ఈ సెలవుల నేపథ్యంలో బ్యాంకులు భౌతికంగా బంద్ ఉన్నా కూడా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ , మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ వంటి తదితర డిజిటల్ బ్యాంకింగ్ సేవలు పనిచేస్తాయి. ఈ క్రమంలో వినియోగదారులు తమ ఆన్‌లైన్ సేవలను సురక్షితంగా ఉపయోగించుకోవచ్చు. దీంతోపాటు కస్టమర్లు %ATM%లలో నగదు డిపాజిట్, స్వీకరణ సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు.

## మీ వద్ద కోటి ఉందని సంతోషంగా ఉన్నారా? రాబోయే ఈ ముప్పు గురించి తెలుసా?



**న్యూఢిల్లీ-నవభూమి:**మీ వద్ద కోటీ రూపాయలు ఉన్నాయా? ఇక లైఫ్ సెట్ అన్న సంతోషంలో ఉన్నారా? అయితే, ఈ కథనం మీకోసమే. మరో 25 ఏళ్లల్లో ఈ కోటీ విలువ కేవలం 25 లక్షలకు పడిపోతుంది. ద్రవ్యోల్బణం దెబ్బకు డబ్బుకు ఉన్న కొనుగోలు శక్తి చూస్తుండగానే ఆవిరైపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ద్రవ్యోల్బణం 5 శాతానికి పరిమితమైనా ఈ ముప్పు తప్పదని హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయని కూడా చెబుతున్నారు.మీ వద్ద ఉన్న కోటి మొత్తాన్ని 6.5 శాతం వడ్డీకి ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెడితే కొంత వరకూ ద్రవ్యోల్బణం ప్రభావం నుంచి తప్పించుకోవచ్చు.ఇక పీపీఎఫ్ కూడా ద్రవ్యోల్బణం నుంచి కొంత వరకూ రక్షణ కల్పిస్తుంది. ఉదారణకు వచ్చే 25 ఏళ్లో మీరు కోటి పొదుపు చేయాలనుకుంటే ఇప్పటి నుంచే ఏటా పీపీఎఫ్‌లో 146000 చొప్పున మదుపు చేయాల్సి ఉంటుంది.ఇక ఈపీఎఫ్ ప్రస్తుతమున్న 8.25 శాతం వడ్డీ రేటుపై మదుపు చేస్తే ద్రవ్యోల్బణం ప్రభావం నుంచి కొంత వరకూ రక్షించుకోవచ్చు. అయితే, వచ్చే 25 ఏళ్లల్లో కోటి సంపద కూడబెడదామనుకున్న వారు. ఇప్పటి నుంచీ నెలకు రూ.9245 ఈపీఎఫ్‌లో మదపు చేయాల్సి ఉంటుంది. అంతే మీ బేసిక్, డీఏ శాలరీ కనీసం 59 వేలు ఉంటే కానీ ఈ స్థాయిలో మదుపు చేయలేరు.ఇక స్టాక్స్‌లో దీర్ఘకాలిక పెట్టుబడుల ద్వారా ద్రవ్యోల్బణంలో కోల్పోయిన దానిని భర్తీ చేసేలా పెట్టుబడులు రాబట్టొచ్చు. ఇండెక్స్ ఫండ్స్ ఇందుకు అనుకూలమైనవి. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే పెట్టుబడి సాధనాల్లో బంగారం కూడా ఒకటి. దీంతో, పాటు గోల్డ్ ఈటీఎఫ్స్, సావరిన్ గోల్డ్ బాండ్స్‌లో కూడా పెట్టుబడి పెట్టొచ్చు.

**స్టార్‌లింక్‌తో జియో జట్టు**

ద్రవ్యోల్బణంతో పాటుగా రియల్ ఎస్టేట్ ధరలు కూడా పెరుగుతుంటాయి. కాబట్టి, ఈ రంగంవైపు కూడా దృష్టి సారించాలి. చమురు, వ్యవసాయోత్పత్తులు, ఖనిజాల పెట్టుబడులు కూడా మంచివే. ఇక ప్రభుత్వం జారీ చేసే ఇన్‌ఫ్లేషన్ ఇండెక్స్ బాండ్స్ కూడా మెరుగైన ఫలితాలు ఇస్తాయి. డబ్బునంతా నగదు లేదా ఎఫ్‌డీల రూపంలో కాకుండా ఇతర పెట్టుబడి సాధానాల వైపు మళ్లించాలి. అదే సమయంలో ఇతర ఆదాయా మార్గాలు కూడా వృద్ధి చేసుకునేందుకు ప్రయత్నించాలి. దీంతో, పాటు పొదుపుపై దృష్టి పెడితే ద్రవ్యోల్బణాన్ని అడ్డుకోవడం అంతకష్టమైన పనేమీ కాదని నిపుణులు చెప్పే మాట.

## స్టార్‌లింక్‌తో జియో జట్టు

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్‌లో స్టార్‌లింక్ 'శాటిలైట్ ఆధారిత హైస్పీడ్ ఇంటర్నెట్' సేవలందించేందుకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో భారత నం.1 ధనవంతుడు ముకేశ్ అంబానీకి చెందిన టెలికాం సంస్థ రిలయన్స్ జియో బుధవారం భాగస్వామ్యం కుదుర్చుకుంది. స్పేస్‌ఎక్స్ అనుబంధ విభాగమే స్టార్‌లింక్. కాగా, స్పేస్‌ఎక్స్‌తో భారతీ ఎయిర్‌టెల్ జట్టు కట్టిన మరుసటి రోజే రిలయన్స్ జియో కూడా ఇదే తరహా ఒప్పందం కుదుర్చుకోవడం గమనార్హం. భారత్‌లో సేవలందించేందుకు స్టార్‌లింక్‌కు ఇంకా అనుమతి లభించలేదు. ఇందుకు అవసరమైన లైసెన్సు పొందాక స్పేస్‌ఎక్స్‌తో భాగస్వామ్యం అమలవుతుందని జియో స్పష్టం చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా రిలయన్స్ జియో తన ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రిటైల్ స్టోర్లలో స్టార్‌లింక్ డివైజ్‌లతోపాటు సేవలను ఆఫర్ చేయనుంది. అంతేకాదు, ఆ డివైజ్‌ల ఇన్‌స్టాలేషన్, యాక్టివేషన్ సేవలను సైతం అందించనుంది. జియో, స్పేస్‌ఎక్స్ కలిసి ఇరువురి సేవలకు పరస్పరం దోహదపడే మార్గాలను అన్వేషించనున్నాయి.

## ట్రంప్ దెబ్బకు ఇన్ఫీ కుదేల్.. నారాయణ మూర్తి కుటుంబానికి రూ. 6 వేల కోట్లకుపైగా నష్టం!




**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలతో ప్రపంచ స్టాక్ మార్కెట్లు అతలాకుతలం అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు విధించారు. కెనడా ఉక్కు, అల్యూమినియంపై దిగుమతి సుంకాల్ని 50 శాతానికి పెంచారు. ఇంకా ప్రతీకార సుంకాలు కూడా విధిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ దూకుడైన నిర్ణయాలతో.. అమెరికా వృద్ధి మందగమనంలోకి వెళ్తుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ సమయంలోనే భారత ఐటీ కంపెనీల రెవెన్యూలో అమెరికా వాటానే 60 శాతం కావడంతో.. ఈ ఐటీ స్టాక్స్ కుదేలవుతున్నాయి. గరిష్ఠ స్థాయిల నుంచి పతనం అవుతున్నాయి.ఇక మార్చి 12న చాలా వరకు ఐటీ స్టాక్స్ టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రా ఇలా అన్ని షేర్లు పడిపోగా.. ఇన్ఫోసిస్ అన్నింటికంటే ఎక్కువగా ప్రభావితమైంది. ట్రంప్ నిర్ణయాలకు తోడు.. పలు గ్లోబల్ బ్రోకరేజీ సంస్థలు టార్గెట్ ప్రైస్ తగ్గిస్తుండటంతో అమ్మకాలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో నిన్న ఒక్కరోజే ఇన్ఫీ స్టాక్ ఇంట్రాడేలో 5 శాతానికిపైగా పతనం కావడం గమనార్హం. మార్చి 13న కూడా నష్టాల్లోనే ఉంది. ఇవాళ దాదాపు ఒక శాతం నష్టంతో రూ. 1580 దిగువకు చేరింది. గత 3 సెషన్లలోనే 8 శాతానికిపైగా పడిపోయింది.అయితే ఇన్ఫోసిస్ షేర్ ధర పడిపోతుండటంతో.. కేవలం ఇన్వెస్టర్లు మాత్రమే కాదు సంస్థ సహవ్యవస్థాపకుడిగా ఉన్న ఎన్ఆర్. నారాయణ మూర్తి కుటుంబ సంపద కూడా భారీగా తగ్గుతోంది. స్టాక్ 52 వారాల గరిష్ఠ విలువ రూ. 2006.80 కాగా ఇది 2024, డిసెంబర్‌లో నమోదైంది. అక్కడి నుంచి దాదాపు 25 శాతానికిపైగా పతనమైంది.

నారాయణ మూర్తి కుటుంబానికి ఇన్ఫోసిస్‌లో 4.02 శాతం వాటా ఉంది. ఈ హోల్డింగ్స్ విలువ 2024 డిసెంబర్ మధ్యలో రూ. 33,163 కోట్లుగా ఉంటే.. ఇప్పుడు కిందటి రోజుతో చూస్తే ఇది రూ. 26,287 కోట్లకు దిగొచ్చింది. ఈ క్రమంలోనే ఏకంగా రూ. 6800 కోట్లకుపైగా సంపద తగ్గింది. అది కూడా దాదాపు 3 నెలల్లోనే కావడం గమనార్హం.కుటుంబ వాటాలో నారాయణ మూర్తికి 0.40 శాతంగా ఉండగా.. ఇది డిసెంబరులో రూ. 3,299.79 కోట్లుగా ఉండేది. స్టాక్ పతనంతో రూ. 684 కోట్లు తగ్గింది. ఆయన సతీమణి సుధా మూర్తికి 0.92 శాతం వాటా ఉండగా.. రూ. 1573.54 కోట్ల విలువ పడిపోయింది. వీరి కుమారుడు రోహన్ మూర్తికి 1.62 శాతం వాటా ఉండగా ఏకంగా రూ. 2771 కోట్లు తగ్గి రూ. 13,378.5 కోట్లకు దిగొచ్చింది. నారాయణ మూర్తి కూతురు అక్షతా మూర్తి వాటా 1.04 శాతంగా ఉండగా.. రూ. 1779 కోట్లు పడిపోయింది. ఇదే సమయంలో రోహన్ మూర్తి కుమారుడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తికి కూడా ఇందులో 0.04 శాతం వాటా ఉండగా.. అతని సంపద కూడా తగ్గిందని చెప్పొచ్చు.

## డిపాజిట్లు చేసేందుకు మంచి ఛాన్స్.. ఈ 4 బ్యాంకుల్లోనే అధిక వడ్డీ.. గరిష్ఠంగా 9.50 శాతం!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ప్రస్తుతం వడ్డీ రేట్లు అధికంగానే ఉన్నాయని చెప్పొచ్చు. సాధారణంగానే ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు కాస్త అధికంగా ఉంటాయి. ఇక వీటి కంటే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఇంకా ఎక్కువ వడ్డీ రేట్లు ఉంటాయి. అయితే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో డిపాజిట్లు చేయాలంటే జనం కాస్త ఆలోచిస్తారు. ఇక్కడ మూలధన నిల్వలు తక్కువగా ఉండటం.. దివాలా తీసే ప్రమాదం ఎక్కువగా ఉండటం వంటి కారణాలతో ఎఫ్‌డీ చేసేందుకు జనం ఎక్కువగా ముందుకురారు. అందుకే ఇక్కడ డిపాజిట్లపై భద్రత కల్పించేందుకు.. ఆర్బీఐ.. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్‌ను తీసుకొచ్చింది. దీనికింద బ్యాం కులు దివాలా తీసినా కూడా పెట్టుబడి దారు లు.. డబ్బులు కోల్పోకుండా రక్షణ కల్పిస్తోంది. దీని కింద గరిష్ఠంగా రూ. 5 లక్షల వరకు వెనక్కి వస్తుంది. ఇప్పుడు మనం స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వడ్డీ రేట్ల గురించి తెలుసుకుందాం.

నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు.. సాధారణ ప్రజలకు రూ. 3 కోట్ల లోపు విలువైన డిపాజిట్లపై కనీసం 3.50 శాతం నుంచి గరిష్ఠంగా 9 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లకు 4 శాతం నుంచి 9 శాతంగా ఉంది. ఇక వారం నుంచి గరిష్ఠంగా పదేళ్ల వరకు డబ్బులు డిపాజిట్ చేయొచ్చు. అత్యధికంగా 18 నెలల ఒక రోజు నుంచి 36 నెలల డిపాజిట్లపై వడ్డీ అందుతుంది.

అన్నింటికంటే ఎక్కువగా యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులోనే వడ్డీ రేట్లు ఉన్నాయి. దీంట్లో సాధారణ ప్రజలకు 4.50 శాతం నుంచి 9 శాతం వరకుబీ సీనియర్ సిటిజెన్లకు చూస్తే 4.50 శాతం నుంచి గరిష్ఠంగా 9.50 శాతం వరకు వడ్డీ రేట్లు అందిస్తోంది. 1001 రోజుల టెన్యూర్ ఎఫ్‌డీపై అధిక వడ్డీ వస్తోంది.ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో సాధారణ ప్రజలకు 4 నుంచి 8.50 శాతం వరకు వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ చూస్తే 4.60 శాతం నుంచి గరిష్ఠంగా 9.10 శాతం వరకు వడ్డీ అందుతోంది. 2-3 సంవత్సరాల టెన్యూర్ డిపాజిట్లపై అధిక వడ్డీ రేటు ఉంది.ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో సాధారణ ప్రజలకు వడ్డీ రేట్లు 3.50 శాతం నుంచి 8.25 శాతంగా ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 4 నుంచి 9 శాతంగా ఉన్నాయి. దీంట్లో 888 రోజుల

## ఆర్బీఐ ప్రకటనతో లోన్ వడ్డీ రేట్లు తగ్గించిన బ్యాంకులు.. హెచ్‌డీఎఫ్‌సీ సహా టాప్ బ్యాంకుల లిస్ట్ ఇదే..!




**న్యూఢిల్లీ-నవభూమి:**బ్యాంకుల్లో లోన్లు తీసుకునే చాలా మందికి వడ్డీ రేట్ల గురించి తెలిసుండాలి. ఏ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు.. ఎప్పుడు పెరుగుతాయి.. ఎప్పుడు తగ్గుతాయి.. ఎలా ఉన్నాయనే విషయం తెలియాలి. భారతీయ రిజర్వ్ బ్యాంకు.. ఫిబ్రవరి నెలలో కీలక రెపో రేట్లను దాదాపు 5 సంవత్సరాల తర్వాత తగ్గించిన సంగతి తెలిసిందే. అంతకుముందు 6.50 శాతంగా రెపో రేటు ఉండగా.. దీనిని 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25 శాతానికి చేర్చింది. అయితే.. ఇదే సమయంలో చాలా బ్యాంకులు ఇప్పటికే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను సవరిస్తున్నాయి. ఆర్బీఐ రెపో రేట్లను తగ్గిస్తే.. దానికి అనుగుణంగా బ్యాంకులు లోన్ వడ్డీ రేట్లు తగ్గిస్తాయన్న మాట.ఇప్పటికే ఫిబ్రవరి నెలలోనే చాలా వరకు బ్యాంకులు లెండింగ్ రేట్లు తగ్గించగా.. ఇప్పుడు మార్చి నెలకు సంబంధించి కూడా ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, కెనరా బ్యాంకు వంటివి ఎంసీఎల్ఆర్ తగ్గించేశాయి. మరికొన్ని బ్యాంకులు మాత్రం ఎంసీఎల్ఆర్ స్థిరంగా ఉంచాయి. ఎంసీఎల్ఆర్ తగ్గితే.. లోన్ వడ్డీ రేట్లు తగ్గి ఈఎంఐ తగ్గుతుంది లేదా లోన్ టెన్యూర్ తగ్గుతుంది.%ఇక ఎంసీఎల్ఆర్ అంటే కనీస వడ్డీ రేటు. దీనినే రుణ ఆధారిత వడ్డీ రేటు అంటారు. అన్ని బ్యాంకులకు ఒకే విధానం ఉండాలన్న ఉద్దేశంతో దీనిని ఆర్బీఐ తీసుకొచ్చింది. ఇక నిబంధనల ప్రకారం.. ఇంతకంటే తక్కువ వడ్డీకి లోన్లు ఇచ్చేందుకు వీల్లేదని చెప్పొచ్చు.ιι కెనరా బ్యాంకు ఎంసీఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఇది ఓవర్ నైట్ టెన్యూర్‌పై మాత్రమే తగ్గింది. దీంతో 8.35 శాతం నుంచి 8.30 శాతానికి దిగొచ్చింది. ఇక ఒక నెల, 3 నెలలు, 6 నెలల ఎంసీఎల్ఆర్ వరుసగా 8.35 శాతం, 8.55 శాతం, 8.90 శాతంగా ఉన్నాయి. ఏడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 9.10 శాతంగా ఉంది. ఎక్కువగా కన్జ్యూమర్ లోన్లకు ఈ ఎంసీఎల్ఆర్ లింక్ అయి ఉంటుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో రెండేళ్ల టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 9.45 శాతం నుంచి 9.40 శాతానికి దిగొచ్చింది. ఏడాది ఎంసీఎల్ఆర్ కూడా ఇక్కడ ఇలాగే ఉందని చెప్పొచ్చు. దీంతో దీనికి అనుసంధానమైన ఉన్న లోన్ వడ్డీ రేట్లు.. ఈఎంఐ తగ్గుతుంది. ఇది మార్చి 7 నుంచి అమల్లోకి వచ్చింది.బ్యాంక్ ఆఫ్ బరోడాలో మార్చి 12 నుంచి కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి రాగా.. ఇక్కడ పాతవే కొనసాగుతున్నాయని చెప్పొచ్చు. ఓవర్ నైట్ టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 8.15 శాతంగా ఉండగా.. ఏడాది ఎంసీఎల్ఆర్ 9 శాతంగా ఉంది. మరోవైపు బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా వడ్డీ రేట్లను ఏం మార్చలేదు. ఇక్కడ 8.25 శాతం నుంచి 9.20 శాతం రేంజ్‌లో ఉన్నాయి. ఏడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్ ఇక్కడ 9.05 శాతంగా ఉంది. ఐడీబీఐ బ్యాంకులో ఏడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 9.20 శాతంగా కొనసాగుతోంది.

## ఒకేసారి పెట్టుబడి..30 ఏళ్లపాటు నెలకు రూ.87 వేల ఆదాయం, ఎలాగంటే..




**న్యూఢిల్లీ-నవభూమి:** పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి వర్తిస్తుంది. కానీ దీనిని ప్లాన్ ప్రకారం చూసుకుంటే, జాబ్ తర్వాత ఇబ్బందులు లేకుండా ఉంటారు. ఆ సమయంలో మీ రోజువారీ ఖర్చుల్ని నెరవేర్చేందుకు క్రమం తప్పకుండా ఆదాయం కూడా అవసరమవుతుంది. కానీ పదవి విరమణ తర్వాత ఆదాయం సంపాదించడానికి ఎటువంటి అవకాశం ఉండదు. కాబట్టి ఇప్పటి నుంచే చిన్న మొత్తాలను సేవ్ చేయడం ద్వారా మీరు మంచి రాబడులను పొందవచ్చు. ఆ క్రమంలో నెలకు 87 వేలను 30 ఏళ్లపాటు పొందే అవకాశం ఉంటుంది. అది ఎలా అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

పెట్టుబడి ప్లాన్

దీని కోసం మీరు ఒకేసారి రూ. 5,00,000 %ాబొ )లో పెట్టుబడి ద్వారా 30 సంవత్సరాలపాటు నెలకు రూ. 87,000 ఆదాయం ఎలా పొందవచ్చో తెలుసుకుందాం. ఉదాహరణకు మీ 25 ఏళ్ల వయస్సులో ఒకేసారి దీనిలో రూ. 5,00,000 పెట్టుబడిగా చేస్తే , మీరు ఈ పెట్టుబడిపై వార్షిక రాబడి సగటున 12% పొందే అవకాశం ఉంటుంది. ఆ క్రమంలో 30 ఏళ్లపాటు అది క్రమంగా వృద్ధి చెందుతుంది. దీంతో 30 సంవత్సరాలలో అంచనా వేసిన మూలధన లాభం రూ. 1,44,79,961కు చేరగా, పదవీ విరమణ తర్వాత మొత్తం రూ. 1,49,79,961 చేరుకుంటుంది. అంటే మీ 55 ఏళ్ల వయస్సుకు చేరుకున్నప్పుడు ఈ మొత్తం వస్తుందని చెప్పవచ్చు.ఇక పదవీ విరమణ మొత్తంపై ఆదాయపు పన్ను: ప్రస్తుతం దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను రేటు 12.5% అనుకుంటే, రూ. 1,49,79,961 పై అంచనా వేసిన పన్ను రూ. 17,94,370.125 (రూ. 1,25,000 %LTCG% మినహాయింపుతో) అవుతుంది. పన్ను చెల్లించిన తరువాత, మిగిలిన పదవీ విరమణ నిధి రూ. 1,31,85,590.875 ఉంటుంది. ఇది పెట్టుబడికి అంచనా వేసిన కార్పస్ అవుతుంది.

ప్రతి నెలా మీరు..WP (Systematic Withdrawal Plan%)లో వచ్చిన మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్ లేదా పెట్టుబడి పెట్టి, ప్రతి నెలా మీరు కావాల్సిన మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. ఒకవేళ వార్షిక వృద్ధి రేటు 7% వచ్చినా కూడా రూ. 1,31,85,590.875 మొత్తంపై 30 సంవత్సరాలపాటు నెలకు రూ. 87,000 పొందవచ్చు. ఈ ప్రకారం, మీకు 85 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి నెలా రూ. 87,000 ఆదాయం లభిస్తుంది. 30 ఏళ్లలో ఉపసంహరించుకున్న మొత్తం రూ. 3,13,20,000 కాగా, మిగిలిన మొత్తం రూ. 2,64,203గా ఉంటుంది.

## హోలీకి ముందే షాక్.. భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు



**న్యూఢిల్లీ-నవభూమి:**బంగారం, వెండి కొనుగోలు చేయాలని భావిస్తున్నారా. అయితే ఓసారి ఈ రేట్లను తెలుసుకుని వెళ్లండి. ఎందుకంటే నేడు (మార్చి 13న) ఉదయం నాటికి ఈ రేట్లు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు హైదరాబాద్, విజయవాడలో 24 బంగారం ధర 10 గ్రాములకు రూ.87,980కు చేరుకుంది. ఇది నిన్నటితో పోల్చితే రూ. 630 పెరగడం విశేషం. ఇక 22 బంగారం ధర 10 గ్రాములకు రూ. 80,650గా ఉంది. ఇదే సమయంలో ఢిల్లీలో 24 గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 88,140కు చేరుకోగా, 22 పసిడి రేటు 10 గ్రాములకు రూ. 80,810 స్థాయికి చేరుకుంది.

వెండి ధరల పెరుగుదల..మరోవైపు దేశీయ మార్కెట్లో వెండి ధరలు కూడా పుంజుకున్నాయి. ప్రస్తుతం వెండి ధరలు ఢిల్లీలో కిలోకు రూ.1,00,100 స్థాయికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో పూణే, లక్నో, ముంబయి, బెంగళూరు వంటి నగరాల్లో కూడా ఇదే ధరలు ఉన్నాయి. ఇక హైదరాబాద్?, విజయవాడలో వెండి ధరలు ఏకంగా రూ. 2200 పెరిగి రూ. 109,100 స్థాయికి చేరాయి. ఈ వెండి ధర నిన్న రూ. 106,900గా ఉంది.రేట్ల పెరుగుదలకు కారణమిదే..దేశంలోని %జు×% (కస్టమర్ ప్రైస్ ఇండెక్స్) ద్రవ్యోల్బణ డేటా ఊహించిన దానికంటే తక్కువగా నమోదవడంతో బంగారం ధరలు అధికమయ్యాయని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో అమెరికాలో ద్రవ్యోల్బణం కూడా నెమ్మదిగా తగ్గడం కారణమని అంటున్నారు. దీంతోపాటు భారతీయ రిజర్వ్ బ్యాంకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ నుంచి రేట్ల కోతలపై ఆశలు పెరగడం, ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు, భౌగోళిక, రాజకీయ అనిశ్చితి వంటివి కూడా బంగారం ధరల పెరుగుదలను ప్రేరేపించాయి.

**బంగారం, వెండి ధరలు**

MCX (మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్) ఫ్యూచర్స్ మార్కెట్లో కూడా బంగారం, వెండి ధరల్లో మార్పు వచ్చింది. మార్చి 12, 2025 నాటికి, 10 గ్రాముల MCXబంగారం ఫ్యూచర్స్ రూ. 46 తగ్గి, రూ.86,640 వద్ద ముగిశాయి. 2025 ఏప్రిల్ గడువు ముగిసిన బంగారం ఫ్యూచర్స్ మార్కెట్ లో కూడా నిరంతరం పెరుగుతున్న విధానం కనిపించింది. మే 2025 గడువు ముగిసిన MCX వెండి ఫ్యూచర్స్ ధర రూ. 126 తగ్గి, కిలో వెండి ధర రూ.99,350 వద్ద ముగిసింది ఇది కూడా వెండి మార్కెట్లో మరో కీలక పరిణామాన్ని సూచిస్తుంది.

## వైజాగ్‌ను ప్రకాశవంతంగా మార్చిన బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్

### ఫ్యాషన్, టెక్నాలజీ & ఎంటర్‌టైన్‌మెంట్‌తో



**వైజాగ్-నవభూమి:** ఫ్యాషన్, టెక్నాలజీ మరియు వినోదాన్ని మిళితం చేసి వైజాగ్ లో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వైభవోపేతంగా జరిగింది. ఈ సాయంత్రం ఫ్యాషన్ యొక్క భవిష్యత్తు కు జీవం పోస్తూ తమన్నా భాటియా షోస్టాపర్‌గా రన్‌వే పై నడవగా అక్షత్ బన్సల్ యొక్క బ్లోనీ మనసులను దోచుకుంది. అద్భుతమైన ఆవిష్కరణలు ఆవిష్కృతమవుతున్నప్పుడు రిత్విజ్ ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ఉత్సాహాన్ని తారా స్థాయికి చేర్చింది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో నిర్వహించిన బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వైజాగ్‌లో ఒక అద్భుతమైన ప్రదర్శనగా నిలిచింది. అక్షత్ బన్సల్‌కలెక్షన్ ఏఐ - జనరేటెడ్ విజువల్స్, -మోడల్డ్ ఎలిమెంట్స్ మరియు అత్యాధునిక వస్త్రాలతో రన్‌వేను విప్లవాత్మకంగా మార్చింది. తమన్నా భాటియా యొక్క షోస్టాపింగ్ వాక్ రన్‌వే ను సజీవంగా మార్చింది. చెఫ్ మొహమ్మద్ ఆషిక్ యొక్క ఆహ్లాదకరమైన వంటకాలు , రిత్విజ్ యొక్క హై-ఎనర్జీ బీట్‌లు శైలి, ఆవిష్కరణ , లయతో కూడిన మంత్రముగ్ధమైన సాయంత్రంను సంపూర్ణం చేశాయి." ఎల్లప్పుడూ సృజనాత్మక సరిహద్దులను అధిగమించడం , ఫ్యాషన్‌ను ఒక కళారూపంగా పునర్నిర్వచించడం గురించి బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జరుగుతుంది " అని పెర్నోడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మరియు గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ కార్తీక్ మోహింద్ర అన్నారు. బ్లోనీ వ్యవస్థాపకులు , డిజైనర్ అక్షత్ బన్సాల్ ఈ షోపై తన ఆలోచనలను పంచుకుంటూ, "ఫ్యాషన్ ఇకపై కేవలం దుస్తుల గురించి కాదుబీ ఇది ఆవిష్కరణ, సాంకేతికత మరియు స్వీయ వ్యక్తీకరణ మధ్య అభివృద్ధి చెందుతున్న క్రాస్-కల్చరల్ సంభాషణ" అని అన్నారు. షోస్టాపర్ తమన్నా భాటియా మాట్లాడుతూ, "బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో బ్లోనీ కోసం షోస్టాపర్ గా నడవడం ఒక అద్భుతమైన అనుభవం. అక్షత్ బన్సాల్ యొక్క అద్భుతమైన కలెక్షన్, దాని వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం ఒక అద్భుతం" అని అన్నారు.

గాయకుడు రిత్విజ్ మాట్లాడుతూ, బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో ప్రదర్శన ఇవ్వడం ఒక అద్భుతమైన అనుభవమన్నారు 'ది వన్ అండ్ ఓన్లీ' ఎన్ వోగ్ అనుభవాల వేదికగా ఎలా రూపుదిద్దుకుంటుందో చూడటం ఉత్సాహంగా ఉంది" అని క్యూరేటర్ ఆశిష్ సోని అన్నారు." ఫ్యాషన్ అనుభవాల భవిష్యత్తును రూపొందించడానికి తాము కట్టుబడి ఉన్నాము" అని FDCI% చైర్మన్, సునీల్ సేథి అన్నారు.

ఈ ఫ్యాషన్ టూర్ ఇప్పుడు మార్చి 23, 2025న గౌహతి లో జరుగనుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ శుక్రవారం 14 మార్చి





## క్రిప్టో కరెన్సీ నిర్వాహకుడు కేరళలో అరెస్టు

**తిరువనంతపురం:-నవభూమి:** అంతర్జా తీయం గా క్రిప్టో కరెన్సీ లావాదేవీలు నిర్వహించే అలెక్సీ బెసికోవ్‌ను కేరళ పోలీసులు అరెస్టు చేశారు. లిథువేనియా పౌరుడు, రష్యా నివాసితుడు అయిన బెసికోవ్.. తిరువనంతపురం సమీపంలోని ఓ హోమ్‌స్టేలో ఉంటున్న సమయంలో అతన్ని పట్టుకున్నారు. సైబర్ నేరగాళ్లకు క్రిప్టో ద్వారా మనీల్యాండరింగ్ నిర్వహించే బెసికోవ్‌పై అమెరికాతో పాటు పలు దేశాల్లో కేసులు ఉన్నాయి. అమెరికా మోస్ట్ వాంటెడ్ జాబితాలో బెసికోవ్ ఉన్నాడు. రష్యాకు చెందిన క్రిప్టో కరెన్సీ గారెంటెక్స్ సంస్థలో అడ్మినిస్ట్రేటర్‌గా చేశాడు. ఆ క్రిప్టో లావాదేవీలన్నీ అతనే చూసుకునేవాడని అమెరికా న్యాయశాఖ రిపోర్టు ద్వారా తెలిసింది.ప్రస్తుతం బెసికోవ్ పోలీసుల కస్టడీలో ఉన్నాడు. ఇప్పటి వరకు అతను ఎటువంటి స్టేట్మెంట్ ఇవ్వలేదు. గారెంటెక్స్ సంస్థ కూడా స్పందన ఇవ్వడానికి నిరాకరించింది. రష్యాలో ఉండే బెసికోవ్ ఎందుకు ఇండియాకు వచ్చాడో స్పష్టంగా తెలియదు. అమెరికా చేసిన అభ్యర్థన మేరకు.. కేరళ పోలీసులు అతన్ని అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారులు చెప్పారు. ఢిల్లీ కోర్టులో అతన్ని ప్రవేశపెట్టనున్నారు. అతన్ని అమెరికాకు అప్పగిస్తారా లేదా అన్న విషయంపై క్లారిటీ లేదు. జర్మనీ, ఫిన్ల్యాండ్‌తో కలిసి అమెరికా అతనికి చెందిన క్రిప్టో కంపెనీపై నిఘా పెట్టింది.

## నకిలీ కిడ్నాప్ డ్రామా ఆడిన వ్యక్తి.. అరెస్ట్ చేసిన పోలీసులు



**లక్నో-నవభూమి:**తండ్రి నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. తనను కిడ్నాప్ చేశారంటూ తండ్రికి మెసేజ్ పంపాడు. ఆందోళన చెందిన తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ వ్యక్తి ఆచూకీని పోలీసులు గుర్తించారు. నకిలీ కిడ్నాప్ డ్రామా ఆడినట్లు తెలుసుకుని అతడ్ని అరెస్ట్ చేశారు. (%మీుఅ చాతీతీవర్వస ఖీశీతీ ఖీుఎవ ఖఱఎఅఖుజూుజూఅఅస్త్ర%) ఉత్తరప్రదేశ్‌లోని భదోహి జిల్లాకు చెందిన 28 ఏళ్ల ప్రదీప్ చౌహాన్ తన తండ్రి నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్లాన్ వేశాడు. మార్చి 7న తండ్రి రామ శంకర్ చౌహాన్‌కు అతడు మెసేజ్ పంపాడు. తాను కిడ్నాప్‌నకు గురయ్యానని, కిడ్నాపర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు అందులో పేర్కొన్నాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు.
కాగా, తండ్రి రామ శంకర్ చౌహాన్ ఆందోళన చెందాడు. తన కుమారుడు ప్రదీప్ కిడ్నాపైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూణేలోని పింప్రి-చించ్వాడ్ ప్రాంతంలోని హింజెవాడిలో ప్రదీప్ ఉన్నట్లు సాంకేతిక ఆధారాల ద్వారా తెలుసుకున్నారు. పోలీసులు అక్కడకు వెళ్లి అతడ్ని అదుపులోకి తీసుకుని ఉత్తరప్రదేశ్‌కు తరలించారు.మరోవైపు ప్రదీప్‌ను పోలీసులు ప్రశ్నించారు. తండ్రిని డబ్బులు డిమాండ్ చేసేందుకు నకిలీ కిడ్నాప్ డ్రామా ఆడినట్లు అతడు ఒప్పుకున్నాడు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ప్రదీప్‌ను అరెస్ట్ చేశారు. అయితే తన కుమారుడ్ని విడుదల చేయాలంటూ పోలీసులను తండ్రి ప్రాధేయపడ్డాడు. దీంతో ఆయన నుంచి డబ్బులు కట్టించుకుని బెయిల్‌పై విడుదల చేశారు.

## రాన్యా రావు కేసు.. బెంగుళూరులో పలు చోట్ల ఈడీ సోదాలు



**బెంగళూరు-నవభూమి:** బంగారం స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రాన్యా రావు(తో లింకున్న బెంగుళూరులోని పలు ప్రదేశాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇవాళ సోదాలు నిర్వహిస్తోంది. గోల్డ్ స్మగ్లింగ్ రాకెట్‌తో సంబంధం ఉన్న మనీ ల్యాండరింగ్ కేసులో విచారణ జరుగుతున్నది. 17 బంగారు కడ్డీలతో వస్తున్న రాన్యా రావును బెంగుళూరు విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఆ నటిపై మనీ ల్యాండరింగ్ చట్టం కింద కేసు బుక్ చేశారు. సీబీఐ, డీఆర్ఐ కేసుల ఆధారంగా .. రాన్యా రావును అరెస్టు చేశారు.రాన్యా రావుపై సీఐడీ విచారణను ఉపసంహరించడానికి తనపై ఎటువంటి వత్తిడి లేదని కర్నాటక హోంశాఖ మంత్రి జీ పరమేశ్వర తెలిపారు. రాన్యాపై సీఐడీ కేసును ఎత్తివేస్తున్నట్లు చెప్పిన 24 గంటల్లోనే కర్నాటక ప్రభుత్వం వెనక్కి తగ్గింది. బంగారం స్మగ్లింగ్ కేసులో రాన్యా తండ్రి, డీజీపీ ర్యాంక్ ఆఫీసర్ కే రామచంద్రా రావు పాత్రను వెలికి తీసేందుకు అదనపు సీఎస్ గౌరవ్ గుప్తాను నియమించాలని డీపీఏఆర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

## నమ్మి వచ్చిన బ్రిటన్ మహిళపై స్నేహితుడి అత్యాచారం..!



**న్యూఢిల్లీ-నవభూమి:**సోషల్ మీడియా లో పరిచయమైన స్నేహితుడి మాయమాటలు నమ్మి బ్రిటన్ కు చెందిన ఓ యువతి అతడిని కలిసేందుకు భారత్ కు వచ్చింది. కానీ స్నేహితుడి చేతిలోనే ఆమె మోసపోయింది. ఆమెను ఓ హోటల్‌కు తీసుకెళ్లిన స్నేహితుడు అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీ లోని మహిపాల్‌పూర్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న కైలాశ్‌కు బ్రిటన్‌కు చెందిన మహిళతో ఇన్‌స్టాలో పరిచయం ఏర్పడింది. అతడిని చూసేందుకు ఇటీవల ఆమె భారత్‌కు వచ్చింది. మహిపాల్‌పూర్‌లోని ఒక హోటల్ గదిని బుక్ చేసుకుంది. ఆమెను కలిసేందుకు వచ్చిన కైలాశ్.. మహిళతో అభ్యంతరకరంగా వ్యవహరించాడు. మరో స్నేహితుడితో కలిసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.వారి నుంచి తప్పించుకున్న బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. తొలుత కైలాశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, అక్కడి నుంచి తప్పించుకొని రిసెప్షన్ వద్దకు చేరుకునేందుకు లిఫ్ట్ ఎక్కిన తనను అతడి స్నేహితుడు లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. భారత్‌కు వచ్చిన ఆ మహిళ తొలుత మహారాష్ట్ర, గోవాల్లో పర్యటించింది.కైలాశ్‌ని కూడా అక్కడికి రమ్మని అడిగింది. అయితే తాను రాలేనని చెప్పి ఆమెనే ఢిల్లీకి రావాలని కోరాడు. ఆమెతో ఇంగ్లిష్‌లో మాట్లాడేందుకు ఇబ్బందిపడిన కైలాశ్.. గూగుల్ ట్రాన్స్‌లేట్ వాడినట్లు బాధితురాలు ఫిర్యాదులో వెల్లడించింది. ప్రస్తుతం ఈ ఘటనను భారత్‌లోని బ్రిటన్ హైకమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కర్ణాటకలో కూడా ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది.కర్ణాటకలోని కొప్పళ జిల్లాలో కొందరు నిందితులు విదేశీ పర్యాటకులపై దాడి చేసి, ముగ్గురిని కాల్వలోకి తోసి, ఇద్దరు మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డారు. నదిలో పడిన వారిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. అత్యాచారానికి గురైన వారిలో ఇజ్రాయెల్‌కు చెందిన మహిళ ఉందని పోలీసులు తెలిపారు.

## కాంతి ఘనీభవనం!

**న్యూఢిల్లీ-నవభూమి:**ద్రవ పదార్థం (లిక్విడ్) ఘన పదార్థం (సాలిడ్)గా మారడాన్నే ఘనీభవన ప్రక్రియ అంటారని మనందరికీ తెలుసు. కానీ, నమ్మశక్యంకాని రీతిలో ఇటలీ శాస్త్రవేత్తల బృందం ఏకంగా కాంతినే ఘనీభవింపజేయగలిగింది. నానో టెక్నాలజిస్టులు, భౌతిక శాస్త్రవేత్తలతో కూడిన ఈ బృందం తొలిసారి కాంతిని 'సూపర్‌సాలిడ్'లా ప్రవర్తించేలా చేయగలిగింది. తద్వారా ఇప్పటివరకు మనకు తెలిసిన సైన్సును మార్చేసింది. ఈ నూతన ఆవిష్కరణకు సంబంధించిన వివరాలు 'ఏ సూపర్‌సాలిడ్ మేడ్ యూజింగ్ ఫోటాన్స్' పేరిట ఈ నెల 5న 'నేచర్ జర్నల్'లో ప్రచురితమయ్యాయి. ఏదైనా ద్రవం ఉష్ణోగ్రతను దాని ఘనీభవన స్థానానికి తగ్గించినప్పుడు సాధారణ ఘనీభవనం జరుగుతుంది. ఆ ప్రక్రియలో ఆ ద్రవం అణువులు నెమ్మదించి స్ఫటికాకార నిర్మాణంగా కలిసిపోతాయి. ఇదే మనకు తెలిసిన

## రూ.18 కోట్లకు కన్యత్వాన్ని అమ్ముకున్న 22 ఏళ్ల విద్యార్థిని.. కొనుక్కున్నది ఎవరంటే?




**న్యూఢిల్లీ-నవభూమి:**దాదాపుగా ప్రతీ అమ్మాయి తన కన్యత్వాన్ని ప్రేమించిన వాడికో, కట్టుకున్న భర్తకో అందించాలనుకుంటుంది. అందుకోసం ఎన్ని ఏళ్లు అయినా వేచి చూస్తుంది. కానీ మనం ఇప్పుడు చూడబోయే ఓ అమ్మాయి మాత్రం 22 ఏళ్లకే తన కన్యత్వాన్ని పోగొట్టుకోవాలనుకుంది. అలా అని ప్రేమించిన వాడికో, భర్తకో ఇవ్వాలనుకోలేదు. వేలం పెట్టి మరీ తన కన్యత్వాన్ని అమ్ముకోవాలనుకుంది. అనుకోవడం కాదు నిజంగానే అమ్ముకుంది. ఓ హాలీవుడ్ నటుడు.. ఆన్‌లైన్ ద్వారా ఈ వేలాన్ని చూసి 18 కోట్లకు విద్యార్థి వర్జినిటీని దక్కించుకున్నాడు. ఆ పూర్తి వివరాలు మీకోసం.బ్రిటన్‌లోని మంచెస్టర్‌కు చెందిన 22 ఏళ్ల లారా.. తన కన్యత్వాన్ని అమ్ముకోవాలని అనుకుంది. ఇందుకోసం ఆన్‌లైన్ ద్వారా వేలం కూడా పెట్టింది. ముఖ్యంగా సిండ్రెల్లా ఎస్కార్ట్స్ ఏజెన్సీ వెబ్‌సైట్ ద్వారా లారా.. తన కన్యత్వాన్ని అమ్మబోతున్నట్లు ప్రకటించగా.. అనేక మంది బిడ్‌లు వేశారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు, సెలబ్రిటీలు సైతం అమ్మాయితో సుఖం పొందాలని చూశారు. కానీ వారు వేసిన బిడ్ చాలా తక్కువ కాగా.. ఓ హాలీవుడ్ స్టార్ అత్యధిక బిడ్ వేసి లారా కన్యత్వాన్ని 1.7 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీ ప్రకారం అక్షరాలా 18 కోట్ల రూపాయలు)కు దక్కించుకున్నాడు.
అయితే ఈ వేలం తర్వాతా లారా నేరుగా మీడియాతో మాట్లాడింది. తాను ఇలా చేయడం వల్ల ఏమాత్రం పశ్చాత్తాపం చెందడం లేదని వివరించింది. తప్పు చేస్తున్నానన్న భావన కూడా లేదని.. అనేక మంది అమ్మాయిలు ఎలాంటి లాభాపేక్ష లేకుండానే తమ కన్యత్వాన్ని కోల్పోతున్నారని చెప్పింది. ఈ వేలం ద్వారా వచ్చిన డబ్బులతో తన భవిష్యత్తును సురక్షితం చేసుకున్నానని కూడా లారా వివరించింది. అలాగే తన కన్యత్వం కోల్పోవడం వల్ల వచ్చిన డబ్బును తన కెరియర్ కోసం మాత్రమే ఉపయోగించుకుంటానని తెలిపింది.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతుండగా.. ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. మీరు చేసింది తప్పు, తల్లిదండ్రుల పరువు తీస్తున్నావంటూ కామెంట్లు చేస్తున్నారు. అయితే దీనిపై రాలా స్పందించింది. తాను ఎవరితో సెక్స్ చేయాలో, చేయకూడదో అనేది తన వ్యక్తిగత విషయం అని.. అయినా తాను చేసిన పనికి తన తల్లిదండ్రులు కూడా మద్దతిచ్చారని స్పష్టం చేసింది. ముందు వాళ్లు షాక్ అయినా.. ఆ తర్వాత తన నిర్ణయానికి మెచ్చుకున్నారని పేర్కొంది. అంతేకాకుండా తాను మేజర్ అని.. తన శరీరంపై తనకు మాత్రమే హక్కు ఉందని లారా వివరించింది. భవిష్యత్తులో తాను షుగర్ వుమెన్‌గా మారి నెలకు 3 కోట్ల రూపాయలు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నానని.. తన దృష్టిలో ఇదేమీ తప్పుగా అనిపించడం లేదని చెబుతోంది.

## పార్కింగ్ సినిమా తరహా దారుణం పక్కింటి వ్యక్తి దాడిలో యువ శాస్త్రవేత్త మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:**అతడో శాస్త్రవేత్త. మొన్నటి వరకూ స్విట్జర్లాండ్‌లో పని చేసిన అతడు ఇటీవలే ఆరోగ్యం బాలేక ఇండియాకు తిరిగొచ్చాడు. ఈక్రమంలోనే వైద్యులు అతడికి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా.. ఆయన చెల్లెలే కిడ్నీ దానం చేసింది. శస్త్రచికిత్స తర్వాత ఆయన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ సంస్థలో చేరి ఉద్యోగం చేస్తున్నాడు. కానీ దురదృష్ట వశాత్తు పక్కింటి వ్యక్తితో పార్కింగ్ విషయంలో గొడవ పడ్డాడు. ఈక్రమంలోనే నిందితుడు ఇష్టం వచ్చినట్లుగా దాడి చేయగా.. ఈయనకు తీవ్ర గాయాలు అయి ప్రాణాలు కోల్పోయాడు. ఆ పూర్తి వివరాలు మీకోసం.
జారండ్‌లోని ధన్‌బాద్‌కు చెందిన 39 ఏళ్ల అభిషేక్ స్వర్ణకార్ శాస్త్రవేత్తగా పని చేస్తున్నారు. మొన్నటి వరకు స్విట్జర్లాండ్‌లో పని చేసిన ఇతడు.. అంతర్జాతీయ జర్నల్స్‌కు అనేక వ్యాసాలు రాసేవాడు. అయితే పలు ఆరోగ్య సమస్యల కారణంగా ఆయన తిరిగి ఇండియాకి వచ్చేశాడు. ప్రస్తుతం పంజాబ్ మొహాలీలోని సెక్టార్ 37లో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నాడు. అలాగే ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. స్విట్జర్లాండ్ నుంచి వచ్చిన వెంటనే వైద్యులు ఇతడికి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశారు. అభిషేక్ స్వర్ణకార్ సోదరియే ఆయనకు కిడ్నీ దానం చేసింది.ప్రస్తుతం ఇద్దరూ ఆరోగ్యంగానే ఉండగా.. అభిషేక్ మాత్రం తరచుగా డయాలసిస్ చేయించుకుంటున్నాడు. సర్జరీ జరిగి చాలా రోజులే కావడంతో.. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ సంస్థలో శాస్త్రవేత్తగా పని చేస్తున్నాడు. ఇదంతా బాగానే ఉండగా.. బుధవారం రోజు సాయంత్రం అభిషేక్ పనిమీద బయటకు వెళ్లి ఇంటికి వచ్చాడు. కింద పార్కింగ్ వద్ద తన ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేయబోయాడు. కానీ అప్పటికే తన పక్కింటి వ్యక్తి వచ్చి అది తన స్థలమంటూ గొడవకు దిగాడు.
ఈక్రమంలోనే వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. అయితే పక్కింటి వ్యక్తి అభిషేక్‌ను కింద పడేసి పదే పదే దాడి చేశాడు. ఇటీవలే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కాగా కింద పడగానే నొప్పి రావడంతో అలాగే ఉండిపోయాడు. కానీ పక్కింటతను మాత్రం కోపంతో కొడుతూనే ఉన్నాడు. ఈక్రమంలోనే అభిషేక్ ప్రాణాలు కోల్పోయాడు. విషయం గుర్తించిన స్థానికులు వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా.. వైద్యులు అతడు చనిపోయినట్లు ధ్రువీకరించారు. మరోవైపు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని.. దర్యాప్తు చేస్తున్నారు. స్థానికులు, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా అభిషేక్ పై దాడి చేసిన మాంటీ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.

## ఒకే ఇంట్లో శవాలై తేలిన నలుగురు కుటుంబ సభ్యులు.. డాక్టర్ ఫ్యామిలీ మరణాల వెనుక కారణం ఏంటంటే?



**చెన్నై-నవభూమి:** తమిళనాడులోని చెన్నైలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం కలవరపాటుకు గురి చేసింది. ముఖ్యంగా భర్త డాక్టర్, భార్య లాయర్ కాగా.. పిల్లలిద్దరితో కలిసి వారు ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పోలీసుల చెబుతున్నారు. సదరు కుటుంబానికి చెన్నైలో అనేక స్కానింగ్ సెంటర్లు కూడా ఉండగా.. వీరు అసలు బలవన్మరణానికి ఎందుకు పాల్పడ్డారు, దాని వెనుక కారణం ఏంటని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరి ఆ పూర్తి వివరాలు మీకోసం.చెన్నైలోని అన్నానగర్‌కు చెందిన 52 ఏళ్ల బాల మురుగన్ సోనాలజీ డాక్టర్‌గా పని చేస్తున్నారు. నగరంలోని అనేక ఆస్పత్రుల వద్ద స్కానింగ్ సెంటర్లు కూడా నిర్వహిస్తున్నారు. అయితే ఇతడికి 47 ఏళ్ల భార్య సుమతి ఉండగా.. ఆమె న్యాయవాదిగా పని చేస్తున్నారు. వీరిద్దరి ప్రేమకు గుర్తుగా ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. వారిలో మొదటి అబ్బాయి జశ్వంత్ కుమార్ నీట్ పరీక్ష కోసం ప్రిపేర్ అవుతుండగా.. రెండో అబ్బాయి లింగేష్ కుమార్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలతో ఈ దంపతులు చాలా హాయిగానే జీవిస్తున్నారు. ఏమైందో తెలియదు కానీ ఈ ఈరోజు ఉదయం నలుగురు శవాలుగా మారి కనిపించారు. ముఖ్యంగా డాక్టర్ బాల మురుగన్ డ్రైవర్.. ప్రతిరోజూ లాగే ఈరోజు ఉదయం వారి ఇంటికి వచ్చాడు. కానీ అప్పటికి ఇంకా తలుపులు తెరవకపోవడంతో.. డ్రైవర్ పిలిచాడు. ఎంతసేపు బెల్ కొట్టినా, పిలిచినా ఫలితం లేకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లారు. ఈక్రమంలోనే దంపతులు ఇద్దరూ ఒక గదిలో, పిల్లలిద్దరూ మరో గదిలో చనిపోయి ఉండడాన్ని గుర్తించారు.అయితే వీరంతా ఉరి వేకుసుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లుగా పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా డ్రైవర్‌ను విచారించగా.. బాల మురుగన్‌కు 5 కోట్ల వరకు అప్పు ఉందని. దాని వల్లే చాలో రోజులుగా ఇబ్బంది పడుతున్నారని చెప్పాడు. దీంతో ఆర్థిక సమస్యలు ఎక్కువై.. అప్పులు చెల్లించలేకే దంపతులు.. పిల్లలతో సహా బలవన్మరణానికి పాల్పడిన ఉంటారని భావిస్తున్నారు. ఒకే ఇంట్లో నలుగురూ ప్రాణాలు కోల్పోవడం గురించి తెలుసుకన్న స్థానికులు అంతా దిగ్భ్రాంతి చెందుతున్నారు.

## మా కష్టాన్ని భార్యలు 'తాగేస్తున్నారు'

### తాగుబోతు పెళ్లాలపై భర్తలు ఫిర్యాదు!



**ఒడిశా- నవభూమి:** ఒడిశాలో సారా తయారీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. కొండ ప్రాంతాల్లో సారాయి తయారుచేసి మైదాన ప్రాంతాలకు తరలిస్తుం టారు. అయితే, దీనికి పురుషులే కాదు.. ఆడవాళ్లు కూడా బానిసగా మారుతు న్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఇది ఎక్కువగా ఉంటోంది. తాజాగా, కొందరు తమ గ్రామంలో సారాయి విచ్చలవిడిగా తయారు చేస్తూ.. యువకులు సొమ్ము చేసుకుంటున్నారని కొందరు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాదు, తమ భార్యలు తాగుబోతు లైపోయాని వారు ఆవేదన చెందడగం గమనార్హం.మా ఇంటాయన తాగుబోతు అయిపోయాడు.. సంసారం నాశనమైపోతుందని అడవాళ్లు ఆవేదన వ్యక్తం చేయడం సహజం. కానీ, ఇక్కడ మాత్రం మా ఆడాళ్లు తాగుబోతులైపోయారని, తమ కష్టాన్ని తాగుడుకే పోస్తున్నారని పురుష పుంగవులు లబోదిబోమంటున్నారు. మద్యానికి బానిసలైన మా పెళ్లాలు తాము కూలి పనులు చేసిన సం పాదిస్తున్నదంతా సారాకు తగలేస్తున్నారని, మీరే తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని భర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విస్మయానికి గురిచేసే ఈ సంఘటన ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో వెలుగుచూసింది.
బొరిగుమ్మ సమితిలోని పూజారిపుట్ పంచాయతీ కొండగూడ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు.. తమ భార్యలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు గత నాలుగేళ్లుగా నాటు సారా తయారుచేస్తూ విక్రయిస్తున్నారని తెలిపారు. ఊళ్లో మగాళ్లంతా కూలిపనులు చేస్తూ డబ్బులు సంపాదిస్తుంటే.. అడవాళ్లు తమ కష్టాన్ని మద్యానికి ధారబోసేస్తున్నారని వాపోయారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమై.. తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని వారికి ఏడుపు ఒక్కటే తక్కువయ్యింది. సారా తయారీ స్థావరాలపై దాడులు చేయాలని వారు కోరారు. బుధవారం పోలీసులు, ఆబ్కారీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన బాధితులు.. సారాను అడ్డుకోవాలని కోరారు.
ఇక, మారుమూల కొండ ప్రాంతాల్లో సారా తయారీ కేంద్రాలు వెలుస్తున్నాయి. ప్రధానంగా సరిహద్దు ప్రాంతాల్లో సారా తయారీచేసి మైదాన ప్రాంతాలకు సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు చేస్తున్నా భయపడడం లేదు. ఇదో లాభసాటి వ్యాపారంగా మారడంతో కేసులకు వెరవడం లేదు. జైలుకెళ్లినా బెయిల్‌పై వచ్చి తిరిగి వ్యాపారాన్ని మళ్లీ మొదలుపెడుతున్నారు.
అయితే, సారా తాగితే అనారోగ్యం బారిన పడ తారు. గ్యాస్ట్రిక్ సమస్యలతో మొదలై గుండె, కిడ్నీలు చెడిపోతాయి. ప్రధానంగా నరాలు దెబ్బతిని, మతిస్థిమితం సైతం కోల్పోయే ప్రమా దం కూడా ఉంది. అయితే, గతంతో పోల్చితే నాటుసారా స్థావరాలపై పెద్ద సంఖ్యలో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తున్నారు. ఆధునిక సాంకేతికత వినియోగించుకుని సారాయి కాచే స్థావరాలను కనిపెట్టి వాటిని పూర్తిగా ధ్వంసం చేస్తున్నారు.

## చంద్రయాన్-4కి మార్గం సుగమం..! విజయవంతంగా స్పాడెక్స్ శాటిలైట్స్‌ని అన్‌డాక్ చేసిన ఇస్రో..!




**న్యూఢిల్లీ-నవభూమి:**హోలీ పండుగకు ముందు ఇస్రో దేశ ప్రజలకు శుభవార్త చెప్పింది. స్పాడెక్స్ ఉపగ్రహాన్ని విజయవం తంగా అన్‌డాక్ చేసినట్లు ప్రకటిం చింది. దాంతో చంద్రయాన్-4 మార్గం సుగమం అయ్యింది. అంతరిక్షంలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు. వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు. ఇస్రో గతేడాది డిసెంబర్ 30న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ విజయవంతం కావడంతో స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4 తదితర మానవ అంతరిక్ష కార్యకలాపాలకు మార్గం సుగమం కానున్నది.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఇస్రోను అభినందించారు. ఇది ప్రతి భారతీయుడికి సంతోషకరమైన విషయమన్నారు. స్పాడెక్స్ ఉపగ్రహాలు అద్భుతంగా డీ డాకింగ్ జరిగాయన్నారు. ఇది భారత్ స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4, గగన్‌యాన్ సహా భవిష్యత్‌లో ప్రతిష్టాత్మకమైన మిషన్లకు ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ మిషన్లు ముందుకు సాగేందుకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. జనవరి 16న భాతర్ తొలిసారిగా స్పాడెక్స్ మిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. తొలిసారిగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేపట్టింది. ఇందులో ఇస్రో ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసింది.డాకింగ్ టెక్నాలజీ కలిగి ఉన్న నాలుగో దేశంగా భారత్ నిలిచింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ ఘనత సాధించిన దేశంగా భారత్ ఘనత సాధించింది. ఇస్రో త్వరలోనే భారీ ప్రయోగాలను చేపట్టబోతున్నది. ఈ ప్రయోగాల కోసం తప్పినసరిగా డాకింగ్ టెక్నాలజీ అవసరం. ఈ క్రమంలోనే ఇస్రో గతేడాది డిసెంబర్ 30న రెండు ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ 60 రాకెట్ సహాయంతో ఇస్రో నింగిలోకి పంపింది. ఈ ఏడాది జనవరిలో స్పాడెక్స్ ఉపగ్రహాలు చేజర్, టార్గెట్ రెండు ఒక్కదానికొకటి దగ్గరగా తీసుకువచ్చి.. ఆ తర్వాత డాకింగ్ ప్రక్రియను ఇస్రో పూర్తి విజయవంతంగా పూర్తి చేసింది.

## కనువిందు చేయనున్న రెండు గ్రహణాలు..! తొలి చంద్రగ్రహణం భారత్‌లో కనిపిస్తుందా?



**న్యూఢిల్లీ-నవభూమి:**ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. ఈ నెలలో రెండు గ్రహణాలు ఏర్పడనున్నాయి. ఈ నెల 18న చంద్రగ్రహణం ఏర్పడనుండగా.. ఈ నెల 29న పాక్షిక సూర్యగ్రహణం దర్శనమివ్వనున్నది. వాస్తవానికి ఈ ఏడాది రెండు సూర్య, రెండు చంద్రగ్రహణాలు ఏర్పడనున్నాయి. సూర్యగ్రహాలు, ఒక చంద్రగ్రహణం భారత్‌లో కనిపించేందుకు అవకాశం ఒక గ్రహణం మాత్రమే వీక్షించేందుకు అవకాశం ఉన్నది.%సూర్యుడి కాంతి భూమిని చేరకుండా చంద్రుడు పూర్తిగా కమ్మేసిన సందర్భంలో సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఈ దృగ్విషయాన్ని సంపూర్ణ సూర్యగ్రహణంగా పేర్కొంటారు. సూర్యుడు, భూమికి మధ్య పాక్షికంగా చంద్రుడు అడ్డుగా వచ్చిన సందర్భంలో పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడుతుంది. అదేవిధంగా భూమి.. చంద్రుడిని పూర్తిగా కమ్మేస్తే సంపూర్ణ చంద్రగ్రహణంగా పేర్కొంటారు. చంద్రుడిలో కొంత భాగం మాత్రమే భూమి నీడలో కనిపించకుండాపోతే.. ఈ దృగ్విషయాన్ని పాక్షిక చంద్రగ్రహణంగా పేర్కొంటారు.ఈ ఏడాది తొలి చంద్రగ్రహణం ఈ నెల 13-14తేదీల మధ్య సంభవించనున్నది. ఇది సంపూర్ణ చంద్రగ్రహణం కావడం విశేషం. అయితే, ఈ గ్రహణం మాత్రం భారత్‌లో కనిపించే అవకాశం లేదు. ఆస్ట్రేలియా, ఐరోపా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, పసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, ఆర్కిటిక్ మహాసముద్రం, తూర్పు ఆసియా, అంటార్కిటికాలో మాత్రమే దర్శనం ఇస్తుంది.ఇక ఈ ఏడాది తొలి సూర్యగ్రహణం ఈ నెల 29న ఆవిష్కృతం కానున్నది. ఈ గ్రహణం పాక్షిక గ్రహణం. ఈ గ్రహణం సైతం భారత్‌లో కనిపించే అవకాశం లేదు. బెర్ముడా, బార్బడోస్, డెన్మార్క్, ఆస్ట్రియా, బెల్జియం, ఉత్తర బ్రెజిల్, ఫిన్లాండ్, జర్మనీ, ఫ్రాన్స్, హంగేరి, ఐర్లాండ్, ఐర్లాండ్, జర్మనీ, ఫ్రాన్స్, ఐర్లాండ్‌తో పాటు పలు దేశాల్లో మాత్రమే కనిపిస్తుంది.ఇక ఈ ఏడాది రెండో చంద్రగ్రహణం సెప్టెంబర్ 7-8 తేదీల మధ్య కనిపిస్తుంది. ఈ గ్రహణం భారత్‌తో పాటు యూరప్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఉత్తర, పశ్చిమ అమెరికా, ఆఫ్రికా సహా పలు ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తుంది. రెండో సూర్యగ్రహణం సెప్టెంబర్ 21న సంభవించనున్నది. ఈ గ్రహణం సైతం భారత్‌లో వీక్షించేందుకు అవకాశం లేదు. న్యూజిలాండ్, ఫిజీ, అంటార్కిటికా, దక్షిణ ఆస్ట్రేలియా సహా కొన్ని ప్రాంతాల్లో మాత్రమే దర్శనం ఇస్తుంది.

## నవచిత్ర



## ఇది ప్రభాస్ క్రేజ్ అంటే.. రీరిలీజ్‌లోను హాట్ కేకుల్లా అమ్ముడైన టిక్కెట్స్



కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు.ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు.

## రష్మిక@ రూ.3300 కోట్లు.. దీపికా, ఆలియా ఎక్కడ?



నేషనల్ క్రష్ రష్మిక మందన్న 2023లో యానిమల్ సినిమాతో, 2024లో పుష్ప 2 సినిమాతో, ఈ ఏడాదిలో ఛావా సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. మూడు సినిమాలకు మూడు సినిమాలు కూడా ఇండస్ట్రీ హిట్. ముఖ్యంగా పుష్ప 2 సినిమాతో ఆల్ టైమ్ రికార్డ్‌ను సొంతం చేసుకుంది. సౌత్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ ఏ హీరోయిన్‌కి ఈ స్థాయిలో విజయాలు నమోదు కాలేదు. వరుసగా విజయాలు ఉన్న హీరోయిన్లు ఉన్నారేమో.. కానీ వరుసగా వెయ్యి కోట్లు, అంతకు మించి వసూళ్లు సాధించిన సినిమాలు ఉన్న హీరోయిన్స్ మాత్రం లేరని బల్ల గుద్ది మరీ చెప్పవచ్చు. యానిమల్ సినిమా దాదాపుగా వెయ్యి కోట్ల వసూళ్లు రాబట్టినట్లు బాక్సాఫీస్ వర్గాల టాక్. ఆ సినిమాలో రష్మిక మందన్న పోషించిన పాత్ర గీతాంజలికి విమర్శకుల ప్రశంసలు లభించాయి. రణబీర్ కపూర్‌ను కొన్ని సన్నివేశాల్లో డామినేట్ చేసే విధంగా రష్మిక నటించింది అంటూ ప్రశంసలు అందుకుంది. అందుకే రష్మిక మందన్న కు బాలీవుడ్‌లో వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. ఆ సినిమా ఫలితం మరవక ముందే పుష్ప 2 సినిమాతో దేశం మొత్తం తన వైపు తిరిగి చూసే విధంగా చేసింది. అల్లు అర్జున్‌కి ఏమాత్రం తగ్గకుండా పుష్ప రాజ్ భార్య శ్రీవల్లి పాత్రలో రష్మిక మందన్న నటించి మెప్పించింది. శ్రీవల్లి పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే అంటూ ఆమె ఫ్యాన్స్ మాట్లాడుకుంటూ ఉంటారు. పుష్ప 2 సినిమా వరల్డ్ బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.1900 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. ఇండియన్ సినిమాల్లో ఇప్పటి వరకు దంగల్ మాత్రమే ఈ స్థాయి వసూళు సాధించింది. ఆ తర్వాత పుష్ప 2 సినిమా నిలిచింది. సుదీర్ఘ కాలంగా నెం.2 స్థానంలో ఉన్న బాహుబలి 2 సినిమాను మూడో స్థానంకు పరిమితం చేసిన పుష్ప 2 సినిమాతో రష్మిక మందన్న స్థాయి మరింత పెరిగింది. ఇక పెద్దగా అంచనాలు లేకుండా ఇటీవల విడుదలైన ఛావా సినిమా సంచలన వసూళ్లను రాబడుతోంది. లాంగ్ రన్‌లో సినిమా వెయ్యి కోట్లకు మించి రాబడుతుంది అనే విశ్వాసంను ప్రతి ఒక్కరూ వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో ఇటీవల ఛావా సినిమా తెలుగు వర్షన్ విడుదలైన విషయం తెల్సిందే. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాల కలెక్షన్స్ మొత్తంగా చూసుకుంటే దాదాపు రూ.3300 కోట్లగా ఒక అంచనాను రష్మిక ఫ్యాన్స్ వేస్తున్నారు. కేవలం రెండు సంవత్సరాల గ్యాప్‌లో ఒక హీరోయిన్ తన సినిమాలతో బాక్సాఫీస్ వద్ద ఈ స్థాయిలో వసూళ్లు రాబట్టడం అనేది ఆల్ టైమ్ రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. భవిష్యత్తులోనూ ఇలాంటి రికార్డ్ మరే హీరోయిన్‌కి దక్కక పోవచ్చు అంటున్నారు. ప్రస్తుతం రష్మిక మందన్న సల్మాన్ ఖాన్‌తో సికిందర్ సినిమాతో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్ట్‌ల్లో నటిస్తుంది. సికిందర్ పాజిటివ్ టాక్ దక్కించుకుంటే ఈజీగా రూ.500 కోట్ల వసూళ్లు నమోదు అవుతాయి. కనుక ఈ ఏడాది చివరి వరకు రష్మిక వసూళ్ల మొత్తం రూ.4000 కోట్లను చేరినా ఆశ్చర్యం లేదని ఆమె ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మాటల మర్మం ఏమిటో?



అచ్చ తెలుగందం శ్రీలీల బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తూ కార్తీక్ ఆర్యన్ సరసన 'ఆషికీ-3' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా దీపావళికి విడుదల కానుంది. అయితే అరంగేట్రం చిత్రంతోనే ఈ భామ బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్‌లో ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నది. ఇటీవల కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. తాజాగా 'ఐఫా' వేడుకల్లో కార్తీక్ ఆర్యన్ తల్లి చేసిన వ్యాఖ్యలు డేటింగ్ వార్తలు నిజమనే భావన కలిగించేలా ఉన్నాయి.'ఐఫా' వేడుకలో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ 'మీకు కాబోయే కోడలు ఎలా ఉండాలనుంటున్నారు' అని ప్రశ్నించారు. ఓ మంచి డాక్టర్ మా ఇంటి కోడలిగా రావాలన్నది మా అందరి అభిమతం అంటూ కార్తీర్ ఆర్యన్ తల్లి సమాధానమిచ్చింది. శ్రీలీల మెడిసిన్ చదివిన విషయం తెలిసిందే. దీంతో ఆమెను ఉద్దేశించే కార్తీక్ ఆర్యన్ తల్లి ఆ వ్యాఖ్యలు చేసిందని సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. ఆ మాటల వెనక మర్మమేమిటో తెలియాలంటే తారలిద్దరిలో ఎవరో ఎవరో స్పందించాల్సిందేనని అభిమానులు అనుకుంటున్నారు.

## గురూజీ మనసులో సాయి పల్లవి!



సాయిపల్లవిని హీరోయిన్ గా ఒప్పించడం అన్నది ఎంత కష్టంగా ఉంటుందో ఇటీవలే దర్శకుడు చందు మొండేటి రివీల్ చేసిన సంగతి తెలిసిందే. ఆమెని ఒప్పించే సరికి తల ప్రాణం తోకకు వస్తుందని చెప్పకనే చెప్పాడు. ఆవిడతో ఎవరు సినిమా చేయాలనుకున్నా? ఆ డైరెక్టర్ చాలా సందేహాలు నివృతి చేయాలని..అదంత ఈజీగానూ ఉండదని తన అనుభవాన్ని చెప్పుకొచ్చాడు. నా తర్వాత ఆమెతో ఏ డైరెక్టర్ పని చేస్తారో గానీ..అతని పని అయిపోయినట్లేనని సరదాగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సాయి పల్లవి బాలీవుడ్ లో రామయణంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. తెలుగులో మాత్రం ఇంత వరకూ కొత్త సినిమాలేవి కమిట్ అవ్వలేదు. దీంతో 'తండేల్' తర్వాత ఏ సినిమా చేస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ వరుసలో ముందుంది గురూజీ త్రివిక్రమ్ అని సమాచారం. %ూశ్రీంశీ =ఘుఎ% - కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్ ప్రస్తుతం త్రివిక్రమ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో ఓ పాన్ ఇండియా సినిమా చేయడానికి కథ సిద్దం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇది మైథలాజికల్ టచ్ ఉన్న కథ. ఇప్పటికే మొదటి భాగం కథ సిద్ధమైంది. అయితే ఇందులో హీరోయిన్ గా సాయి పల్లవి అయితే బాగుంటుందని గురూజీ భావిస్తున్నాడట. సినిమాలో అతడు రాసిన పాత్ర యారోగేంట్ గా ఉంటుందట. ఆ రోల్ కు సాయి పల్లవి పర్ఫెక్ట్ గా సూటువుతుందట. దీంతో ఆ పాత్రకు గురూజీ సాయిపల్లవిని తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తుంది. త్రివిక్రమ్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలు డీసెంట్ గానే ఉంటాయి. హీరోయిన్ పాత్రకు వెయిట్ ఉంటుంది. స్టోరీలో భాగంగానే అతడి పాత్రలు పుడుతుంటాయి. కాబట్టి ఆ రకంగా ఎలాంటి ఇబ్బంది లేదు. ఇక సాయి పల్లవిని ఒప్పించడం గురూజీకి పెద్ద విషయం కాదు. అతడు ఏ సినిమా చేసినా చాలా క్లియర్ గా ఉంటాడు. పాత్రల విషయంలో ఎలాంటి గందరగోళం ఉండదు. అరటి పండు వలిచి నోట్లో పెట్టినట్లే ఉంటుంది అతడి వివరణ. కాబట్టి సాయిపల్లవిని మ్యానేజ్ చేయడం అయనకి పెద్ద ప్రాబ్లమ్

## మహేష్ మొదలైన ట్రెండ్ చివరికిలా!

రిలీజ్ కు ముందు హిట్ కొడుతు న్నామని సవాల్ విసరడం అంత సులభం కాదు. కంటెంట్ పై ఎంతో నమ్మకం ఉంటే తప్ప సాధ్యం కానిది. అయితే ఈ మధ్య కాలంలో అలాంటి సవాళ్లు ఎక్కువ అవుతు న్నాయి. వాళ్ల నమ్మకం కూడా అంతే బలంగా నిలబడుతుంది. ఇటీవలే నేచురల్ స్టార్ నాని కోర్టుసినిమా నచ్చక పోతే తాను నటిస్తోన్న హిట్ -3 చిత్రాన్ని చూడొద్దని పబ్లిక్ గానే చెప్పాడు. ఆ విషయంలో నాని ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సినిమాకు మంచి రివ్యూలు వచ్చాయి. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. దీంతో ప్రీమియర్ల జోరు ఊపందుకుంది. అలాగే కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన దిల్ రూబ కూడా ఇదే రోజున రిలీజ్ అయింది. ఈ సినిమా కంటెంట్ విషయంలో డైరెక్టర్ కాన్ఫిడెన్స్ మాటల్లోనే కనిపిస్తుంది. సినిమాలో హీరో ఫైట్స్ నచ్చకపోతే సినిమా రిలీజ్ అయిన మధ్నాహ్నం ఇంటికొచ్చి మరీ తన్నమని సవాల్ విసిరాడు. మరేం జరుగుతుందన్నది చూడాలి. అలాగే మార్చి 28న నితిన్ హీరోగా నటించిన రాబిన్ హుడ్ రిలీజ్ అవుతుంది. రాబిన్ హుడ్ లో పాత్రలు గుర్తుండకపోతే గనుక పేరు మార్చుకుంటానని నటకిరీటీ రాజేంద్ర ప్రసాద్ కూడా సవాల్ విసి రారు. నితిన్ కి సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతుంది. ఈ నేపథ్యంలో విజయంపై అతడు కూడా ధీమాగానే ఉన్నాడు. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఇంత వరకూ ఇతడికి వైఫల్యం ఎదురు కాలేదు. ఈ నేపథ్యంలో సక్సెస్ కొడుతుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. అలాగే పాగల్ సినిమా సమయంలో విశ్వక్ సేన్ కూడా ఇలాగే సవాల్ విసిరాడు. కానీ సినిమా సరిగ్గా ఆడలేదు. మ్యాడ్ స్క్వేర్ కూడా మార్చి 28న రిలీజ్ అవుతుంది. మ్యాడ్‌భారీ విజయం సాధించిన నేపథ్యంలో స్క్వేర్ పై కూడా మంచి అంచనాలున్నాయి. ఈ సినిమా చూసి ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వుకోకపోతే టికెట్ డబ్బులు రిటర్న్ ఇస్తానని నిర్మాత నాగవంశీ సవాల్ విసిరారు. లాజిక్కులు వెతకకుండా ప్రేక్షకులు రెండున్న ర గంటలు ఎంజాయ్ చేసే చిత్రమిదని ధీమా వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.



అలాగే రిలీజ్ కు ముందు దేవం విషయంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా కాలర్ ఎగరేసి మరీ కొడుతు న్నాం అన్నాడు. అన్నట్లే ఆ సినిమా మంచి విజయం సాధించింది. అంతకు ముందు సూపర్ స్టార్ మహేష్ కూడా మహర్షి రిలీజ్ అయి సక్సస్ అయిన అనంతరం కాలరెగరేసి మరీ కొట్టాం అని అన్నారు. టాలీవుడ్ లో హీరో కాలర్ ఎగరేయడం అన్నది మహేష్ తోనే మొదలైంది. అటుపై ఇంకాస్త అడ్వాన్స్ గా రిలీజ్ కు ముందే ధీమా వ్యక్తం చేస్తున్నారు. రిలీజ్ తర్వత సక్సెస్ అయితే సక్సెస్ మీట్ లో కొట్టామని గర్వంగా కాలరెగరేస్తున్నారు. గత ఏడెనిమిదేళ్లగా ఇండస్ట్రీలో వచ్చిన మార్పు ఇది.

## చెప్పి మరి కొట్టిన నాని.. కిర్రాక్ జడ్జిమెంట్!

నేచురల్ స్టార్ నాని ఎప్పుడూ కూడా సినిమాల ఎంపికలో తనదైన ముద్ర వేస్తూనే ఉంటాడు. కొత్త కంటెంట్‌ను ప్రోత్సహిస్తూ, తానే స్వయంగా నిర్మాతగా వ్యవహరిస్తూ కొత్త దర్శకులకు అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతున్నాడు. తాజాగా ఆయన కోర్ట్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చాడు. దీని మీద అతనికి ఉన్న నమ్మకం మాటల్లోనే కాదు, పనితీరులోనూ స్పష్టంగా కనిపించింది. సినిమా విడుదలకు రెండు రోజుల ముందే ప్రీమియర్ షో ఏర్పాటు చేసి, నచ్చకుంటే తన హిట్ 3 సినిమా చూడక్కర్లేదని డేరింగ్ స్టేట్మెంట్ ఇచ్చాడు. సాధారణంగా హీరోలు తమ సినిమాలను పాజిటివ్‌గా ప్రమోట్ చేసుకోవడం కామన్. కానీ నాని మాదిరిగా ఓ సినిమా మీద అంతగా నమ్మకం పెట్టుకుని, ప్రేక్షకులకు ఓపెన్‌గా ఛాలెంజ్ విసరడం చాలా అరుదు. ఇంతకంటే ముందు కూడా దసరా సినిమా విషయంలో తన



కాన్ఫిడెన్స్‌ను ప్రూవ్ చేసుకున్నాడు. కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్ కంటెంట్ ఉన్న సినిమా అయితే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని నాని మరోసారి నిరూపించాడు. ఈసారి కోర్ట్ సినిమాతోనూ అదే జరిగింది. కోర్ట్ ఓ కాస్త సీరియస్ డ్రామా ఉన్న సినిమా. పోక్సో చట్టానికి సంబంధించిన సున్నితమైన అంశాన్ని టచ్ చేస్తూ, న్యాయపరమైన డ్రామాతో ప్రేక్షకులను ఆలోచింపజేసేలా రూపొందించారు. ఇటువంటి కథలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడవనే అనుమానం చాలామందికి ఉంటుంది. కానీ నాని మాత్రం దీనికి భిన్నంగా ఆలోచించాడు. కంటెంట్ బలంగా ఉంటే, ఎలాంటి కథనమైనా ఆడియెన్స్ కనెక్ట్ అవుతారని అతని నమ్మకం మరోసారి నిజమైంది. సినిమా విడుదలకు ముందే జరిపిన మీడియా ప్రీమియర్ చూసినవారంతా సినిమా గురించి పాజిటివ్‌గా స్పందించారు. ముఖ్యంగా, ప్రియదర్శి, శివాజీ వంటి నటుల పెర్ఫార్మెన్స్‌పై ప్రశంసలు వెల్లువెత్తాయి. రామ్ జగదీష్ అనే కొత్త దర్శకుడిని నాని ఇంతగా ప్రోత్సహించడం గొప్ప విషయమే కాదు, కంటెంట్ ఆధారంగా ఓ సినిమా విజయం సాధించగలదని మరోసారి రుజువు కావడం విశేషం. సినిమా కథనం, స్క్రీన్‌ప్లే, పాత్రల బలమైన ప్రస్థానం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నాని ప్రమోషన్ స్ట్రాటజీ చూస్తే, అతను మార్కెట్ సూత్రాలను పూర్తిగా అర్థం చేసుకున్నట్లు తెలుస్తోంది. అందరి హీరోలు కేవలం సినిమాల బిజినెస్‌కు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితుల్లో, నాని మాత్రం తన జడ్జిమెంట్‌ను నమ్మి ప్రయోగాత్మకమైన సినిమాలను ధైర్యంగా ప్రేక్షకుల ముందుకు తెస్తున్నాడు. ఇదే అతనికి హీరోగానే కాకుండా, నిర్మాతగా కూడా ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతోంది. ఈ విజయం నానికి మళ్లీ తన జడ్జిమెంట్ మీద మరింత నమ్మకాన్ని పెంచేలా ఉంది. ముందు ముందు కూడా ఇదే తరహా విభిన్నమైన సినిమాలను అందించేందుకు ప్రయత్నిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఇప్పటి వరకు నాని చెప్పిన మాటలు వృధా కాలేదు. మరి వచ్చే హిట్ 3 కూడా అతని జడ్జిమెంట్‌కు తగ్గట్టుగా ఉంటుందో లేదో చూడాలి.

## వాకింగ్ బూట్‌తో రాహుల్ ద్రావిడ్.. ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్న ఆర్‌ఆర్ కోచ్..



**న్యూఢిల్లీ-నవభూమి:** రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్( గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ యేటి ఐపీఎల్ సీజన్ ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో.. అతను ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడు. అయితే ఎడమ కాలుకు .. మెడికల్ వాకింగ్ బూట్ వేసుకుని అతను గ్రౌండ్‌కు వచ్చాడు. జైపూర్‌లో జరుగుతున్న ట్రైనింగ్ క్యాంపుకు.. వాకింగ్ బూట్‌తోనే వచ్చాడు. వారం క్రితం బెంగుళూరులో క్లబ్ క్రికెట్ ఆడుతున్న సమయంలో రాహుల్ ద్రావిడ్ గాయపడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ రాహుల్ ద్రావిడ్‌కు చెందిన వీడియోను పోస్టు చేసింది. ద్రావిడ్ త్వరగా కోలుకుంటున్నట్లు ఆ పోస్టులో చెప్పారు.ఎడమ కాలుకు వాకింగ్ బూట్ ఉన్నా.. ద్రావిడ్ మాత్రం చురుకుగా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఆ జట్టు క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేశడు. కొందరు ఆటగాళ్లతో డిస్కషన్ చేశాడు. రియాన్ పరాగ్, యశస్వి జైస్వాల్‌తో ముచ్చటించాడు. బుధవారం జరిగిన శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా వీక్షించాడు ద్రావిడ్. సోషల్ మీడియా యూజర్లు ద్రావిడ్ కమిట్‌మెంట్‌ను మెచ్చుకున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్, హెచ్ కోచ్ ద్రావిడ్.. ఫిబ్రవరి 22వ తేదీన జరిగిన కేఎస్సీఏ గ్రూప్ 1 విజిన్ లీగ్ మ్యాచ్‌లో ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతని కుమారుడు అన్వయ్‌తో కలిసి అతను ఫీల్డ్‌లోకి దిగాడు. విజయ క్రికెట్ క్లబ్ తరపున అతను 50 ఓవర్ల మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో ద్రావిడ్ 6వ స్థానంలో బ్యాటింగ్ చేశాడు. 8 బంతుల్లో 10 రన్స్ చేశాడు. ద్రావిడ్, అన్వయ్ అయిదో వికెట్‌కు 17 రన్స్ జోడించారు. ఆ తర్వాత మరో సారి రెండవ మ్యాచ్ ఆడుతున్న సమయంలో ద్రావిడ్ గాయపడ్డాడు. కుమారుడు అన్వయ్‌తో కలిసి క్రీజ్‌లో ఉన్నప్పుడే ద్రావిడ్ కాలికి గాయమైంది.

## ఢిల్లీని ఢీకొట్టేదెవరు?



**ముంబై-నవభూమి:** దాదాపు నెల రోజులుగా క్రికెట్ అభిమానులను విశేషంగా అలరిస్తున్న మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 3వ సీజన్ ముగింపు దశకు చేరుకుంది. ఈ మెగా టోర్నీలో మిగిలిఉంది ఇక 2 మ్యాచ్‌లే. లీగ్ దశ మంగళవారమే ముగియగా 5 విజయాలతో టేబుల్ టాపర్‌గా ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా మూడోసారి ఫైనల్ చేరింది. ఇక తొలి ఎడిషన్ విన్నర్ ముంబై ఇండియన్స్.. మూడోసారి ఎలిమినేటర్ పోరుకు సిద్ధమైంది. తొలి రెండు సీజన్లలో ఘోరంగా విఫలమైనప్పటికీ సారథ్య మార్పుతో గుజరాత్ జెయింట్స్ తొలిసారిగా నాకౌట్ దశకు అర్హత సాధించింది. గురువారం ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియం వేదికగా ముంబై-గుజరాత్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన విజేత.. ఈనెల 15న ఇదే వేదికపై ఢిల్లీతో జరిగే ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. 2024లో ఆడిన 8 మ్యాచ్‌లలో ఐదు మ్యాచ్‌లను గెలుచుకున్న ముంబై.. ఈ సీజన్‌లో గుజరాత్‌తో తలపడ్డ రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ పరంగా గుజరాత్ కంటే ముంబై మెరుగ్గానే ఉంది. ఈ సీజన్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్న సీవర్ బ్రంట్.. 8 మ్యాచ్‌లలో ఏకంగా 69.33 సగటుతో 416 పరుగులు చేసింది. ఆల్‌రౌండర్ హీలి మాథ్యూస్.. బ్యాట్‌తో 227 పరుగులు సాధించడమే గాక బంతితో 14 వికెట్లు పడగొట్టి టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉంది. హర్మన్‌ప్రీత్ ఆరంభ మ్యాచ్‌లలో విఫలమైనా గత నాలుగు మ్యాచ్‌ల నుంచి నిలకడగా ఆడుతూ ఫామ్‌లోనే ఉంది.

## నవక్రీడ

## గంభీర్ ముందుగానే.. భారత 'ఏ' జట్టుతో ఇంగ్లండ్‌కు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ ఏడాది జూన్ నుంచి ఇంగ్లండ్‌తో జరుగబోయే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం టీమ్‌ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్.. ప్రధాన జట్టు కంటే ముందే ఆ దేశానికి వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నాడు. ప్రధాన ఆటగాళ్లంతా ఐపీఎల్‌తో బిజీగా గడిపే సమయంలో భారత 'ఏ' జట్టు ఇంగ్లండ్‌కు వెళ్లనుండగా.. ఆ జట్టుతో కలిసి గంభీర్ వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. ముందే వెళ్లడం వల్ల రిజర్వ్ బెంచ్‌ను మరింత బలోపేతం చేసుకోవచ్చునని, ఎవరి సత్తా ఏమిటో తెలుసుకునేం దుకు ఇదొక చక్కటి అవకాశమని గంభీర్ అనుకుంటున్నాడు. ఇదే విషయాన్ని అతడు ఆస్ట్రేలియా పర్యటన నుంచి వచ్చిన వెంటనే బీసీసీఐతో జరిగిన సమావేశంలో చర్చించినట్టు బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు. ఒకవేళ గంభీర్ గనక భారత 'ఏ' జట్టుతో వెళ్తే అలా వెళ్లిన తొలి హెడ్‌కోచ్‌గా నిలుస్తాడు. రవిశాస్త్రి హెడ్‌కోచ్‌గా ఉన్నప్పుడు భారత 'ఏ' టూర్లకు రాహుల్ ద్రవిడ్ వెంట వెళ్లేవాడు. ద్రవిడ్ కోచ్ అయ్యాక ఆ బాధ్యతలను వీవీఎస్ లక్ష్మణ్ చూసుకున్నాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**